# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15
Issue 8
ఆగస్ట్ 2025

fmpb

దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. ఫిలిప్పీ 4:6







## ప్రార్థన





### ప్రార్థనతో ఆయనకు మరింత చేరువుగా



# ప్రథమ పంక్తి



## పరలోక ద్వారాన్ని తట్టి తెరుద్దాం

స్కాట్లాండ్ దేశ ప్రెస్బిటేరియన్ చర్చి వ్యవస్థాపకుడైన జాన్ నాక్స్ గారు మరణకర అనారోగ్యంలో ఉన్నప్పుడు తన భార్యను యోహాను 17వ అధ్యాయాన్ని చదవమని కోరారు. గతంలో అక్కడే ఆయన మొదటిసారి "తన లంగరు వేశారు". యేసు చేసిన ప్రార్థన నుండి శక్తి పొందిన ఆయన దుష్టత్వం, నూతన విశ్వాసులు, దేవుని సేవకుల రక్షణ, హింస పొందుతున్న అనేకుల కొరకు ప్రార్థన చేయడం మొదలుపెట్టారు. ప్రార్థన చేస్తూ ఉండగానే, నాక్స్ గారి ఆత్మ ప్రభువుతో ఉండటానికై పరలోకాన్ని చేరింది. "శత్రు సైనిక సమూహం కంటే, ఆయన ప్రార్థనలంటేనే నాకు భయం" అని క్వీన్ మేరీ గారు వీరి గురించి అన్నారు. నాక్స్ గారు, తన ప్రాణం విడిచే వరకూ ప్రార్థన ద్వారానే ఎంతో పరిచర్య చేశారు.

ప్రార్థన అనే ఊహకందని శక్తిని మనం దేవుని నుండి పొందగలం. ప్రార్థన అంటే- మన జీవితాలల్లోకి, మన ఆశల్లోకి, భయాలలోకి, కలలలోకి హింస-శ్రమలలోకి దేవుడిని ఆహ్వానించే విధానం. ప్రార్థన అంటే, మన కోరికల చిట్టాని దేవుడు ముందు పెట్టడం కాదు, అది ఆయనతో బంధాన్ని పెంచుకునే విధానం. బాంధవ్య ప్రార్థన అంటే- ఆయనతో మాట్లాడటం, ఆయన చెప్పేది వినడం, మన రోజువారీ కార్యక్రమాల్లో, ప్రయాణంలో, పని-పాటలలో, విశ్రాంతి సమయాలలో దేవుని గురించిన తలంపుల్ని కలిగి ఉండటం.

ప్రార్థనయే (ఫిలిప్పీ 4:6) ఎఫ్ఎంపిబి వారి 6వ మార్గదర్శక సూత్రం. ప్రార్థనయే మన సంస్థకు జీవనాడి, ప్రార్థనా బృందాలే మనకు వెన్నెముకగా ఉన్నాయి. ఆరాధన, ఒప్పుకోలు, కృతజ్ఞతా- స్తుతి, విన్నపం, పాపక్షమాపణ, పశ్చాత్తాపం, వేడుకలు అనే వివిధ రకాల ముఖ్యమైన ప్రార్థనల గురించి బైబిల్ చెప్తుంది. ఇవన్నీ వేటికవే వేరైనవి కాదు గానీ, దేవునితో మనకున్న లోతైన బంధాన్ని బట్టి అన్ని కలిపి లేక ఆయా ప్రత్యేక పరిస్థితుల్ని బట్టి ఒక్కొక్కటిగానే ఉపయోగించుకోవచ్చు. మన శరీరానికి ఏదైనా సమస్య వచ్చినప్పుడు, నాడీ వ్యవస్థ అతి వేగవంతంగా ప్రతిస్పందిస్తూ ఆ సమస్య గురించి మెదడుకు సందేశాల్ని పంపిస్తుంది. ఏవిధంగానైతే మెదడు, వెన్నెముక, నాడీ వ్యవస్థ అన్నీ కలిసి వచ్చిన సందేశాన్ని విశదీకరించుకొని ఆ సమస్యని సమగ్రంగా క్రోడీకరించుకుని అందుకు తగిన విధంగా స్పందిస్తూ వివిధ రకాలైన హార్మోన్‌లను, రోగ నిరోధక స్రావాలను ఆ ప్రదేశానికి పంపిస్తాయో, అదేవిధంగానే ఎవరైనా విశ్వాసికో, మిషనరీకో, స్థానిక సువార్తికునికో, ప్రార్థనా బృంద సభ్యునికో లేక మన దేశానికి ఉత్పన్నమయ్యే సమస్యలు (యాకోబు 5:16, కొలస్సీ 1:9, 1 తిమోతి 2: 1) సంభవిస్తే ఎఫ్ఎంబిపి కూడా అదే విధంగా ప్రతిస్పందిస్తుంది. మేము కూడా వారి బాధని అనుభవిస్తాం, వారి కొరకు పట్టుదలతో ప్రార్థిస్తాం, వారి కొరకు ప్రార్థించమని అనేకులకు సందేశాలు పంపిస్తాం, అలాగే దేవుని నుండి వచ్చే ప్రతిస్పందన కొరకు ఆత్రుతతో ఎదురుచూస్తాం మరియు ఆయన క్రియలను బట్టి ఆయన్ను స్తుతిస్తాం. ట్యుటికోరిన్ లో ఉన్న ఎఫ్ఎంపిబి కిటికీ ఊచల్ని పట్టుకుని, మన దేశ రక్షణ కొరకు మన పితరులు ఎంతగానో వేడుకుంటూ ఉండేవారు. అటువంటి నిరంతర, పట్టువిడువని ప్రార్థనలు చరిత్రలో ఒక భాగంగా మిగలకుండా మన రోజువారి జీవన శైలిగా మారాలి. ఈ నెలలో, భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోబోతున్న మనం, మనం చదివే వార్తల్ని, వినే వివిధ విషయాల్ని ప్రభువుతో ప్రార్థనలో పంచుకుందాం. మన దేశ వాసులందరి రక్షణార్థం వ్యక్తిగతంగానూ బృందంగానూ ప్రార్థిస్తూ, పరలోక ద్వారాల్ని తట్టి తెరుద్దాం.

**– మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

ప్రార్థన చేయునప్పుడు మీరు
అడుగుచున్న వాటినెల్లను
పొందియున్నామని నమ్ముడి.
అప్పుడు అవి మీకు కలుగునని
మీతో చెప్పుచున్నాను.
మార్కు 11:24

నీ దేశవాసులందరూ ప్రభు
సన్నిధిలో నిలబడాలంటే,
మొదటగా నీవు నీ మోకాళ్ళ పైకి
రావాలి. - బిల్లీ గ్రాహం

మనుష్యులందరికొరకు...
విజ్ఞాపనములును ప్రార్థనలు
ను యాచనలును
కృతజ్ఞతాస్తుతులును చేయవలె
నని హెచ్చరించుచున్నాను.
1 తిమోతి 2:1

ఈ ప్రపంచంలోని ఏ
మహిళకైనా, పురుషుడికైనా
దేవుడు ఇవ్వగల అతి
ఉత్తమమైన, అతి గొప్పదైన
తలాంతు ప్రార్థనయే.
- అలెగ్జాండర్ వైట్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb



# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

నా ప్రియ మిషన్ కుటుంబీకులారా,
మన రక్షకుడు ప్రభువునైన యేసుక్రీస్తు వారి నామంలో మీ అందరికీ శుభాలు తెలియజేస్తున్నాను.

నిరంతర సవాళ్లతో నిండిన మన ఈ పరిచర్యా ప్రయాణంలో, వాక్యసత్యాలతో మన హృదయ పునాదులను బలపరుస్తూ, నిరంతర ప్రార్థనలు మరియు వివిధ శారీరక ప్రార్థనా రీతులతో శక్తిని పొందే వారే దేవుని ప్రజలు అని తెలియజేస్తున్నారు ప్రభువు. మిషన్ నాడి: పరలోకాన్ని కదిలించే వేడుకోలు: లూకా 18:1-8 వచనాల్లో ఉండే శక్తివంతమైన ప్రార్థనా సంబంధిత వాక్యభాగం, ఈ విధంగా ప్రారంభమవుతుంది- "వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెననుటకు యేసు వారితో ఉపమానము చెప్పెను". యేసుకు, మన అలసటలు నిరాశ -నిస్పృహలు, ప్రార్థనలో మిన్నకుండిపోవుట అనే శోధనలు తెల ుసు. ఈ పట్టు విడువని విధవరాలి గాథ ద్వారా- విడువక, శ్రద్ధ కలిగి, రాజీ పడక, మరింతగా వేడుకోమని ఆయన మనకు పిల ుపునిస్తున్నారు. ఈ విధవరాలికి పెద్ద పేరు, హోదా, స్థాయిలు ఏమి లేవు. అయినా ఆమె పట్టువిడవడానికి నిరాకరిస్తూ ఉంది. ఆమె పట్టుదల నిర్దయుడు, అన్యాయస్థుడైన న్యాయాధిపతిని భంగపరిచింది. న్యాయవంతుడు, మనల్ని ఎంతగానో ప్రేమించే మన పరలోక తండ్రి నుండి మనకు గొప్ప భరోసాతో నిండిన సమాధానాలు వస్తాయని తెలియజేయడం కోసం యేసు ఈ ఉపమానాన్ని ఉపయోగించారు.

లేఖనాలన్నిటిలో విశ్వాసంతో, ఎడతెగక చేసే ప్రార్థనలన్నిటినీ దేవుడు ఘనపరిచారు.

- హన్నా (1 సమూయేలు 1:10-20): హన్నా, తీవ్రమైన మానసిక వేదనతో విలపిస్తూ దేవుని ప్రార్థించింది. ఆమె ప్రార్థనకు సమాధానం వెనువెంటనే రాకపోయినా ఆమె దేవుని పాదాల చెంత కనిపెడుతూనే ఉంది. ఆ తర్వాత- తగిన సమయంలో ఇశ్రాయేలీయులకు నాయకుడు, ప్రవక్తయైన సమూయేలు జన్మించాడు. ఆమె కన్నీరు జాతి మొత్తానికీ విడుదల కలగజేసిన విత్తనానికి నీరయ్యింది.
- ఏలియా (1 రాజులు 18:41-46): కర్మేలు పర్వతంపై ఘన విజయం సాధించిన తర్వాత ఏలియా తన ముఖము మోకాళ్ళ మధ్య ఉంచుకొని సాగిలపడి వర్షం కొరకు ప్రార్థించాడు. చిన్న మేఘం సముద్రం పై నుండి పైకి వచ్చే సూచన కనపడకముందు వరకు- దాన్ని చూచుటకై అతడు ఏడుమార్లు- తన దాసుడిని పంపవలసి వచ్చింది. నీతిమంతులు సైతం ఎంతో ఓపికతో, ఫలాలకై ప్రార్థించి ఎదురు చూడవలసి వస్తుందని ఏలియా మనకు బోధిస్తున్నాడు.
- తొలినాటి సంఘం (అ.కా. 1:14, 12:5) మొదటి తరం క్రైస్తవులు, కూడి- నిరంతరం ప్రార్థించేవారు. ఎప్పుడైతే పేతురు చెరలో వేయబడ్డాడో, అప్పుడు సంఘమంతా పట్టుదలతో ప్రార్థించింది. వారి ఎడతెగని ప్రార్థన కారణంగా పేతురు అత్యద్భుతంగా విడుదలయ్యాడు. ప్రార్థన, అక్షరబద్ధంగానూ ఆత్మీయంగానూ చెరసాల ద్వారాలను తెరుస్తుందనడానికి, ఇది సాక్ష్యంగా నిలిచింది.

మిషన్ ఉద్యమంలో ఉన్న మనకు మన యుద్ధ క్షేత్రం కేవలం గ్రామాల్లో, పట్టణాల్లోనూ ప్రారంభం కావడం లేదు. అది దేవుని సింహాసనం ముందు నుండే ప్రారంభమవుతుంది. నేడు, నిరంతర ఎడతెగని ప్రార్థనలకై మనం పిలవబడుతూ ఉన్నాం.

**నశిస్తున్న ఆత్మలు-** ఇంతవరకు ఎన్నడూ సువార్త వినని వారు. "ఈ దొడ్డివి కాని వేరే గొర్రెలును నాకు కలవు, వాటిని కూడా నేను తోడుకొని రావలెను" (యోహాను 10:16). భూదిగంతాల వరకు సువార్త చేరుటకు, సువార్త చేరని ప్రాంతాల వారి పాదాలు వాక్యంతో కడగబడే వరకూ ఎడతెగక విలపిస్తూ ప్రార్థిద్దాం.

**అణగదొక్కబడినవారు-** పేదలు, కృంగిన మరియు త్రోసి వేయబడినవారు.

"ఆయన నేల నుండి దరిద్రులను లేవనెత్తువాడు, పెంటకుప్ప మీద నుండి బీదలను పైకెత్తువాడు" (కీర్తన 113:8) సుసంపూర్ణమైన పరిచర్య ద్వారా వారి హృదయాలు మాత్రమే కాక, వారి ఇళ్లు ,సమాజాలు కూడా పూర్తిగా మారిపోవునట్లు ప్రార్థించండి.

**అధములు-** జీవితంలో చివరి దశలోని వారు లేక అందరిచేత విడువబడినవారు, మర్చిపోబడినవారు.

"ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు..?" (2 పేతురు 3:9) నిత్యత్వ అంచుల వద్ద పడిపోతున్న వారు ఆలస్యం కాకముందే యేసుక్రీస్తు నందు రక్షణ నిశ్చయతను పొందునట్లు ప్రార్థించండి.

కేవలం సుదీర్ఘమైన ప్రార్థన కాదు, విశ్వాసంతో పొంగి పొర్లే ప్రార్థన కావాలి. యేసు ఈ ఉపమానాన్ని "అయినను మనుష్యకుమారుడు వచ్చినప్పుడు ఆయన భూమి మీద విశ్వాసము కనుగొనునా"? అనే పరిశీలనాత్మక ప్రశ్నతో ముగిస్తున్నారు. సుదీర్ఘంగా ప్రార్థించామా లేదా అన్నది ముఖ్యం కాదు. మనం ప్రార్థించినప్పుడు దేవుని క్రియలపై విశ్వాసం

చూపుతూ ప్రార్థించడమే ముఖ్యం. మనం మన ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు. ఎందుకంటే మనం మొఱ్ఱపెట్టే న్యాయాధిపతి అన్యాయస్థుడు కాదు, ఆయన మన తండ్రి, మన సంరక్షకుడు మన విమోచకుడు. ఈ ప్రపంచం మనల్ని బలహీనులుగా, పాతతరం వారిగా, అల్పులుగా చూస్తూ ఉండవచ్చు. అయితే మన ప్రార్థన పరలోకాన్ని సైతం కదిలించగలదు, చరిత్ర గతినీ మార్చగలదు.

విధవరాలి వేడుకోలును మనదిగా చేసుకుందాం.

- పట్టు విడవని
- దీనమైన
- విశ్వాసభరితమైన

దేవుడు అనేక వ్యూహాత్మక ఆత్మీయ ప్రాధాన్యతలు కలిగిన ప్రార్థనా కూడికల ద్వారా కృప చూపుతూ, నడిపిస్తూ మన పరిచర్యను ముందుకు తీసుకెళ్తున్నారు. గత నెలలో వివిధ ప్రాంతాల్లో పరిచర్య చేస్తున్న మన బృంద సభ్యులతో కలిసి పయనించే ఆధిక్యత కలిగింది, అందునుబట్టి ఎంతో సంతోషిస్తున్నాను. వారితో కలిసి చేసిన నా ప్రతీ పయనం నన్ను మరింతగా దీనుడ్ని చేసింది, ఎంతో ప్రోత్సహించింది. దైవ పిలుపు యొక్క బరువు, బాధ్యతలను నాకు మరింతగా గుర్తుకు చేసింది.

## డివిజన్ స్థాయి కార్యదర్శుల కూడిక – జూన్ 18-19:

ఆరాధనభరిత వాతావరణంలో నిర్వహించబడ్డ ఈ కూడిక మన నాయకులందరి రాకతో అనేక విషయాల గురించిన లక్ష్య ప్రతిబింబతను తెలియజేసింది. మేమందరం కలిసి ప్రార్థిస్తూ, నివేదికలు అందిస్తూ, సూక్ష్మ పరిశీలన చేశాం. వివిధ విభాగాలకు చెందిన అందరి హృదయాలను దేవుడు కలిపి నడిపించడాన్ని మేము గ్రహించాం. తద్వారా ప్రణాళికల్ని ఒకే సరళరేఖపై దేవుడు ఉంచుతున్నారని, ఆయన ఉద్దేశాలు, నడిపింపులు మాతో ఉన్నవని గ్రహించాం. దేవుని మిషన్ యొక్క సరళ రేఖ పై మమ్మల్ని మేము మరొకసారి తీసుకొచ్చుకునే సమయాన్ని కలిగియున్నందుకు ఎంతో సంతోషించాం.

## కార్య నిర్వాహక కమిటీ వారి భేటీ (జూన్ 21-22):

ప్రార్థనలోనే అనేక మీమాంసలు తొలగిపోయాయి మరియు ఆయా అంశాలన్నీ జ్ఞానయుక్తంగా ముద్ర వేయబడ్డాయి. వ్యక్తిగత, విధాన సంబంధిత, భవిష్యత్ నిర్దేశక, ముఖ్యమైన అంశాలన్నిటిని ఎంతో స్పష్టంగా, వినమ్రతతో తెలుసుకొని నిర్ణయాలు తీసుకోబడ్డాయి. వచ్చిన వారందరి మధ్య ఐక్యత, ఒకే విధమైన నిబద్ధత, మిషన్ పట్ల సిద్ధపాటు తీసుకువచ్చిన దేవుడ్ని ఎంతో స్తుతిస్తున్నాం.

## ఫీల్డ్ సందర్శన పెయింట్ – గోదావరి ప్రాంతం – సెంట్రల్ జోన్ (జూన్ 23 -27)

పెయింట్-గోదావరి పరిచర్యా ఫీల్డ్‌లలో ప్రయాణిస్తూ ఉన్నప్పుడు దేవుడు కనపరుస్తున్న విశ్వాస్యత, నిరంతరం నాటబడుతున్న పరిచర్యా విత్తనాల ఫలాలను చూసినప్పుడు, మరొకసారి తాజాగా దేవుని ప్రత్యక్షతను కనుగొన్నాం.

- మనం నిర్వహించే ప్రాదేశిక, ప్రణాళిక శిబిరాలు, సువార్త కూడికలు మరియు సంఘ పెద్దలతో చేసే సహవాసాలే కేవలం అధికారికమైన కలయికలు కాదు, అవి ఎంతో పరిశుద్ధ ఘడియలు. మన మిషనరీల ద్వారా దేవుడు చేస్తున్న అద్భుతకార్యాలన్ని ఆశ్చర్యంతో నిలబడి చూస్తూ, అవరోధాలను ఎదుర్కొంటూ, కష్టాలు కన్నీటిలో ఉన్న వారితో కలిసి దుఃఖిస్తూ, ఆయా ప్రాంతాల్లో సాధిస్తున్న విజయాలను బట్టి ఎంతో సంతోషించాం.
- ఇక్కడి పిల్లల హాస్టళ్లను సందర్శించడం మధురానుభూతిగా మిగిలిపోయింది. ఈ అమూల్యమైన బాలబాలికలు, క్రీస్తు ప్రేమా క్రమశిక్షణలలో పెంచబడుతూ తమ తమ సమాజాలలో కేవలం విద్యలో మాత్రమే కాక, క్రమశిక్షణ కలిగిన క్రీస్తు క్రాంతి వాహకులుగా నిలబడుతూ, ప్రార్థన- దాతృత్వాలు ఎంతటి వాస్తవిక మార్పును తీసుకువస్తాయోననడానికి నిదర్శనంగా మా ముందు నిలిచాయి.

## సంఘం మిషన్‌ల భాగస్వామ్యం బలోపేతం అయ్యింది: గుజరాత్ డయోసిస్ (జూన్ 28):

గుజరాత్ డయోసిస్ (సిఎన్ఐ) బిషప్ గారైన ఘన రెవ. సిల్వానస్ క్రిస్టియన్ గారిని మరియు వారి సహచర సిబ్బందిని కలిసే అవకాశం కలిగినందుకు దేవుని స్తుతిస్తున్నాను. మా ఈ భేటీలో పరస్పర గౌరవాభిమానాలు, ఆత్మీయ భారాలు, దైవరాజ్య విస్తరణకైనా నిబద్ధతలు చర్చకు వచ్చాయి. గుజరాత్ రాష్ట్ర ప్రతీ మారుమూలలకు సువార్త చేరాలనే మా ఉమ్మడి దర్శనం మరింతగా బలపడింది. ఈ భేటీ కేవలం వ్యూహాత్మకమైనది మాత్రమే కాక ఆత్మ నడిపింపుతో జరుగుతూ, క్రీస్తు శరీరంలోని వివిధ అంగాల ద్వారా సువార్త చేరని వారందరికీ సువార్త అందించే పరిచర్యా ఐక్యతకు సాక్ష్యంగా నిలిచింది.

## ప్రాదేశిక కార్యదర్శుల కుటుంబాల ప్రార్థనా మరియు ప్రణాళిక- ఫోర్కాది (జూన్ 29-30):

మన ప్రాదేశిక కార్యదర్శుల కుటుంబాలతో కలిసి కొంత సమయాన్ని కలిగి ఉండటం ఎంతో సంతోషాన్ని కలిగించింది. తెరవెనుక దాగి ఉండే వీరులైన వీరు, నాయకత్వ బరువు బాధ్యతలను కుటుంబ బరువు బాధ్యతులను మోస్తూ ఉంటారు. వీరితో కలిపి గడిపిన ఆరాధన, దైవ వర్తమానం, పరస్పర ప్రోత్సాహకాలు- ఎంతో ఘననీయమైనవి, విశ్వాస-త్యాగభరిత కుటుంబ ప్రయాణంగా నాకు ఇది తోచింది.

## కర్ణాటక మొబిలైజేషన్ సమీక్ష మరియు సిబ్బంది సందర్శన (జులై 5-7):

కర్ణాటకలో మొబిలైజేషన్ సిబ్బంది వద్ద విశ్వాసంతో నిండిన నవీకరణను, నెమ్మదితో కూడిన వారి బల సామర్థ్యాలను చూశాను. వారి నివేదికల- సమీక్ష శిబిరాలలో పాల్గొంటూ

ఆ బృందంతో కలిసి ప్రార్థించడం నాకెంతో ఆశ, నిరీక్షణలను కలిగించింది. ఎదురౌతున్న అనేక సవాళ్ల మధ్య, వారిలో నిప్పు ఇంకా రగులుతూనే ఉంది మరియు దేవుడు మరిన్ని నూతన సమాజాలను వారికై తెరుస్తున్నారు. దేవుడు- ధైర్యం, దయ, దార్శనిక విశ్వాసం గల మరింత మంది నాయకులను, మిషనరీలను మనకు అనుగ్రహించును గాక!

**క్రైస్తవ పరిచారకుల సహవాస యంత్రాంగం (క్రిస్టియన్ వర్కర్స్ ఫెలోషిప్ నెట్ వర్కింగ్) (జూలై 9):**

ఇతర మిషన్‌ల నాయకులను, వారి పరిచారకులతో కలిసి ప్రార్థించినప్పుడు, దేవుని విశాల దర్శనం ఎంత సజీవమైనదో చూసి తెలుసుకున్నప్పుడు మనస్సు ఉప్పొంగుతుంది. ఇటువంటి ముఖాముఖి సంభాషణలు, ఏకత్వంతో దైవరాజ్య విస్తరణకైన తోడ్పాటును, ఒకరికొకరు చేసుకునే ఎడతెగని ప్రార్థనలు, సువార్త సంబంధిత విధివిధానాలలో ఒకరికొకరి సహాయతకు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయి.

**కేంద్ర ప్రాదేశిక మొబిలైజేషన్ కూడిక (జూలై 12):**

మధురై, తేని, విరుదానగర్ లకు చెందిన పిజి నాయకులను కలవడం ఎంతో భాగ్యకరంగా తోచింది. వారిలో కొంతమంది కూడికకు మొదటిసారి వచ్చారు. వారి సహవాసం, వారి ఆత్మీయ ఉద్దేశాలు, వారు అందించిన సరికొత్త ఆలోచనా పరిజ్ఞానాలు, సరిక్రొత్త ఉత్సాహాన్ని రేకెత్తించాయి. వారితో గడిపిన వ్యక్తిగత ఉత్తర ప్రత్యుత్తర చర్చలు, రానున్న నెలల్లో మరింత స్పష్టమైన దిశానిర్దేశానికి తోడ్పాటు అందించాయి. వీరి ఎడతెగని నిబద్ధత, ప్రతి నాయకునికి ఉన్న పరిచర్యా దీక్ష- దృఢచిత్తాల్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

**వ్యాపారవేత్తల వార్షిక కుటుంబ కూడిక - లేడీ డవోక్ కళాశాల (జూలై 13):**

నిర్వహించబడిన ఈ వార్షిక కూడిక, సాక్ష్యభరిత కృతజ్ఞతలకు వేదికగా మారింది. 400 మంది వ్యాపారవేత్తలు తమ కుటుంబాలతో కలిసి లేడీ డావోక్ కళాశాల ఆడిటోరియంలోని ప్రార్థనకు రాగా, దేవుడు- ప్రతీ త్యాగాన్ని, ప్రతీ కన్నీటి బొట్టును, ప్రతీ ప్రార్థనను, ప్రతీ తెర వెనుకటి సహాయ సహకారాలకూ తప్పక బదులిస్తారని మాకు తెలియజేసింది.

**జాతీయ ఉపవాస ప్రార్థనకై పిలుపు (ఆగస్టు (8-10):**

ప్రియులారా,ఎంతో గొప్ప క్రియాపూర్వక కార్యక్రమ వాకిట మనం నిలిచి ఉన్నాం. ఆగస్టు 8-10 వరకు నిర్వహించబోతున్న 3 రోజులు జాతీయ ఉపవాస ప్రార్థనలు ఎంతో కీలకమైనవి. కాబట్టి, మీరు మీ సంఘాలలోను, చిరు ప్రార్థనా బృందాలతోను మరియు కుటుంబంతో కలిసి ఎఫ్ఎంపిబి పరిచర్య మరియు దేశం కొరకు ఈ ఎడతెగని వేడుకలో ప్రార్థనలో భాగస్వాములు కాగలరు. మనం చేస్తున్నది శరీరులతో చేసే ఈ యుద్ధం శరీరులతో కాదు - ఇది ఆత్మీయ యుద్ధం- అందుకు ప్రార్థనయే మన ఆయుధం.

మనం, మన ప్రియ భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోబోతుండగా, ఈ స్వాతంత్ర్యాన్ని బట్టి, మన ఘనమైన చరిత్రను బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిద్దాం. ఈ సందర్భంగా దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం అశువులు బాసిన వారందరి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ దేశం కోసం నిజమైన శాంతి సౌభాగ్యాల కోసం కృషి చేస్తూ, నూతన నిబద్ధతతో కూడిన ప్రార్థనలు చేద్దాం.


భారతదేశంలోని ప్రతీ మారుమూల శాంతి సౌభాగ్యాలు, నీతిన్యాయాలు నిరంతరం నిలిచియుండునట్లు మనఃపూర్వకంగా కలిసి ముందుకు వచ్చి ఇలా ప్రార్థిద్దాం.

- ప్రతి ప్రభుత్వ విభాగంలోనూ దైవభీతి, జ్ఞానయుక్త నాయకులు ఉండుటకు.
- దేశంలో నెలకొని ఉన్న ప్రతివిధమైన విభేదాలు, అణచివేతలు, హింసలకు పరిష్కారం దొరుకుటకు.
- సువార్త- ప్రతీ ఇంటిని, ప్రతీ హృదయాన్నీ చేరుటకు- తద్వారా రక్షణ, నిరీక్షణ, సామాజిక మార్పు వచ్చుటకు.

నేటి ఈ కాలమాన పరిస్థితుల్లో - సముద్రము జలములతో నిండియున్నట్లు భూమి యెహోవా మహత్యమును గూర్చిన జ్ఞానముతో నిండినట్లు (హబక్కూకు 2:14); భారతదేశ సంఘం ఉప్పు మరియు వెలుగుల వలె లేచి నిలుచును గాక. మనం, మన భారతదేశ స్వేచ్ఛను వేడుకగా జరుపుకోవడం మాత్రమే కాక, క్రీస్తులోనే నిజమైన స్వేచ్ఛను ఈ గొప్ప దేశ ప్రతీ పౌరుడూ పొందునట్లు మన ప్రార్థనల్లో వేడుకుందాం.

ప్రార్థిస్తూ ఉందాం. పట్టువీడక కొనసాగుతూ ఉందాం. నిరీక్షిస్తూ ఉందాం.

భారతదేశంకైన - ప్రేమ, సేవ, విశ్వాస్యతల్లో ఐక్యంగా పయనిద్దాం.



**రెవ. విజయ్ ప్రసన్న ఐజక్**
ప్రధాన కార్యదర్శి, ఎఫ్ఎంపిబి

# ప్రార్థన
## మన జీవ నాడి

"శ్వాసించకుండా జీవించడం ఎంత దుర్లభమో, ప్రార్థన లేని క్రైస్తవునిగా జీవించడం కూడా అంతే దుర్లభం" అని లూథర్ గారు ఒకసారి అన్నారు. ప్రార్థన, విశ్వాసికి జీవనాడి వంటిది. అది మన సృష్టికర్త, సర్వశక్తివంతుడైన దేవునితో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడానికి తావునిస్తుంది మరి యు ఆయనతో సంబంధబాంధవ్యాన్ని పెంపొందిస్తుంది. ఆత్మీయ యుద్ధంలో ప్రార్థన, మనకు- ఊరటను, మానసిక ప్రశాంతతను, బలాన్ని తీసుకొస్తుంది. భారభరిత, లోతైన నిబద్ధతతో కూడిన ప్రార్థన అనే మౌళిక సూత్రాన్ని మన సంస్థ కలిగి ఉంది.

యేసు తన శిష్యులకు అనేక విషయాలు బోధించారు. అయితే మత్తయి సువార్త 6:9, 9:35 వాక్య భాగాల్లో ప్రత్యేకంగా ప్రార్థన గురించి బోధించారు. ఈ సంచికలో 7 ప్రార్థనా శైలుల గురించి మనం పరిశీలిద్దాం:

### 1 | వ్యక్తిగత ప్రార్థన

**(ఆది 28:20-21)**

యాకోబు, తన వ్యక్తిగత అవసరాలైన- ఆహారం, బట్టలు, సంరక్షణ గురించి ప్రార్థించాడు. ఈ తరహా ప్రార్థనను తరచుగా నూతన విశ్వాసులు చేస్తూ ఉంటారు. ఆత్మీయంగా ఎదిగేకొలదీ, మన ప్రార్థన మన అంతరంగ కోరికలను ప్రతిబింబిస్తూ ఉంటుంది. మత్తయి 6:25-33 వచనాల్లో యేసు దీని గురించే ఉద్దేశిస్తూ, భౌతిక అవసరాల గురించి చింతించనవసరం లేదని తన శిష్యులకు జ్ఞాపకం చేస్తారు. భౌతిక అవసరాలకు విరుద్ధంగా, జ్ఞానాన్ని కోరుతూ సొలొమోను చేసిన ప్రార్థన దేవుణ్ణి సంతోషింపజేసింది (1 రాజులు 3:13). మనం ఇంకా మన వ్యక్తిగత కోరికలపై దృష్టి నిలుపుతూ ప్రార్థిస్తున్నామా లేక దేవుని చిత్తాన్ని మన జీవితాల్లో నెరవేర్చేందుకు ప్రార్థనలు చేస్తున్నామా? దేవుణ్ణి సంతోషింపచేసే జీవితాలను జీవించేందుకై ప్రార్థిద్దాం!

### 2 | ఆశీర్వాదాలకైన ప్రార్థన

**(1 దిన 4:10)**

యబ్బేజు, "నీవు నన్ను నిశ్చయముగా ఆశీర్వదించి నా సరిహద్దును విశాలపరచి, నీ చెయ్యి నాకు తోడుగా ఉండ దయచేసి, నాకు కీడు రాకుండా తప్పించుము" అని ప్రార్థించాడు. అలాగే దావీదు, "దేవుడు మమ్మును కరుణించి మమ్మును ఆశీర్వదించుదువు గాక. ఆయన తన ముఖకాంతి మా మీద ప్రకాశింపజేయునుగాక!" (కీర్తన 67:2) అని ప్రార్థించాడు. ప్రాపంచిక అవసరాల కంటే ఆత్మీయ అవసరాలను మిన్నగా గ్రహించి, దేవుని సన్నిధిని ఆయన అనుగ్రహాన్ని కోరుకుందాం.

### 3 | ఇతరులకైన వేడుకోలు ప్రార్థన

**(1 సమూ7:8):**

భయంతో నిండిన ఇశ్రాయేలీయులు, తమ కొరకు వేడుకోమని సమూయేలును కోరారు. సమూయేలు- "మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానుట వలన యెహోవాకు విరోధముగా పాపం చేసిన వాడనగుదును" అని అన్నాడు (1 సమూయేలు 12:23). యోబు మీ కొరకు ప్రార్థించ గలడు అని దేవుడు యోబు స్నేహితులతో అన్నారు. యోబు ఆ విధంగా ప్రార్థించినప్పుడు, దేవుడు యోబు క్షేమస్థితిని అతనికి మరలా దయచేశారు (యోబు 42:10). ఒకనికొరకు ఒకరు ప్రార్థించుకోమని యాకోబు మనల్ని ప్రోత్సహిస్తాడు (యాకోబు 5:16). ఇతరుల భారాలను



మన భుజాలకి ఎత్తుకొని, ఒకరిపట్ల ఒకరం దయతో ప్రార్థించుకుందాం.

## 4 | కష్ట సమయంలో ప్రార్థన

**(1 సమూ 30:4-8)**

దావీదు- తీవ్రంగా కృంగిపోయినప్పటికీ, తనను తాను దేవుని సన్నిధిలో బలపరుచుకుని ఆయన నడిపింపును కోరగా, దేవుడు సమస్తాన్నీ మరలా అతనికి అప్పగించాడు (1 సమూ 30:19). అనారోగ్యంతో ఉన్నప్పుడు ఎలుగెత్తి ప్రార్థించగా దేవుడు అతనికి స్వస్థతనిచ్చారు (కీర్తన 38:11). తీవ్రమైన అవసరతలో ఉన్నప్పుడు, యెహోషాపాతు మొఱ్ఱపెట్టగా దేవుడు తనకు ఉత్తరం ఇచ్చారు (2 దిన 20:5-12.). మన మిషన్ ఫీల్డ్‌లలో భీకరమైన అవరోధాలు ఎదుర్కొంటున్న విశ్వాసుల కోసం చిత్తశుద్ధితో ప్రార్థిద్దాం, ఎందుకంటే విపత్కర సమయాల్లో సైతం స్పందిస్తానని మన దేవుడు వాగ్దానం చేశాడు కదా (కీర్తన 91:15, 50:15; యిర్మీయా 33:3).

## 5 | ఆత్మీయ ఎదుగుదలకైన ప్రార్థన

**(ఎఫెసీ 1:15-19)**

విశ్వాసులందరూ విశ్వాసాన్ని, జ్ఞానాన్ని, సంపూర్ణ అవగాహనను కలిగి ఉండాలని పౌలు ప్రార్థించాడు. ఎఫెసీ 3:15-19 లలో, విశ్వాసులు అంతరంగ పురుషుని యందు బలపడాలని క్రీస్తు ప్రేమలో వేరు పారాలని ప్రార్థించాడు. కొలస్సీ 1:9-11 లో, మనం దేవుని చిత్తాన్ని తెలుసుకునేవారమై ఆయనకు యోగ్యమైన జీవితాన్ని జీవించాలని, ఆయన మహిమ శక్తిని బట్టి సంపూర్ణ బలంతో బలపరచబడాలని ప్రార్థించాడు. మనం కూడా, మన ఆత్మీయ ప్రయాణంలో అటువంటి బలాన్ని పొందుకొనుటకై తప్పక ప్రార్థించాలి.

## 6 | దైవ సేవకులకై ప్రార్థన

**(అ.కా. 4:3)**

మొదటితరం సంఘం వారు అపోస్తలుల కొరకు నిరంతరం ప్రార్థిస్తూ ఉండేవారు. పేతురు చెరలో వేయబడినప్పుడు, మరియ ఇంటి వద్ద సంఘమంతా కూడి అతని విడుదలకై ప్రార్థించారు. బలంతో ధైర్యంతో సువార్త ప్రకటించుటకై తన కొరకు ప్రార్థించమని పౌలు కోరాడు ఎపిసి 6 19 20 ఏసు విశ్వాసులందరి కొరకు ప్రార్థించాడు (యోహాను 17:20) నేడు, దైవ సేవకుల పై హింసలు చెలరేగుతున్నాయి, వారెన్నో శ్రమలు పాల వుతున్నారు. వారందరూ విశ్వాసంలో నిశ్చలంగా నిలిచి ఉంటూ, ధైర్యంగా సువార్త ప్రకటిస్తూ, దేవుని సంరక్షణలో ఉండాలని ప్రార్థిద్దాం.

## 7 | మధ్యవర్తిత్వ వేడుకోలు ప్రార్థన

**(ఆది 18:23, నిర్గమ 32:11-13)**

మధ్యవర్తిత్వ వేడుకలు ప్రార్థన అనేది ఎంతో శక్తివంతమైన, యోగ్యమైన ప్రార్థన. నేడు కూడా క్రీస్తు తండ్రియైన దేవుని ముందు నిలబడి మనందరి కోసం మధ్యవర్తిత్వ వేడుకోలు ప్రార్థన చేస్తూనే ఉన్నారు (1 యోహాను 2:1). దేవునికి దగ్గరగా జీవించేవారు ఇటువంటి ప్రార్థనాత్మను పొందుకుంటారు. దేవుడు అబ్రహామును తన స్నేహితుడు అని అన్నారు (యెషయా 41:8). అబ్రహాము ఎంతో ధైర్యాన్ని కూడదీసుకుని సొదొమ గురించి దేవుని వద్ద వేడుకున్నాడు (ఆది 18:22-33). మోషే, తిరుగుబాటు చేసిన ఇశ్రాయేలీయుల కొరకు వేడుకున్నాడు (నిర్గమ 32:11-13). అలాగే అతను తన గొప్పతనాన్ని, స్థాయిని వీడి ఇశ్రాయేలు ప్రజల విమోచనను ప్రాధాన్యంగా ఎన్నుకున్నాడు (నిర్గమ 32:10) పౌలు, ఫిలేమోను వద్ద ఒనేసీము అనే ఒక బానిస కొరకు వేడుకున్నాడు.

తీవ్ర వ్యాధిగ్రస్తురాలైన ఒక యువ్వనస్థురాలు దేవుని సేవ చేయాలని కోరుకుంది. ఆమె సంఘ కాపరి, రక్షించబడాలని కోరుకుంటున్న ఆమె తరపు వారందరి పేర్ల జాబితా తయారు చేసి వారందరి కోసం ప్రార్థించమని అన్నాడు. ఆమె అందుకు విధేయత చూపింది. ఆమె చనిపోయే లోపే ఆమె జాబితాలో రాసిన 56 మంది క్రీస్తును అంగీకరించారు. మనం కూడా రక్షింపబడని మన స్నేహితులు, బంధువులు సహపని వారి రక్షణార్థం శ్రద్ధతో ప్రార్థన చేద్దాం.

### సారాంశం

"ప్రార్థన దేవుణ్ని ప్రసన్నం చేస్తుంది. ప్రార్థన దేవుని హృదయాన్ని కరిగిస్తుంది" అని థామస్ వాట్సన్ గారు అన్నారు. ప్రార్థన ద్వారా మనం దేవునికి దగ్గరవుతాం మరి యు ఆయన చిత్త సరళరేఖపై కి వస్తాం. మన దేశానికి మన ప్రార్థనల అవసరత ఎంతో ఉంది. అనుదినం దేవుని ముందు మోకరించి, పాపంలో ఆధ్యాత్మిక అంధకారంలో జీవిస్తున్న వారందరి కొరకు వేడుకుందాం. మన దేశమంతా క్రీస్తు కొరకు గెలవబడాలని ఆకాంక్షిస్తూ, మనస్ఫూర్తిగా దేవుడ్ని వేడుకుందాం.

**- రెవ. ఎస్. దేవదాస్**
ఎఫ్ఎంపిబి- హిందీ పరిచర్య, చెన్నై

అంతః పరిశీలనతో స్వాతంత్ర్యం:
మార్పు చెందే భారతదేశం కోసం
ప్రార్థిద్దాం.



# ఓ దేశమా!
# నా
# భారతదేశమా

***"విడువబడినదానివని ఇకమీదట నీవనబడవు పాడైనదని ఇకను నీ దేశమును గూర్చి చెప్పబడదు. హెప్సిబా అని నీకును బ్యూలా అని నీ భూమికిని పేర్లు పెట్టబడును. యెహోవా నిన్ను గూర్చి ఆనందించుచున్నాడు, నీ దేశము వివాహిత మగును." (యెషయా 62:4)***

మనం, భారతదేశ 78వ స్వాతంత్ర్య దినాన్ని జరుపుకుంటున్నాం. వలస సామ్రాజ్యవాదుల చేతుల్లో ఎంతో ఇబ్బంది పడ్డ మన దేశం ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది మరి యు ఘనమైన పురోభివృద్ధి సాధించి బలమైన ఆర్థిక శక్తిగా నిలబడి ఎదిగింది. మన దేశం ఇప్పటి వరకు సాధించిన గణనీయ వృద్ధిని బట్టి దేవుని స్తుతిస్తున్నాం. స్వయం సమృద్ధి కలిగిన ఆధునిక భారతదేశంగా అవతరించి, స్వదేశం, విదేశాల్లో ఉన్న తమ పౌరులకు గర్వకారణంగా నిలిచింది. శాస్త్ర సాంకేతిక, పర్యావరణ హిత కార్యక్రమాలకు సదుపాయాలకు ప్రోత్సాహక రూపకల్పనలను చేస్తూ, రసాయన రహిత వ్యవసాయాల పైనా దృష్టి పెట్టి ఎంతో ప్రగతి సాధించింది మన దేశం. స్వాతంత్ర్యం పొందిన నాడు మన అక్షరాస్యతా శాతం కేవలం 12 శాతంగా ఉండేది, నేడు అది 80.9 శాతానికి చేరుకుంది. నాడు మన వ్యవసాయ ఉత్పత్తులు కేవలం 50 మిలియన్ టన్నులుగా ఉండగా నేడు అది 300 మిలియన్ టన్నులకు చేరుకుంది,తద్వారా మన దేశం స్వయం సమృద్ధిని సాధించింది. శాస్త్ర సాంకేతికతలోను పెద్ద అడుగులు వేస్తూ చంద్రుని సైతం చేరుకున్నాం. ఇలాంటి ఎన్నో విజయాలు అందుకున్నప్పటికీ- పేదరి కం, ఆకలి, నిరుద్యోగం, పర్యావరణ కాలుష్యం, అన్యాయ- అధర్మాలు, సామాజిక అసమానతలు వంటి ఎన్నో తీవ్రమైన అంశాలు మనల్ని ఇంకా కలవరానికి గురి చేస్తూనే ఉన్నాయి.

ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజన పథకాలు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నప్పటికీ, ఇంకా ప్రాథమిక అవసరాలైన తిండి, గుడ్డ, ఇల్లు, విద్య వంటివి అందరికీ అందుబాటులోకి రాలేదు. అలాగే దోపిడిదారీతనం వివిధ రూపాల్లో కొనసాగుతూనే ఉంది మరియు కటిక దారిద్ర్యం ఇంకా రూపుమాపబడలేదు. స్వశక్తీకరణ చెందుతారనే భయంతో మారుమూల, వెనుకబడిన ప్రాంతాల వారికి విద్యను దూరం చేస్తున్నారు. పరిమిత విద్య - బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మోసాలు అనే సాంఘిక దురాచారాలకు నాందిగా నిలుస్తుంది.

నిరుద్యోగం- విద్యాధికులను సైతం నేరాలకు, మత్తు పదార్థాల బానిసత్వానికి, ఆత్మహత్యల వైపుకు నడిపిస్తోంది. విస్తరిస్తున్న మత్తుపదార్థ అరాచకత్వం స్త్రీలను సైతం తన ఉచ్చులో నిర్బంధిస్తూ బలి చేస్తోంది. బీదరికం, వస్తు వ్యామోహాలు, ప్రజ్వరిల్లుతున్న లైంగిక అనైతికత మన దేశ సాంస్కృతిక విలువలను నాశనం చేస్తున్నాయి. మహిళలు, తాము పని చేస్తున్న ప్రదేశాలలో, ఇండ్లల్లో, బహిరంగ ప్రదేశాల్లోనూ తరచుగా శారీరిక, మానసిక హింసలను ఎదుర్కొంటూ జీవితాంతం మగ్గిపోతున్నారు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వరకట్న సంబంధిత హింసలు మరియు గృహ హింసలు విస్తృతంగా విస్తరిస్తున్నాయి. అవినీతి, లంచగొండితనం, మతవిద్వేషాలు, సామాజిక హింసలు సాంఘిక- సామాజిక చట్రాన్ని తునాతునకలు చేస్తున్నాయి.

మనది లౌకిక సార్వత్రిక దేశం అయినప్పటికీ వ్యక్తిగత స్వేచ్ఛ అణగద్రొక్కబడుతూ ఉంది. కుల, మత, లింగ, భాషా బేధ ఆధారిత వివాదాలు రాజ్యాంగ విలువలతో విభేదిస్తున్నాయి.

చర్యలకై పిలుపు: ఇటువంటి విపత్కర సమయంలో సంఘం తప్పకుండా లేవాలి. దేశ ఉజ్జీవం, న్యాయ ధర్మ రక్షణలకై దేవునికి దేశానికీ మధ్య ఉన్న ఖాళీలో నిలబడటానికి విశ్వాసుల అవసరత ఎంతో ఉంది. భారతదేశంలోని ప్రతి పౌరుడూ నిరీక్షణ, ఆత్మగౌరవాలతో జీవించగలిగే క్రమశిక్షణాయుత నీతి న్యాయ భారతదేశం కోసం మనమందరం దేవుని వేడుకుందాం.

## ప్రార్థించండి:

- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలందరి అభివృద్ధి మరియు ఆకలి లేని భారతదేశం కోసం.
- స్త్రీ-పురుష, యవ్వనస్తుల, పెద్దల మరియు పిల్లలందరి హక్కుల రక్షణ కోసం.
- నేటి తరం వారి ప్రతిస్పందనాయుత పథకాలు లేక ఆలోచనలు భవిష్యత్ తరాల వారి వృద్ధికి ఆటంకం కాకుండా ఉండుటకు. దేశమంతటా మంచి విద్యాలయాలు, విద్యా వనరుల వ్యవస్థలు స్థాపించబడి దేశం 100 శాతం అక్షరాస్యతను సాధించుటకు.
- కుల, మత, జాతి, భాషా బేధాలు సృష్టిస్తున్న వ్యక్తుల మారుమనస్సు కొరకు.
- పేదవారికి జరుగుతున్న అన్యాయం, అసమానతల కొరకు మరియు వారికి భూ పంపకాలు జరుగునట్లు ప్రార్థించగలరు. ప్రభుత్వ పథకాలన్నీ దేశ ప్రజలకు న్యాయభరితంగా అందుటకు, అన్యాయంగా అణద్రొక్కబడుతున్న వారందరికీ న్యాయం జరుగుటకు మరియు దేశ ప్రజలందరికీ సమసమానత్వం కొరకు.
- దేశ ప్రజలందరూ లంచం ఇవ్వడం- తీసుకోవడం రెండూ నేరాలేనని గ్రహించుటకు.
- మత్తు పానీయాలు, మత్తు పదార్థాలు స్వీకరిస్తున్న వారందరూ ఆ బానిసత్వం నుండి విడుదల పొందుటకు, జీవితంలో పురోభివృద్ధి సాధించగలగుటకు మరియు ప్రభుత్వం వారి సంక్షేమార్థం మత్తు పదార్థాల తయారీ మరియు విక్రయాలను నిషేధించుటకు.
- భారతీయులందరి మదిలో- హింసారహిత, ఆయుధ రహిత సమాజ నిర్మాణానికైన న్యాయ మార్గ ఆలోచనలు రేకెత్తుటకు.
- ప్రతిఒక్కరూ- దేశ మంచి పౌరునిగా జీవించుటకు, నీతి న్యాయాలకై నిజాయితీగా కృషి చేసేందుకు. ప్రతీ వ్యక్తీ దేవుని రూపంలో సృష్టించబడ్డాడనీ, కనుక అందరూ సమానులనే ఆలోచన ప్రజలందరి మనసుల్లో రేకెత్తుటకు.

– ఫిదా సామ్
FMPB - Headquarters

# సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల దినోత్సవం (ఎంఎస్ఎంఈ)





మన దేశ వేగవంత పురోభి వృద్ధి సాధనలో, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల భాగస్వామ్యం కూడా ఒక ముఖ్యమైన కారణం. వారి తలాంతులు, అనుభవాలు అభినందనలకు అర్హమైనవి. వీరిలో ఎంతోమంది కృషీవలులు చిన్ననాటి నుండే శిక్షణ తీసుకుంటూ, ఆయా పనిపాటలలో ప్రజ్ఞను సాధించినవారు ఉన్నారు. అయితే, డీమాని టైజేషన్ (డబ్బు చెలామణీ రద్దు), కోవిడ్ 19 లు వీరికి కోలుకోలేని తీవ్ర విఘాతం కలిగించాయి. రుణ-ఆర్థిక భారాలు, మొరాయించిన యంత్రాలు, సొంత స్థలాలు- ఇల్లు లేని ఎంతో మంది నిపుణులైన స్వీయ కృషీవలుర్లను కూలీలవ్వడానికి బలవంతం చేశాయి. ఎఫ్ఎంపిబి -స్కాన్ సభ్యులైన ఈ కృషివలుర పరిశ్రమలు మన పరిచర్యకు ఎంతో కీలకం. ఇప్పుడు వారందరూ అసంఖ్యాకమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఆగస్టు 30న, మనం జాతీయ ఎంఎస్ఎం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటూ ఉండగా, వీరి ప్రాముఖ్యతను, వీరి వేదనలను మీ ముందుకు తీసుకు వస్తున్నాం.

**ఆశీర్వాదాలు:** దేవుడ్ని మొదటగా కాంక్షిచే వ్యాపారవేత్తలు దైవాశీర్వాదాలను మెండుగా అనుభవిస్తున్నారు. దినసరి- చిరుకూలీల ుగా తమ జీవితాలను ప్రారంభించిన అనేకమంది, క్రీస్తుని స్వీకరించిన తర్వాత ఎఫ్ఎంపిబి-స్కాన్ ల సహకారంతో ఇప్పుడు విజయవంతమైన ఎంటర్ ప్రెన్యూర్లుగా తమ జీవితాలను ప్రారంభించారు. వీరు కుటుంబాలుగా చర్చిలకు హాజరవుతూ అక్కడ ప్రార్థిస్తారు మరియు తమ పని ప్రదేశాలలో ప్రతి దినాన్ని బైబిల్ పఠనంతో ప్రారంభిస్తుంటారు. తమ సంపాదనలో మొదటి భాగాన్ని దేవునికి సమర్పిస్తూ నిజాయితీతో జీవించేవారు బహుగా ఆశీర్వదించబడతారు. దైవ భయభక్తులతో తమ పిల్లల్ని పెంచిన వీళ్లలో అనేకమంది తమ వ్యాపారాలను తమ తదుపరి తరం వారికి అప్పగించారు. ఆ పిల్లలు నేటి ఆధునిక శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని, తమ వ్యాపారాలలో వృద్ధి సాధిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

"వారిలో ఒంటరియైనవాడు వేయి మందియగును" అని బైబిల్‌లో చెప్పబడినట్లుగా, దేవుడు ఈ చిరు క్రైస్తవ వ్యాపారాలను ఆశీర్వదిస్తూ ఉన్నారు. వీరికి పోటీ వ్యాపారాలు ఎన్నో ఎదురవుతున్నా, వీరు- తప్పుడు తూనికలను నిరాకరిస్తూ, మేటి నాణ్యతతో ఇస్తున్న సరుకుల వలన, తక్కువ లాభాపేక్ష వలన, దేవుడ్ని ముందు పెట్టుకొనుట వలన, వీరి నిజాయితిని వినయ విధేయతలను గ్రహించిన వినియోగదారులు వీరి వద్దనే వస్తువులను కొంటున్నారు. అనేక సవాళ్ళ మధ్య సైతం వీరు దేవునిపై ఆధారపడుతూ, ఆయనపై నమ్మకం ఉంచుతూ ఉండడాన్ని బట్టి దైవానుగ్రహానికి పాత్రులవుతున్నారు.

**ఒక చిన్న సాక్ష్యం:** క్రైస్తవేతర కుటుంబంలో జన్మించిన పీటర్ శివకుమార్ గారు, కేవలం నాల్గవ తరగతి వరకే చదువుకున్నారు. ఒకానొక సమయంలో వీరు ఒక మార్వాడి దుకాణంలో చిరు జీతానికి పనిచేస్తూ ఉండేవారు. క్రీస్తుని అంగీకరించిన తర్వాత ఆయన, సేలం జిల్లాలోని ఏలంంపిళ్ళై లో ఒక చిన్న దుకాణాన్ని ప్రారంభించడం జరిగింది. తన కొద్దిపాటి జీవనంలోనే ఆయన విశ్వాసుల పిల్లలకు దాతృత్వం వహిస్తూ ఉండేవారు. దేవుడు ప్రయాసను ఎంతగానో ఆశీర్వదించారు. నేడు, ఆయన ఎ-వన్ టెక్స్ టైల్స్ వ్యవస్థాపకునిగా పరిణతి చెంది, చెన్నై సిల్క్స్ వంటి అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థలకు సైతం చీరలను ఎగుమతి చేస్తున్నారు. ఆయన, ముగ్గురు మిషనరీలకు దాతృత్వం వహిస్తూ, మన మిషన్ ఫీల్డ్‌లలో చర్చిలను నిర్మించడానికి కూడా తన సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నారు. తమ వ్యాపారుల ద్వారా దేవుడ్ని ఘనపరిచే వారిని దేవుడు ఏవిధంగా ఆశీర్వదిస్తారో చెప్పడానికి ఆయన జీవితం ఒక ఉదాహరణ.

**పరిచర్యలో వీరి పాత్ర:** చిరు వ్యాపార యజమానులు, చిరు ఉద్యోగస్తులు- శ్రామికులు, క్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించిన తర్వాత, నశించిపోతున్న ఆత్మల పట్ల, మిషనరీల పట్ల లోతైన భారాన్ని కలిగి, పరిచర్య కొరకు అనుదినం ప్రార్థిస్తూ, ఎంతో ఉదారంగా దైవ పరిచర్యకు సమర్పించుకుంటూ ఉంటారు.

● వీరు ఎఫ్ఎంపిబి హుండీ డబ్బాలను కలిగి ఉంటూ, వాటిని సేకరిస్తూ, పరిచర్యా అనుబంధ విభాగాలకు సహాయ సహకారాలు చేస్తూ ఉంటారు. ● ఈ వ్యాపార కుటుంబాల వారు, ప్రతి వారం లేక ప్రతి నెలా కలుసుకుంటూ- సంపూర్ణ రాత్రి ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు, వేడుకోలు ప్రార్థనలు కలిగి ఉంటారు. ● వీరు చర్చి హాస్టళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. విశ్వాసుల పిల్లల బస, విద్యాభ్యాసాలకు తోడ్పడుతున్నారు. ● వీరి నిరంతర ప్రార్థనలు, ఇతోధిక సహాయ సహకారాలు మిషనరీలకు, తమ తోటి విశ్వాసులకు ఎంతో ఆదరణ కలిగిస్తున్నాయి.

**వీరు ఎదుర్కొంటున్న సవాళ్లు:** ● కాలానుగుణ వ్యాపారాలైన శీతల పానీయాల విక్రయం వంటి అనేక చిరు వ్యాపారాల వలన స్థిరమైన ఆదాయం లభించడంలేదు. ● రోజంతా నిలిచి ఉండటం వలన నరాల వాపు ( వెరికోస్ వెయిన్స్) మరియు ఇతర అనారోగ్యాలు సోకుతున్నాయి. ● వ్యాపారంలో శత్రుత్వం, ఈర్ష్యలు ఎదురవుతున్నాయి. సొంత వ్యాపార స్థలాలు, యాజమాన్య లేమి వలన నష్టాలు ఎదురవుతున్నాయి. ● పండుగ సమయాల్లో అడ్డంకులు సృష్టించబడుతున్నాయి. ● రుణభారాలు, అప్పులు తీర్చలేనితనం ప్రబలంగా ఉన్నాయి. ● నిపుణత లేని కార్మికుల లోపం వెంటాడుతోంది.

ఈ సూక్ష్మ చిన్న మధ్య తరహా వ్యాపారవేత్తలను మన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుందాం. తద్వారా వారు తాము ఎదుర్కొంటున్న సవాళ్ల నుండి బయటపడి, విశ్వాసంతో దేవుని సేవను కొనసాగించగలుగుతారు.

– **రెవ ఆగస్టస్ పుష్పరాజ్,** స్కాన్ కార్యదర్శి

# మిషనరీ శిక్షణ పూర్తి చేసుకుని తమ మిషన్ ఫీల్డ్‌లకు వెళ్లిన మిషనరీలు

## ఫిబ్రవరి 2024 - మే 2025


శ్రీ సుశీల్ హెంబ్రోమ్ | శ్రీమతి సునీత మరాండి | కుమారి షీలా హన్స్‌డ

కుమారి రన్థోన్ ముర్ము | శ్రీమతి కాజల్ | శ్రీమతి విజిత | కుమారి ఇబలాలే పామే

శ్రీ లెతోంగిన్ మతె | కుమారి ఎస్తేర్ నిషోన్ | శ్రీమతి రేష్మరాణి

**వీరందరి కొరకు ప్రార్థిద్దాం**

● వీరందరూ తమకు ఏమాత్రం పరిచయం లేని- భాష, సంస్కృతి వాతావరణ పరిస్థితుల్లోకి వెళ్లి పరిచర్య చేయబోవుచుండగా అక్కడి పరిస్థితులకు అనుగుణంగా తమను తాము సిద్ధపరచుకునే జ్ఞానాన్ని, ప్రేరణను దేవుడు వీరికి అనుగ్రహించుటకు. ● దేవుడు వీరికి శారీరక-మానసిక బలాన్ని అనుగ్రహిస్తూ, ఒంటరితనం-దిగులు నుండి కాపాడుటకు. ● వీరు పరిచర్య చేయబోతున్న మిషన్ ఫీల్డ్‌లు సువార్తకై తెరవబడుటకు మరియు వీరు అనుదిన ఆత్మీయ భారంతో లోతుగా వేరు పారుటకు. ● ఆయా గ్రామాల గ్రామస్థులు వీరిని సంతోషంగా స్వీకరించి, సువార్తకు స్పందించుటకు. ● దేవుడు వీరికి ప్రయాణ భద్రతను, సహపరిచారకుల మధ్య ఐక్యతను, ఎదురవుతున్న అవరోధాల మధ్య బలపడుతూ అత్యాశక్తితో పరిచర్య చేసే మనస్సును అనుగ్రహించుటకు. ● అవివాహిత మిషనరీలు, కుటుంబాలుగా దైవ పరిచర్య చేసేందుకై దేవుడు వారికి తగిన జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు.




# తపన్ మిషన్ ఫీల్డ్ క్లుప్తంగా

## తపన్ విశేషాలు

తపన్ గ్రామం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర దక్షిణ దినాస్పూర్ జిల్లాలో కేంద్రీకృతమై ఉంది. చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు వాణిజ్య కేంద్రమైన గంగారాంపూర్ ఈ గ్రామానికి 14 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. భారత రాజ్యాంగం, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తపన్ గ్రామాన్ని గ్రామస్థులచే ఎన్నుకోబడిన గ్రామ పెద్ద (సర్పంచ్) పరిపాలిస్తాడు. ఈ గ్రామ అక్షరాస్యతా శాతం 75.29%. ఈ గ్రామంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన తపన్ దిహి అనే సరస్సు ఉంది, ఇక్కడికి ప్రతీ సంవత్సరం వివిధ దేశాల నుండి వలస పక్షులు వస్తాయి.

## సంస్కృతి జీవనోపాధి

తపనలో ప్రాముఖ్యంగా - సంతాళ్, బెంగాలీ అనే రెండు నిర్దిష్ట జాతులకు చెందిన ప్రజా సమూహాలు జీవిస్తూ ఉంటాయి. వీరితో పాటు- ఓరవాన్, ముండా, పేదియా, మహాలియా, మల్పహాడియా, రాజ్ బంగ్, లోఖర ప్రజా సమూహాల వారు కూడా తపన్ లో జీవిస్తూ ఉంటారు. వీళ్ళలో ఎక్కువ శాతం మంది వ్యవసాయ కార్మికులు లేక నిర్మాణ రంగంలో మరియు ఇతర రంగాల్లో శ్రామికులుగా జీవనోపాధి కలిగి ఉంటారు. ఇక్కడ- ఆవాలు, గోధుమలు, పత్తి, వరి (సంవత్సరానికి రెండుసార్లు) కూరగాయల వ్యవసాయం జరుగుతూ ఉంటుంది.

ఇక్కడి యవ్వనస్థులందరూ జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తూ ఉంటారు. ఇక్కడ జరిగే సాంప్రదాయక పెళ్లిళ్లను కుటుంబ పెద్దలే నిర్ణయిస్తారు. అయితే, ప్రస్తుత కాలంలో ఇక్కడి యవ్వనస్థులు తమ జీవిత భాగస్వామిని తామే నిర్ణయించుకుంటూ ఎటువంటి అధికార కార్యక్రమాలు నిర్వహించకుండానే కలిసి జీవిస్తున్నారు . అయితే, పెళ్లిళ్లన్నీ గ్రామ పెద్ద అధికారం క్రిందనే నిర్వహించబడతాయి. పెళ్లి రోజున వధూవరులు ఇద్దరినీ వెదురు బుట్టలలో మోసుకు వస్తారు. వరుడు వధువుకు 51 రూపాయల కట్నం, ఒక ఆవును ఇవ్వాలనే సంప్రదాయం ఇక్కడ ఉంది.

## ధార్మిక నమ్మకాలు

తపనలో మరాంగ్ బారు అనే దేవతని ప్రముఖంగా పూజిస్తారు. అయితే, గిరిజనేతర సంస్కృతుల ప్రభావంతో ఇతర దేవీదేవతల ఆరాధన కూడా ఇక్కడ జరుగుతూ ఉంది. ఈ ప్రాంతంలో పహా పారోబ్ ,నవపారోబ్, సాహరాయ్ పారోబ్, దుర్గా పూజ లను విశేష పండగలుగా ఆచరిస్తారు. స్థానికంగా, పార్ల కాళీ ఉత్సవాన్ని ఒక వారం రోజులు పాటు నిర్వహిస్తారు, ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి లక్షలాది మంది ప్రజలు విచ్చేస్తారు.

ఇక్కడి ఆధ్యాత్మిక నాయకత్వం గ్రామ పెద్ద మరియు ఓజా గురువుల చేతుల్లోనే ఉంటుంది, వారికి అతీతమైన శక్తి

ఉన్నాయని భావిస్తారు. మూఢనమ్మకాలు, మంత్రాలపై నమ్మకాలు విపరీతంగా ఉంటాయి. ఇక్కడి వారిలో ఆధ్యాత్మికతలో పచ్చబొట్లుకు కూడా స్థానం ఉంది. పురుషుల కుడి చేతి మణికట్టు పైన, స్త్రీలకు ఛాతి పై భాగంలో పచ్చబొట్లు ఉంటాయి. ఈ పచ్చబొట్ల ద్వారా వారు పరలోక ప్రవేశం లభిస్తుందని నమ్ముతారు. పితృదేవతల పూజా నిర్వహణ కూడా ఇక్కడ అతి సహజం.



## తపన్ లో ఎఫ్ఎంపిబి పరిచర్య

తపన్ మిషను ఫీల్డ్ పశ్చిమబెంగాల్ రాష్ట్ర సంతాల్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంది. సంతాలీ, బెంగాలీ భాషలు మాట్లాడే సంతాలి ప్రజా సమూహం పైనే ప్రాథమికంగా దృష్టి కేంద్రీకరించడం జరిగింది.
2017 ఫిబ్రవరి 7 తారీఖున శ్రీ కింగ్లే గారు, శ్రీ పాస్ అగస్టిన్ గార్లు ప్రాథమిక సర్వేని పూర్తి చేయగా, 2017 జూన్ నెలలో ఇక్కడ మిషన్ ఫీల్డ్‌ను అధికారికంగా ప్రారంభించారు. 2023 వరకు శ్రీ కింగ్లే గారే ఇక్కడ మిషనరీగా పరిచర్య చేశారు. వారితోపాటు శ్రీ చార్లెస్ మరాండీ గారు, శ్రీ సైమన్ కిస్కు గార్లు స్థానిక సువార్తికులుగా పరిచర్య చేశారు. ఆ తర్వాత శ్రీ రంజన్ కోస్ల గారు, శ్రీ సతీష్ కుమార్ గార్లు రెండు - రెండు సంవత్సరాలు పాటు పరిచర్య చేశారు.



2023 నవంబర్ నాటి నుండి ఇక్కడ పరిచర్యను రెవ హరమోహన్ ప్రభుదాస్ నాయక్ గారి కుటుంబం చేస్తూ ఉండగా, శ్రీ రాజు ముర్ము, శ్రీ సైమన్ మరాండి గార్ల కుటుంబాలు స్థానిక సువార్తికుల పాత్రను నిర్వహిస్తూ ఉన్నాయి.
ప్రస్తుత ఆరాధనా బృందాలు- నక్తహర్, బస్పాద, నేహంబా, నురోల్, దాఫ్సీ, బోనహర్, బోధహుమ్, మహేంద్ర మరియు ధికుల్ లు.



## మొట్టమొదటి సువార్త ఫలం

ఇక్కడి చుట్టుపక్కల గ్రామాలన్నిటిలో రాత్రి కూడికలు, ఫిల్మ్ పరిచర్య, కరపత్రాలు పంచడం, సువార్త కార్యక్రమ అనంతర సందర్శనల ద్వారా సువార్త పరిచర్య జరిగింది. తోగోల్ పూర్ గ్రామస్తులు సువార్తకు స్పందిస్తూ ఉండేవారు. ఆ సందర్భంలో, బుల్డోలా గ్రామస్థురాలైన ఆల్బినా మరాండి అనే 17 సంవత్సరాల బాలికకు మన వారి ప్రార్థన ద్వారా దీర్ఘకాలిక వ్యాధి నుండి అద్భుత స్వస్థత చేకూరింది. దానిని ప్రత్యక్షంగా చూసిన 10 మంది క్రీస్తును విశ్వసించి, 2016 ఏప్రిల్ 11 వ తారీఖున తమ విశ్వాసాన్ని బహిరంగ పరిచారు. అప్పటి నుండి ఇక్కడ ఆరాధన క్రమం తప్పకుండా నిర్వహించబడుతూ ఉంది.

## సువార్తకు సవాళ్లు

రాత్రి కూడికలు, ఫిల్మ్ పరిచర్య, డ్రామా పరిచర్యలకు గ్రామ పెద్దల నుండి అవరోధాలు ఎదురవుతున్నాయి.

మద్యపాన తయారీ, మద్యపాన సేవనం అత్యధికంగా ఉంది.

విశ్వాసులకు కుటుంబ సభ్యుల నుండి ఆంక్షలు ఎదురవుతున్నాయి.

తప్పుడు క్రైస్తవ బోధలు విస్తరిస్తున్నాయి.

జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్న యవ్వనస్తుల కారణంగా పరిచర్య కుంటుపడుతోంది.

బెంగాలీ ఆధ్యాత్మిక ఆచారాల ప్రభావం ఈ ప్రాంత ప్రజానీకంపై ఎంతగానో పడుతూ ఉంది.

సామాజిక ఒత్తిడి, దురాత్మల భయాలు నెలకొని ఉన్నాయి.

## ప్రార్థనాంశాలు


- సంఘ పెద్దలందరూ వాక్యసత్యంలో ఎదిగి, విశ్వాసుల్ని ఆధ్యాత్మిక పరిపక్వతలోకి నడిపించగలుగుటకు.
- తపన్ మిషను క్షేత్రంలో ఉన్న ప్రతీ గ్రామం సువార్త కై తెరవబడుటకు.
- దేవుడు ఆధ్యాత్మిక అంధత్వం, మూఢనమ్మకాలనే సంకెళ్లను తెంపునట్లు.
- ఎదురవుతున్న ప్రతి అడ్డంకీ, ఫలభరితమైన పరిచర్యకు ఒక మెట్టుగా మారుటకు.
- విశ్వాసులందరూ ఆధ్యాత్మికంగా బలపడి, తాము జీవిస్తున్న సమాజాలపై సానుకూల ప్రభావం చూపించగలుగుటకు.
- సువార్తను వ్యతిరేకిస్తున్న వారందరూ క్రీస్తును ఎదుర్కొనుటకు, తద్వారా మారు మనస్సు పొందుటకు.
- సువార్త కూడికలు పాల్గొంటున్న వారందరూ ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగ పరచగలుగుటకు.
- విశ్వాసులు, జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లవలసిన అవసరం లేని జీవనోపాధి అవకాశాలు స్థానికంగానే దొరుకుటకు.
- దేవుని పరిచర్యలో మిషనరీలు, సువార్తికులు అద్భుతంగా వాడబడగలుగుటకై వారి ఆరోగ్యం, సంరక్షణ కొరకు దయతో ప్రార్థించగలరు.

**– రెవ. శ్రీ హరమోహన్ ప్రభుదాస్ నాయక్**

తపన్ మిషన్ ఫీల్డ్

## The Mirror of God

ద మిర్రర్ ఆఫ్ గాడ్ అనే ఈ శక్తివంతమైన, అంతర్దృష్టి ప్రేరక పుస్తకం, నేడు క్రీస్తుతో మనం కలిసి చేసే ఆత్మీయ పయనంలో ఎక్కడ నిలిచి ఉన్నామనే స్పష్టమైన ప్రతిబింబాన్ని చూపుతుంది. అపోస్తులుడైన యోహానుకు ప్రత్యక్షపరచబడిన ప్రకటన గ్రంథంలోని 2,3 అధ్యాయాల ప్రవచన సందేశాల ఆధారంగా రచించబడిన ఈ పుస్తకంలోని సందేశాలు ఆత్మీయ అద్దంగా నిలుస్తూ, దైవసత్య వెలుగులో విశ్వాసులు తమ అంతరంగ జీవితాలను పరిశీలించుకునేవిగా చేస్తాయి. ఆయా సంఘాలకు ఇవ్వబడిన ఆ సందేశం, విభిన్న- కాలాలు ఆత్మీయ పరిస్థితులు, కాల మాన స్థితుల్లో చెక్కు చెదరకుండా నిలబడి తన సందేశాన్ని ప్రతిబింబింపచేస్తూనే ఉంది. ఈ పుస్తకంలో ఇవ్వబడిన అంతర్దృష్టి ప్రేరక అంశాలు, మీ ఆత్మీయాభివృద్ధికి మరియు ఆత్మీయ అంతస్తులోకి ఎదిగే మెట్టుగాను మరియు వ్యక్తిగతంగా మీరు దేవుడితో చేసే ప్రయాణంలోనూ, దైవరాజ్య విస్తరణలో మీరు అనేకులను నడిపించేందుకూ ఉపయోగపడతాయి ఈ పుస్తకం మీ పరిచర్యలోనూ, బృంద దైవ ధ్యానాల లోనూ విశేష వనరుగా ఉపయోగపడుతుంది.



# చౌరాదిహ్ సంఘ చరిత్ర



## జషీపూర్ ఫీల్డు, ఉత్కళ ప్రాంతం, ఆగ్నేయ జోన్, ఉత్తర భారతదేశ ఫీల్డ్

రచయిత: **శ్రీమతి ఆగ్జెస్ ఎడ్వర్డ్**

### సాధారణ విషయాలు

బదాం అనే ఈ మధ్యతరహా గ్రామం, ఒరిస్సా రాష్ట్ర మయూర్భంజ్ జిల్లా బదాం పహర్ బ్లాకులో స్థిరపడి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఈ గ్రామంలో 110 కుటుంబాలు నివసిస్తూ ఉండగా, వారి జనాభా మొత్తం 467 మంది. వీరిలో 252 మంది పురుషులు, 235 మంది స్త్రీలు, 6 సంవత్సరాల లోపు వారు 75 మంది ఉన్నారు. 2011 నివేదికల ప్రకారం ఇక్కడి అక్షరాస్యతా శాతం 39.29%. అందులో పురుషుల అక్షరాస్యత శాతం 54.31% ఉండగా, స్త్రీల అక్షరాస్యత శాతం 24.10%. బదాం గ్రామం, గ్రామస్థులచే ఎన్నుకోబడిన సర్పంచ్ (గ్రామ పెద్ద) చేత పరిపాలించబడుతూ ఉంటుంది. బదాం గ్రామంలో ఎక్కువ శాతం మంది షెడ్యూల్డు తెగలవారే (యస్‌టిలు). మొత్తం గ్రామ జనాభాలో వీరు 75.59% గా ఉన్నారు. ఇక్కడ షెడ్యూల్డ్ కులాల వారు ఎవ్వరూ నివసించడం లేదు. ఇక్కడి జనాభాలోని 69.42 % మందికి కేవలం 6 నెలల పాటే తగిన జీవనోపాధి ఉంటుంది, మిగతా 30.58 శాతం మందికి 6 నెలల కంటే తక్కువగానే జీవనోపాధి కార్యక్రమాలు ఉంటాయి. ఇక్కడి ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత పనులే జీవనోపాధిగా కలిగి ఉంటారు.

### ప్రారంభం

1989 మే 30వ తారీఖున, జషీపూర్ మిషన్ ఫీల్డు దైవపరిచర్యకై తెరవబడింది. శ్రీ గిడియోన్ అశోక్ కుమార్, శ్రీ హరమోహన్ ప్రభుదాస్ నాయక్, శ్రీ బిమల్ కుమార్ జెన గార్ల వారి కుటుంబాలు ఇక్కడ మొట్టమొదటి మిషనరీలుగా ప్రభువు పరిచర్య చేశారు. శ్రీ సమరేంద్ర సింగ్ గారి పరిచర్యా సమయంలో, చౌరాదిహ్ గ్రామంలో సువార్త ప్రకటించబడింది.

2005వ సంవత్సరంలో చౌరాదిహ్ గ్రామస్థుడైన శ్రీ పండు తైసం నాయక్ గారు తన తండ్రి గారి స్వస్థతకై వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. అంతుచిక్కని వ్యాధితో అప్పటికే ఆయన తన బిడ్డను కోల్పోయి ఉన్నారు. పండు నాయక్ గారు తన తండ్రి గారిని తమకు ఎంతో దూరంలో ఉన్న ఆశ్రమానికి సైతం తీసుకెళ్లారు. అక్కడ వారు ఒక బాబాను కలుసుకుని, ఆయన సలహా మేరకు ధ్యానం చేయడం ప్రారంభించారు. అయితే, వారి తండ్రి గారి ఆరోగ్యం మరింతగా క్షీణించసాగింది.

ఈ పరిస్థితుల్లో దుల్కి బేడా గ్రామంలో నివసించే పండు నాయక్ గారి బంధువైన మొంతే హెంబ్రోమ్ గారు యేసుక్రీస్తును అంగీకరించి ప్రశాంతమైన జీవితం జీవిస్తూ ఉన్నారు. ఆయన శిల్లియా సంఘ సభ్యుడు. ఆయన పండు నాయక్ గారిని యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచవలసిందిగా కోరారు. ఆయన అభ్యర్థన మేరకు పండు నాయక్



పండు నాయక్

గారు యేసుక్రీస్తు నందు విశ్వాసముంచారు. విశ్వాసం, ప్రార్థనల ద్వారా వారి తండ్రి గారికి స్వస్థత చేకూరింది. ఆ తర్వాత పండు నాయక్ గారు తన కుటుంమంతటితో కలిసి బాప్తిస్మాలు తీసుకున్నారు. ఆ విధంగా 2009 ఆగస్టు 5వ తాలీఖున మొట్టమొదటిసారిగా 10 మంది బాప్తిస్మాలు తీసుకున్నారు.

బాప్తిస్మాల అనంతరం పండు నాయక్ గారి ఇంటి వద్దనే ఆరాధన ప్రారంభించబడింది. ఆ మొట్టమొదటి ఆరాధనను సుభాష్ కుంతియా గారు మరియు బృందావన్ హెంబ్రోమ్ గార్లు నడిపించగా, దానికి 15 మంది హాజరయ్యారు. 3 వారాల అనంతరం పండు నాయక్ గారి ఇల్లు ఇరుకుగా మారడంతో, ఆరాధనను సూనారాం గగారాయ్ గారి ఇంటి వద్దకు మార్చడం జరిగింది.

## సంఘ ఎదుగుదల

పండు నాయక్ గారు, వారి కుటుంబ సభ్యులు తమ బంధుమిత్రులందరికీ సువార్త ప్రకటించడం ప్రారంభించారు. 2005 సెప్టెంబర్ 9 న శ్రీ మాలిక గగారాయ్ గారి కుటుంబంలోని 7గురు క్రీస్తును అంగీకరించి బాప్తిస్మాలు తీసుకున్నారు. మందిర స్థలదాతయైన మచ్చువా జామోదర్ గారి కుటుంబ సభ్యులు కూడా యేసుక్రీస్తు ని అంగీకరించి, పిల్లల్ని ఆశీర్వాదాలుగా పొందారు.

2006 నాటికి చౌరాదిహ్ సంఘానికి 23 మంది సభ్యులు జత చేయబడ్డారు, వారిలో ఎక్కువ శాతం మంది పండు నాయక్ గారి బంధువులే. సంఘ సభ్యుల సంఖ్య పెరుగుతూ ఉండగా ఆరాధనకు మరింత పెద్ద స్థలం అవసరత ఏర్పడింది. దానితో ఆరాధనను బైగో గగాగగారాయ్ గారి ఇంటి వద్దకు మార్చడం జరిగింది. రెండు సంవత్సరాల తర్వాత ఆరాధనను మచ్చువా జామోదర్ గారి ఇంటి వద్దకు మార్చబడింది. 2009 నుండి 2012 వరకు, అంటే చర్చి నిర్మాణం జరిగే వరకూ అక్కడే ఆరాధనలు నిర్వహించబడ్డాయి.

## చర్చి స్థలం, నిర్మాణం

చౌర్‌దిహ్ చర్చి స్థలాన్ని మచ్చువ జాముదర్ గారు దేవునికి విరాళంగా సమర్పించారు. యేసుక్రీస్తును అంగీకరించకముందు ఆయనకు పుట్టిన బిడ్డలందరూ పుట్టిన వెంటనే మరణించేవారు. చివరికి అనేకుల ప్రార్థనల ద్వారా ఒక బిడ్డ బ్రతికింది. దానితో ఆయన కుటుంబమంతా యేసుక్రీస్తు అంగీకరించింది. ప్రభువు కోసం ఏదో ఒకటి చేయాలనే తలంపుతో ఆయన చర్చి నిర్మాణం కోసం తన స్థలాన్ని దేవునికి సమర్పించుకున్నారు. చౌర్‌దిహ్ సంఘం శంకుస్థాపన కూడిక 2012 సెప్టెంబర్ 22వ తాలీఖున జరిగింది. చర్చి శంకుస్థాపన జరుగుతున్నప్పుడే ఊరి గ్రామస్థులు దానిని వ్యతిరేకించారు. ఫీల్డు మిషనరీ శ్రీ వినోద్ కుమార్ గారు తమ గ్రామస్థుడు కాదని అంటూ గ్రామ ప్రవేశాన్ని నిషేధించారు. అయితే, కాలం గడిచేకొద్దీ వారి నుండి వ్యతిరేకత తగ్గిపోయింది. ఈ చర్చి నిర్మాణం కోసం విశ్వాసులే ఎంతో సహాయ సహకారాలు అందించారు. వారు కేవలం 50 శాతం కూలీ తీసుకుని చర్చి నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ చర్చి పేరు- ఆశ మసీహ్ మండలి. 2013 నవంబర్ 10 వ తాలీఖున ఈ చర్చి దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. ఉత్కళ్ ప్రాదేశిక కార్యదర్శి- రెవ. ఆల్బిన్ కిస్పాన్ సింగ్ గారు మందిరాన్ని దైవమహిమార్థం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి మన మిషనరీలైన హరమోహన్ గారు, వినోద్ కుమార్ గారూ కూడా విచ్చేశారు. వీరితోపాటు స్థానిక సువార్తికులైన -ఫగు, మదన్, జెబన్,రశిక తో పాటు అనేకమంది విశ్వాసులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చౌర్‌దిహ్ మొట్టమొదటి విశ్వాసి, పండు నాయక్ గారు తన సాక్ష్యాన్ని పంచుకుని గ్రామస్తులందరికీ సువార్త ప్రకటించారు.

## అద్భుతాలు

1. 2006 జనవరి 25 తాలీఖున చౌర్‌దిహ్ గ్రామస్థుడైన

శ్రీ మచ్చువా జముడా, వారి కుటుంబ సభ్యులు 5 గురు బాప్తిస్మాలు తీసుకున్నారు. వారి కుమార్తె రాయమణి జముడా, మానసికరుగ్మతతో బాధపడుతూ ఉండేది. ఆమె కుటుంబ సభ్యులు ఆమెను రౌడీయాలో ఉన్న మాంత్రికుని వద్దకు తీసుకువెళ్లి వివిధ రకాలైన అర్పణలు సమర్పించినా, ఆమెకు స్వస్థత చేకూరలేదు. ఆ తర్వాత వారు తమ ఇంటి వద్దే ఉపవాస ప్రార్థన నిర్వహించగా, విశ్వాసుల ప్రార్థన విన్న దేవుడు ఆమెను పూర్తిగా స్వస్థపరిచారు. అక్కడే ఆమె చప్పట్లు కొడుతూ, కీర్తనలు పాడుతూ దేవుని స్తుతించింది.

2. మొతాయా టైసం అనే వ్యక్తికి బ్రెయిన్ మలేరియా వ్యాధి సోకింది. దానితో అతను ఎంతో బలహీనమైపోయి విపత్కర పరిస్థితిలోకి వెళ్లిపోయాడు. చికిత్సకై, కుటుంబ సభ్యులు అతన్ని రాయ్‌రంగపూర్ ఆసుపత్రికి తీసుకువెళ్లినా పరిస్థితి చక్కబడలేదు. కొంతమంది అతన్ని మాంత్రికులు వద్దకు తీసుకువెళ్లి పూజలు చేయించమని చెప్పారు. అయితే విశ్వాసులు ఐక్యతతో అతని కొరకు ప్రార్థించగా దేవుడు అతన్ని పూర్తిగా స్వస్థపరిచాడు.

## సంఘ కార్యక్రమాలు, ఇతర వివరాలు



సబోన్ గగరాయ్

చౌర్‌దిహ్‌లో పరిచర్య చేసిన మిషనరీలు: సమరేంద్ర సింగ్ గారు, అశోక్ నాయక్ గారు, వినోద్ కుమార్ గారు, గణేష్ గారు, పవన్ గారు, హరమోహన్ ప్రభుదాస్ నాయక్ గార్లు. ఇక్కడ క్రమం తప్పకుండా సండే స్కూలు నిర్వహించబడుతూ ఉంటుంది. దీనికి 10 మంది పిల్లలు హాజరౌతారు. సండే స్కూల్ టీచర్లుగా- పండు టైసం నాయక్ గారు, నవు టైసం గార్లు వ్యవహరిస్తారు. ఈ సంఘానికి నెలకు సుమారుగా 500 రూపాయలు కానుకలుగా వస్తాయి. ఇందులో ప్రథమ పంటల కానుకలు, సంఘ కానుకలు, కృతజ్ఞతా కానుకలు, దశమభాగ కానుకలు, చందాలు, బియ్యం కూడా కానుకలుగా ఇవ్వబడతాయి. సంఘ పెద్ద సబోన్ గగరాయ్ గారు మరియు ఇతర విశ్వాసులు ఔట్రీచ్ పరిచర్యకు వెళ్తారు. కొంతమంది విశ్వాసుల బంధుమిత్రుల ఇళ్ళ వద్ద సువార్త ప్రకటిస్తారు. ఈవిధంగా ఇక్కడి సమాజాలలో సువార్త ప్రకటించబడుతోంది. ఈ సంఘంలో ప్రతి 3 నెలలకు ఒకసారి బల్లారాధన నిర్వహించబడుతూ ఉంటుంది. ఇందులో 20 నుండి 25 మంది సభ్యులు పాల్గొంటారు. ప్రతి ఆదివార ఆరాధనకు 20 నుండి 30 మంది హాజరవుతూ ఉంటారు. మొత్తం 12 కుటుంబాలకు చెందిన 57 మంది ఈ సంఘ సభ్యులుగా ఉన్నారు. అయితే, ఒక కుటుంబం వారు మద్యపాన బానిసత్వం కారణంగా విశ్వాసం నుండి జారిపోయారు.

చౌర్‌దిహ్ సంఘం వారు, విశ్వాసుల్ని బలపరచడానికి- రాత్రి కూడికలు, ఫిల్మ్ ప్రదర్శన, విబిఎస్,విశ్వాసుల శిక్షణా కార్యక్రమాలు, రక్షణ శిబిరాలు, విశ్వాసుల శిబిరాలు, క్రిస్మస్ కార్యక్రమం మరియు వృద్ధుల అక్షరాస్యతా శిబిరాలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ప్రార్థనాంశాలు

- సంఘానికి హాజరయ్యే విశ్వాసులందరూ క్రీస్తులో వేరుపారుటకు.
- వివిధ రకాల బలహీనతల కారణంగా విశ్వాసం నుండి జారిపోతున్న విశ్వాసుల కొరకు
- సంఘం తరఫున నిర్వహించబడుతున్న కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండునట్లు, అవి ప్రజలందరికీ ఆశీర్వాద కరమవుటకు
- గ్రామంలో ఉన్న ప్రజలందరూ పాపక్షమాపణ పొంది, క్రీస్తును అంగీకరించి సంఘంలో చేరుటకు.
- దైవ వాక్యాన్ని చదివే నిమిత్తం గ్రామస్థులందరూ అక్షరాస్యులు అవుటకు.

1
ఆగస్ట్
శుక్రవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి మధుర శాంతి రమ్యరాజు, జి. మంజ్యా నాయక్, బి. రాజా, శ్రీమతి ఫ్లోరెన్స్ డొజోసా, శ్రీమతి జెబరాణి ఎబి నేజర్ శ్యాం, కృపా రక్షణ బర్రె

# జమ్మూ

## ఆర్ ఎస్ పురా

### లుంజలల్ సాంగ్థాట్ & మేరీ నెంగ్నీకిం

5 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. బానోటి మరియు చౌకి గ్రామాలలో నిర్వహించిన విబిఎస్ ద్వారా చాలా మంది పిల్లలు ఆశీర్వదించబడ్డారు మరియు వారిలో 10 మంది దేవుని మరియు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వకంగా విధేయత చూపుటకు సిద్ధపడ్డారు. 2 అన్వేషకుల శిబిరాలు నిర్వహించగా 40 మంది హాజరయ్యారు. చౌకి గ్రామానికి చెందిన దీపక్ అనే విశ్వాసికి సువార్త ప్రకటనకు శిక్షణ ఇవ్వబడింది, తద్వారా అతను తన బంధువులకు సువార్తను చురుకుగా పంచుకుంటున్నాడు. మూత్రపిండాల వైఫల్యంతో బాధపడుతున్న అక్రచక్ చెందిన పూజ దేవుని కృపతో నెమ్మదిగా కోలుకుంటున్నది.

ఇటీవలే బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న పూజ, పింకి మరియు పూల్ భాయ్ ప్రభువులో స్థిరంగా ఎదుగుతూ తమ జీవితాలను గడుపునట్లు. మన చర్చి పెద్దలు – పురచంద్, క్రిషన్‌లాల్ జగదీష్ మరియు రజిక కుటుంబాలు పశ్చాత్తాపంతో ప్రభువు వద్దకు తిరిగి రావాలని. చర్చి నిర్మాణానికి కులియన్ గ్రామంలో తగిన భూమిని సేకరించడం కోసం మరియు నిర్మాణానికి విశ్వాసుల సహకారం కొరకు. మన మిషనరీ భార్య మేరిని సురక్షిత ప్రసవం కొరకు.

## నరోత్

### సియాన్లుంతంగ్ జౌ & టి లింగ్నీహెూయి

5 చోట్ల జరిగిన విబిఎస్‌ల ద్వారా 151 మంది కొత్త పిల్లలు క్రీస్తు గురించి నేర్చుకున్నారు. 5 గ్రామాల్లోని దాదాపు 850 మందికి సువార్త ప్రకటించబడింది. క్రొత్త నిబంధనను అనేకులకు అందించడానికి దేవుడు సహాయం చేశాడు. జిల్లు మరియు జోని కుటుంబాలు బైబిల్ చదవడానికి మరియు క్రీస్తు శిష్యులుగా మారడానికి తమ ఆసక్తిని వ్యక్తం చేశాయి. సువార్త ప్రకటించడానికి పొరుగు గ్రామానికి ప్రయాణిస్తున్నప్పుడు స్థానిక సువార్తికురాలు భీమ్లా దేవి వర్షాల వల్ల నది ప్రవాహం నుండి రక్షించబడింది.

నూతన విశ్వాసి జిల్లు అనారోగ్యం నుండి స్వస్థత కొరకు. ఉద్యోగం మరియు వివాహం కోసం ఎదురుచూస్తున్న సనమ్, కుజల్, రంజా, సకిల్, తన్ను కొరకు. పాదంలో పుండు కారణంగా చాలా కాలంగా నడవలేని స్థితిలో ఉన్న సకిల్ స్వస్థత కొరకు మరియు దాని ద్వారా అతని కుటుంబ సభ్యుల రక్షణ కొరకు. కథువా జిల్లాలో నివసిస్తున్న పెద్దదైన మహేశా జాతి సమూహంలో సువార్త వ్యాప్తి చెందడానికి మరియు వారు క్రీస్తును అంగీకరించడానికి.

2
ఆగస్ట్
శనివారం

*పుట్టిన రోజు*

పి. తవంగ్ ఖాన్ కప్,
శ్రీమతి కుమరె భారతి భరుడె ప్రతాప్

## రాంఘర్

### జాన్ ఎజుంగ్ & లిబెని జామి

అఫ్తాల్ మరియు రాజ్‌పురా గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు అనేకులు సానుకూలంగా ప్రతిస్పందించారు. సోల్ విన్నర్స్ సమావేశాలు మరియు చిన్న ప్రార్థన సమూహాల ను నిర్వహించడానికి శిక్షణలో పాల్గొన్న అనేక మంది మహిళలను బట్టి. రాంగఢ్‌లో ఒక చిన్న ప్రార్థన సమూహం ప్రారంభించబడింది. కొత్తగా జరిగిన విబిఎస్‌కు 54 మంది కొత్త పిల్లలు పాల్గొని దేవుని వాక్యాన్ని నేర్చుకున్నారు. విబిఎస్ నిర్వహించడానికి సహాయం చేసిన ఐదుగురు మహిళలను బట్టి. విద్యుత్ షాక్‌కు గురైనప్పుడు ప్రాణాలతో రక్షించబడిన సంజయ్‌ను బట్టి. 9 ప్రదేశాలలో జరిగిన రాత్రి సమావేశాలలో సువార్తను విన్న వ్యక్తులను బట్టి.

రాండవ కాలనీకి చెందిన నాన్సీ తన విశ్వాసం నుండి వెనక్కి తగ్గడమే కాకుండా ఇతర విశ్వాసులను కూడా భ్రమపెట్టి విగ్రహారాధన వైపు మళ్ళిస్తున్నందున ప్రభువు ఆమెలో మార్పును తెచ్చునట్లు. రాంఘర్ మరియు శివాజీ నగర్‌లలో ప్లాన్ చేయబడిన పిల్లల తరగతులు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని. వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడిన కోశి గ్రామంలో ఆరాధన సేవను తిరిగి ప్రారంభించునట్లు. పరిచర్యను వ్యతిరేకిస్తున్న వారి మారుమనస్సు.

# హిమాచల్

## రాంపూర్

### డౌజాపావో గైట్ & ఫ్లోరెన్స్

బట్టలతో నిండియున్న పెట్టెలోకి పాము ప్రవేశించిన సంగతి తెలియక కొన్ని బట్టలు తీయడానికి పెట్టెలోకి చేయి పెట్టిన గంగారం పాము కాటు వేయకుండా అద్భుతంగా రక్షించబడ్డాడు. చిన్న ప్రార్థనా విభాగ నాయకుల శిక్షణ మంచిగా నిర్వహించబడింది. ప్రార్థన ద్వారా సాక్షి కడుపు క్యాన్సర్ నుండి స్వస్థత పొందింది. ఆరాధనకు హాజరవుతున్న కొద్దిమంది కొత్త పరిచయస్తుల ను బట్టి. కొన్ని గ్రామాల్లో సువార్త సమావేశాలు నిర్వహించబడ్డాయి.

రీనా కోర్టు కేసులో సానుకూల తీర్పు రావాలని. విద్యా సాగర్ చర్మ అలెర్జీ మరియు మెదడులోని నరాల సమస్య నుండి స్వస్థత పొందాలని. మన స్థానిక సువార్తికుడు కుంభదాస్ కుమార్తె మంజు ఆమె ఎదుర్కొంటున్న అనారోగ్యం నుండి స్వస్థత పొందాలని. విశ్వాసులందరూ ఆదివారం ఆరాధనకు మరియు ప్రార్థన సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని.

**3**
**ఆగస్ట్**
ఆదివారం

## కర్నోస్గ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

5 సంవత్సరాలుగా కంటి సమస్యతో బాధపడుతున్న సునీత ప్రార్థన ద్వారా స్వస్థత పొందునట్లు. ప్రమాదానికి గురై ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్న పాపు అద్భుతంగా స్వస్థత పొందాడు. కుటుంబ సమస్య కారణంగా ఇంటిని విడిచిపెట్టిన కుసుంబ భర్త పశ్చాత్తాపపడి ఇంటికి తిరిగి వచ్చాడు. ప్రభువును సేవించడానికి కట్టుబడి సేవ చేస్తున్న సంజయ్-సునీత్ కుటుంబాన్ని బట్టి.

పాపు-సాంబదేవి కుటుంబం అప్పుల బాధ నుండి విముక్తి పొంది ప్రశాంతంగా జీవించునట్లు. మిషనరీలు, చిన్న సెల్ నాయకులు మరియు చర్చి పెద్దలకు ప్రణాళిక చేయబడిన అన్ని శిక్షణలు ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడునట్లు.

# పంజాబ్

## బటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుతబతి పానీ

జరిగిన పిల్లల సమావేశానికి హాజరైన 45 మంది పిల్లలను బట్టి. మిషనరీలుగా పరిచర్య చేయడానికి సిద్ధపడుతున్న సీమా కౌర్ మరియు పాలీజీత్ కౌర్‌ను బట్టి. జస్ప్రీత్ కౌర్ కడుపులోని తిత్తి నుండి మరియు మంజీత్ కౌర్ కాలేయ సమస్య నుండి స్వస్థత కొరకు. టిపి సింగ్ కుటుంబంలో సమస్య ప్రార్థన ద్వారా పరిష్కరించబడింది మరియు ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నారు.

కోనియానా, సప్కే మరియు తెల్వానీ ప్రాంతాలలో పరిచర్య వృద్ధి చెందడానికి. భారంతో పరిచర్యలో సహాయం చేయడానికి దేవుడు నిబద్ధత గల వ్యక్తులను పంపునట్లు. పరిచర్యలో స్వచ్ఛందంగా సహాయం చేస్తున్న ఆర్తి, సుస్మిత మరియు సత్కర్‌ల ను దేవుడు ఆశీర్వదించాలని. పూజ దురాత్మబారి నుండి విడిపింపబడునట్లు. మౌని, కుల్దీర్ మరియు రతిర్ మద్యపాన వ్యసనం నుండి విడిపించాలని. కొత్త ఆరాధనా సమూహాన్ని ప్రారంభించడంలో మిషనరీలు తీసుకున్న ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించి ఫలవంతం చేయాలని.

## అందించే దేవుడు

నివల్లి మిషన్ ఫీల్డ్‌లో నివసిస్తున్న విశ్వాసియైన ప్రకాష్ తన అన్నయ్యను గుజరాత్‌లోని బరోడాలోని ఒక ఆసుపత్రిలో చేర్పించాడు. 15 రోజుల చికిత్స తర్వాత అతని దగ్గర ఉన్న డబ్బు అంతా అయిపోయింది. డాక్టర్ మరో మూడు రోజులు చికిత్స చేయాలని సల హా ఇచ్చాడు, కానీ అతని దగ్గర రూ.10 మాత్రమే మిగిలి ఉంది మరియు సహాయం చేయడానికి సమీపంలో ఎవరూ లేరు. విరిగిన హృదయంతో, అతను మంచం పక్కన మోకరిల్లి ప్రార్థించాడు. మరుసటి రోజు తెల్లవారుజామున ఒక వ్యక్తి అతని వద్దకు వచ్చి, రూ.1600 ఇచ్చి, "ఇది నీకు ఇవ్వడానికి నేను ప్రేరణ పొందాను" అని అన్నాడు. ప్రకాష్ తాను ఎవరో అడగకముందే, ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. ఈ అద్భుతమైన ఏర్పాటు కోసం ప్రకాష్ దేవుణ్ణి మహిమపరిచాడు. హల్లెలూయా!

4
ఆగస్ట్
సోమవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి మంగ్రెయరకరప్పై బెంమెన్,
శ్రీమతి సువిల జ్ఞానప్పు డానియేల్

## అహ్మద్ఘర్ మండి

### కృపా రక్షణ & షకేనా ఎస్

2 కొత్త గ్రామాలలో సువార్త విన్న 250 మంది వ్యక్తులను బట్టి. చన్నా గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌లో 80 మంది పిల్లలు పాల్గొన్నారు, వారిలో 60 మంది అవిశ్వాసులు. రోహిరా గ్రామంలో మొదటిసారి నిర్వహించిన విబిఎస్‌కి దాదాపు 120 మంది పిల్లలు హాజరయ్యారు. కిరణా మరియు సరబ్‌జిత్ కౌర్ సాతాను బంధకాల నుండి విముక్తి పొందారు. 20 రోజులుగా విరేచనాలు మరియు వాంతులతో బాధపడుతున్న సరబ్‌జిత్, ఒక విశ్వాసి ఆమె కొరకు ప్రార్థించినప్పుడు అద్భుతమైన స్వస్థతను పొందుకుంది.

రాజ్‌కోట్, మేథాబ్‌గ్రా, ధలేర్ మరియు మినీ చప్పర్‌లలో జరిగిన విబిఎస్‌కు హాజరైన పిల్లలు మన ప్రభువైన యేసుక్రీస్తు విశ్వాసం మరియు జ్ఞానంలో ఎదగాలని. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న కొత్తగా పరిచయమైన షీమా స్వస్థత పొందడానికి. సిమ్రాన్ ఇంట్లో దైవిక శాంతి నెలకొనాలని, తద్వారా వారి కుటుంబ సమస్యలన్నీ పరిష్కరించబడాలని. జీనా మరియు ఆమె ముగ్గురు పిల్లలు క్రీస్తును వారి వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించునట్లు.

# హర్యానా

## జీవన్ నగర్

### అలియాకిం జెనా & దీపికా రేఖ

సిర్సాకు చెందిన సుఖ్ దేవ్ కి 72% కిడ్నీ పనిచేయకపోవడం వల్ల అతను ఐసియులో చేరాడు, బ్రతికే ఆశ లేని పరిస్థితుల్లో విశ్వాసులు విశ్వాసంతో అతని కొరకు తీవ్రంగా ప్రార్థించడంతో స్వస్థత పొంది హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయ్యాడు. రమేష్ కుమార్ మరియు ముమ్రాజ్ కుటుంబాలు ఆరాధన సేవలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. 2 చోట్ల సత్సంగ్‌లు, 5 చోట్ల ఫాలోఅప్ మీట్‌లు మరియు పిల్లల తరగతులు ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడ్డాయి.

ఈ ఫీల్డ్‌లో పనిచేస్తున్న మిషనరీల మంచి ఆరోగ్యం కోసం. రాబోయే ఫీల్డ్ పరిచర్య, రాత్రి సమావేశాలు మరియు ప్రార్థన గదులను దేవుడు ఆశీర్వదించి దానిని ఫలవంతం చేయునట్లు. ఆరాధన సేవలలో ఉత్సాహంగా పాల్గొనే వారందరూ ధైర్యంగా తమ విశ్వాసాన్ని ప్రకటించడానికి. మహిళలకు, చర్చి పెద్దలకు నిర్వహించే శిక్షణల ద్వారా శిక్షణ పొందినవారు పరిచర్యలో మరింత చొరవ తీసుకునేటట్లు.

**5**
**ఆగస్ట్**
మంగళవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి జోత్స్న, దేవి ప్రశాంత్,
శ్రీమతి మెప్షం కల్పన వల్వి నేతాజి

## కలన్వాలి

### విజయ కుమార్ ఆర్ & జెబల ఎస్

ఓఢాన్, కలన్వాలి, తాడురోడ్ నుండి వచ్చిన పిల్లల మరియు పెద్దల కోసం నిర్వహించిన బైబిల్ స్టడీస్‌లో అందరు ఆసక్తిగా పాల్గొని లేఖనాలను ఆసక్తిగా అధ్యయనం చేశారు. పిప్లి గ్రామానికి చెందిన సందీప్ కుమారుడు రెండేళ్ల బాలుడు సోయా గింజను మింగినప్పుడు ఊపిరాడని పరిస్థితుల్లో ప్రభువు అతని ప్రాణాలను కాపాడాడు. 9 గ్రామాల్లో రాత్రి సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించబడ్డాయి.

అసిర్, సకేరియన్ మరియు ఝులానా గ్రామాల్లో ప్రారంభించబడిన పిల్లల తరగతులు క్రమంగా మరియు ఫలవంతంగా జరుగునట్లు మరియు పిల్లలు ప్రభువులో పరిణతి చెందడానికి సహాయుపడునట్లు. ఎయిడ్స్ బారిన పడి మాదకద్రవ్యాల బానిసైన జశ్వీర్ స్వస్థత పొందునట్లు.

## రాజస్థాన్

## శ్రీ గంగానగర్

### బినోట్ సోంప్రమరీ & మిరిలా సోంప్రమరీ

చర్చికి హాజరు కావడం ప్రారంభించిన 2 కొత్త కుటుంబాలను బట్టి. కొత్తగా ఆదివారం ఆరాధన కూడిక ప్రారంభించబడింది. సందీప్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. మీరా భాయ్ మోకాళ్ల పగులు నుండి కోలుకుంటున్నారు. రాజస్థాన్‌లో వారి ప్రస్తుతం ఉన్న ప్రదేశం చాలా కొత్తది అయినప్పటికీ, ఎఫ్ఎంపిబిలో మిషనరీలగా 25 సంవత్సరాలు పూర్తి చేయడానికి ప్రభువు మిషనరీలకు సహాయం చేశాడు.

హింస మరియు వ్యతిరేకతల మధ్య సువార్త ప్రకటనకు ద్వారాలు తెరువబడునట్లు. కొన్ని సంఘాలు పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గరగా ఉండటం వలన భద్రతా సమస్యలు తలెత్తుతున్నందున పరిష్కారం కొరకు. కొత్తగా ఏర్పడిన సంఘం సంఖ్యలో మరియు విశ్వాసంలో పెరగడానికి. ప్రస్తుత ఫీల్డ్‌లో భాష మరియు సంస్కృతికి అనుగుణంగా మిషనరీలు సిద్ధపాటు కొరకు. మన మిషనరీ బినోట్ తాను అనుభవించిన బ్రెయిన్ స్ట్రోక్ నుండి త్వరగా కోలుకునేటట్లు.

## దయచేసి ప్రార్థించండి ...

దోమ్డా గ్రామానికి చెందిన నమ్విపత్రా (40 సంవత్సరాలు) గతంలో మంత్రవిద్య ఆచరించేది మరియు దాని ద్వారా తన కుటుంబానికి మంచి ఆదాయం సంపాదించింది. ఒకరోజు, ఆమె యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి, తన మంత్రవిద్య వృత్తిని పూర్తిగా వదులుకుంది. ఆమె తన కొత్త విశ్వాసంలో పెరుగుతున్నప్పుడు మరియు ప్రభువుకు సాక్ష్యమిచ్చేటప్పుడు దయచేసి మీ ప్రార్థనలలో ఆమెను జ్ఞాపకముంచుకోండి.

6
ఆగస్ట్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
శ్రీమతి సధారాణి భాయ్‌రవి

## ఖేర్వాడ

### కెనోజ్ స్టాన్లీ & వంగల్పాడి చాందిని, దేబాషిస్ హెంబ్రామ్ & షెఫాలీ హన్స్‌డా

మమతా బెన్ మరియు లీనా బెన్‌కు సురక్షితమైన ప్రసవం జరిగినందుకు. కరీనా బలేజా విషం తాగినప్పుడు దేవుడు ఆమెను రక్షించాడు. అశోక్ జోథియా దురాత్మబారి నుండి విముక్తి పొందాడు. మన స్థానిక సువార్తికుడి కుమారుడు గణేష్ భాయ్ వివాహం మంచిగా జరిగింది. మోతీ బెన్ తేలు కాటుకు గురైనప్పుడు ప్రభువు ఆమెను రక్షించారు. లీనాభాయ్ గర్భాశయంలోని తిత్తి నుండి స్వస్థత పొందింది.

మా స్థానిక సువార్తికుడి కుమార్తె శిల్పా కిడ్నీలో రాళ్ల నుండి ఆపరేషన్ లేకుండానే స్వస్థత పొందాలని. గత 5 సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న మా స్థానిక సువార్తికుడి భార్య సురత బెన్ కొరకు. మాంషా బెన్‌ను నిరాశ నుండి, సొని బెన్‌ను కడుపులోని తిత్తి నుండి దేవుడు స్వస్థపరచాలని. నానీ బెన్, రమిలా బెన్, కాళి బెన్ మరియు జితేంద్ర భాయ్ దురాత్మబారి నుండి విముక్తి పొందాలని.

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవ్

ప్రార్థన సమావేశానికి హాజరై పరిశుద్ధంగా జీవించడానికి నిర్ణయం తీసుకున్న 26 మందిని బట్టి. 3 వేర్వేరు ప్రదేశాలలో నిర్వహించిన ఆధ్యాత్మిక పునరుజ్జీవన సమావేశం ద్వారా 200 మందికి పైగా ప్రజలు ఆశీర్వదించబడ్డారు. రమేష్, లీల మరియు రాజ్మోల్ దురాత్మబారి నుండి విముక్తి పొందారు. ప్రార్థన ద్వారా ఆర్తి కిడ్నీ సమస్య నుండి మరియు అర్పిత ఫిట్స్ నుండి స్వస్థత పొందారు.

గ్రామ పెద్దల భయంతో ఆదివారం ఆరాధనకు హాజరు కావడానికి వెనుకాడే బెజ్జి మరియు సంగీత కుటుంబాల కోసం. టిబి కారణంగా మరణించిన సుగుణ అంత్యక్రియలను క్రైస్తవ పద్ధతిలో చేయడానికి నిరాకరించిన గ్రామస్తులలో మార్పు కొరకు. సువార్తను వ్యతిరేకించే వారి హృదయంలో మార్పు రావడానికి. ప్రమాదంలో గాయపడి కాలు విరిగిన దేవిలాల్ ప్రభువు చేత స్వస్థత పొందటానికి. బాలసియా తాలూకాలో పరిచర్య వృద్ధి చెందడానికి.

7
ఆగస్ట్
గురువారం

*పుట్టిన రోజు*
ఎస్. మోజెస్ మురళీధరన్,
శ్రీమతి జోత్స్న జయరాణి ఎబినేజర్, ఆర్తి

# ఉత్తరప్రదేశ్

## రానియా

### అనిల్ కుమార్ & కవిత

8 చోట్ల జరిగిన విబిఎస్‌లలో దాదాపు 300 మంది పిల్లలు పాల్గొని క్రీస్తు గురించి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులు కూడా చివరి రోజు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బరాజోర్ చర్చి నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగుతోంది. ఫ్యాక్టరీలో పనిచేస్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో అమిత్ చేయి తెగిపోకుండా దేవుడు అతన్ని రక్షించగా, అతను తన సాక్ష్యాన్ని అందరితో పంచుకున్నాడు.
కాట్రా గ్రామంలో జరిగే సమావేశానికి వస్తున్న కొత్త విశ్వాసుల ప్రార్థనలు దేవునిచే నెరవేర్చబడాలని, వారు ప్రతిరోజూ వారి విశ్వాసంలో అభివృద్ధి చెందాలని. రానియా ప్రాంతంలో వివిధ మతపరమైన బోధనల ద్వారా విశ్వాసులను విభజించే వేర్పాటువాదులు కొత్త ప్రదేశాలకు వెళ్ళకుండునట్లు. ఆరాధించడానికి కొత్తగా వచ్చిన బాబు మరియు అరవింద్ కుటుంబాలు ప్రభువును రక్షకునిగా అంగీకరించునట్లు.

## ఘటంపూర్

### జంఖోలున్ తౌతంగ్ & గై థియాంచింగ్

వ్యతిరేకత కారణంగా ఆరాధనకు రావడానికి భయపడిన విశ్వాసులు ఇప్పుడు రావడం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో గుమిగూడకుండా ఇంటింటికీ వెళ్లి ప్రార్థన చేయుడానికి మరియు సువార్తను ప్రకటించడానికి దేవుడు మాకు అవకాశం కల్పించాడు. రాజీవ్ కుమార్ కుటుంబం చాలా కాలంగా ఉన్న భూ వివాదం నుండి విముక్తి పొందింది. పాల్కికి సమాజ ప్రజలు సువార్తను స్వాగతించడం ప్రారంభించారు.
విశ్వాసులలో ఉన్న భయాలు తొలగిపోవాలని. సోను, రేఖ మరియు సుమిత్ విశ్వాసంలో బలంగా ఎదగాలని, వారు దురాత్మల ప్రభావం విముక్తి పొందాలని. రవికుమార్, అరవింద్, రామశక్తి, ఆర్తి మరియు సునీత కుటుంబ సమస్యలు పరిష్కరించబడాలని మరియు వారు శాంతియుతంగా జీవించాలని. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన మన విశ్వాసుల పిల్లలు విశ్వాసం నుండి దూరం కాకుండా ఉండాలని.

8
ఆగస్ట్
శుక్రవారం

*పుట్టిన రోజు*

ఆంధ్రూస్ జవహర్, శ్రీమతి హెప్సిబా ఆంధ్రూస్,
శ్రీమతి మహ షీలాబెన్ పడ్వి సోమాలియ

## భర్త్వాన

### రాజన్ & జెబ మలర్

రాత్రి సమావేశాలు 4 చోట్ల జరిగాయి, ఫాలోఅప్ పరిచర్య 32 గ్రామాలలో జరిగాయి. 2 గ్రామాలలో సువార్త పంచుకోబడింది. వ్యతిరేకత కారణంగా మామన్ గ్రామంలో ఆరాధన సేవ నిలిపివేయబడింది. కానీ మా ప్రార్థనలకు సమాధానంగా దేవుడు సేవను తిరిగి ప్రారంభించి వారానికి రెండుసార్లు నిర్వహించుకునేలా మాకు సహాయం చేశాడు. మిలాచ్ చర్చి 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మా చర్చి పెద్ద, ఔట్రీచ్ పరిచర్యలో ఉత్సాహంతో పాల్గొనే అవినిష్‌కు ప్రభుత్వం ఒక ఇంటిని మంజూరు చేసింది మరియు అనేక సంవత్సరాలుగా నిలిచిపోయిన డబ్బును విడుదల చేసింది.

మెగ్నా చర్చిపై మరియు మా స్థానిక సువార్తికుడు శ్యాంసుందర్‌పై ఉన్న కోర్టు కేసు త్వరగా సానుకూల తీర్పుతో ముగియాలని. ఒకే నెలలో తన తండ్రి మరియు తాతను కోల్పోయిన సచిన్‌ను దేవుడు ఓదార్చాలని. సుమన్, సవీత మరియు కంప్యూటర్‌లకు దేవుడు సురక్షితమైన ప్రసవాన్ని ప్రసాదించాలని. మనీషా, మధు, మమత మరియు ప్రియాంకకు సంతానం కొరకు. గత 2 సంవత్సరాలుగా నయం కాని తొడలో పుండుతో బాధపడుతున్న సోనిని దేవుడు స్వస్థపరచాలని. మూత్రపిండాల్లో రాళ్లు మరియు గర్భాశయంలో వాపు నుండి లక్ష్మిని, పిత్తాశయ రాళ్ల నుండి శారదను మరియు గర్భాశయంలో వాపు నుండి లాలిని దేవుడు స్వస్థపరచునట్లు.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిషన్స్

### ఎన్ రాజదురై & ప్రేమ

10 మంది కొత్త మిషనరీలు తమ శిక్షణను పూర్తి చేసి మిషన్ ఫీల్డ్‌లో నియమించబడటానికి ప్రభువు సహాయం చేసాడు. శిక్షణ పూర్తి చేసుకున్న కాజల్ మరియు విజిత వివాహం చేసుకున్నారు మరియు కర్ణాటకలోని వారి మిషన్ ఫీల్డ్‌లలో తమ భర్తలతో కలిసి పరిచర్య చేయడం ప్రారంభించారు. మోహిత్ మరియు పంకజ్ స్వచ్ఛందంగా పనులలో సహాయం చేయడానికి శిక్షణ కేంద్రంలో చేరారు. మిషనరీలు జైలులో ఉన్న మన విశ్వాసులను కలిసి వారిని ప్రోత్సహించగలిగారు. కొత్తగా జాయిన్‌యైన మిషనరీలను బట్టి.

జైలులో ఉండి బంధువుల నుండి సమస్యలను ఎదుర్కొంటున్న విశ్వాసుల కోసం. దేవుడు మన ఇళ్లలోని పిల్లలను భవిష్యత్ చర్చిలకు స్తంభాలుగా తీర్చిదిద్దాలని. శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న 6 గురు తీవ్రమైన వేడి వాతావరణం నుండి రక్షణ కొరకు. మన మిషన్ ఫీల్డ్‌ల నుండి ఇంకా చాలా మంది యవ్వన విశ్వాసులు పూర్తికాల పరిచర్యకు వచ్చునట్లు.

9
ఆగస్ట్
శనివారం

పుట్టిన రోజు
శ్రీమతి జోసెఫిన్ షీబా జీవనందన్

# మధ్యప్రదేశ్

## నివాలి

### హేబెల్ హెంబ్రోమ్ & బసంతి మరాండి

ఒక ప్రార్థన సమావేశంలో 5గురు వ్యక్తులు పవిత్ర జీవితాన్ని గడపడానికి సిద్ధపడ్డారు. మూడు ప్రదేశాలలో జరిగిన విబిఎస్ తరగతుల్లో 150 మంది పిల్లలు పాల్గొని దేవుని ఆశీర్వాదాలను పొందారు. ఒక గ్రామంలో ఇంటింటికి సందర్శనల ద్వారా అనేకులకు సువార్తను ప్రకటించడానికి దేవుడు సహాయం చేశాడు. 14 ప్రదేశాలలో మహిళల ప్రార్థన సమావేశాలు జరిగాయి.

రెండు చోట్ల కొత్త మిషన్ ఫీల్డ్‌లు ప్రారంభించబడ్డాయి. అంకితభావంతో ఉన్న స్థానిక సువార్తికులు ఇక్కడ పనిచేయడానికి ముందుకు రావాలని. చర్చి పెద్దలు ఆదివారం ఆరాధనను క్రమం తప్పకుండా నిర్వహించాలని. విశ్వాసులు పవిత్ర జీవితాలను గడపాలని మరియు వారి బంధువులను మరియు గ్రామస్తులకు సువార్త ప్రకటించడానికి.

## మోరెనా

### హోసియల్ నాయక్ & గీతాంజలి

ఇద్దరు వ్యక్తులు తమ పాత పాపపు జీవితాలను వదులుకుని పవిత్ర జీవితాన్ని జీవించడానికి సిద్ధపడ్డారు. మంచి విద్యార్థి మరియు మంచి విశ్వాసియైన గోలు పరీక్షల సమయంలో చేతులు మరియు కాళ్ళలో కండరాల నొప్పులు కారణంగా చాలా బలహీనంగా ఉన్నప్పుడు దేవుడు అతని ప్రార్థనను విని అతని చేతులకు బలాన్ని తిరిగి ఇచ్చి పరీక్షలు బాగా రాయడానికి అతనికి సహాయం చేశాడు. కవిత మరియు సీమ దేవుని కోసం వారి గ్రామంలో సువార్తను ప్రకటించడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.

ఇటీవల తండ్రి మరణించడంతో, భార్య మూత్రపిండాల వైఫల్యంతో మంచం పట్టడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఉదయవీర్ కు దేవుడు ఆదరించి, బలపరచునట్లు. ఖైరిండా గ్రామంలోని శైలేంద్ర కుటుంబం దుష్టశక్తుల వల్ల తరచుగా వచ్చే అనారోగ్యం మరియు ఇబ్బందులతో విసిగి పోయి ఉండగా ప్రభువు వారిని ప్రోత్సహించి బలపరచునట్లు. మోహర్ సింగ్ మరియు శకుంతల కుటుంబాలు దేవునిచే బలపడాలని.

## వరద మిమ్మల్ని ఏమి చేయలేదు

బోర్పడకు చెందిన అనుసుయ అనే విశ్వాసి మహారాష్ట్రలోని పెయింట్ పొలంలో ఉన్న ఒక గ్రామంలో తన భర్తతో కలిసి బట్టలు ఉతకడానికి సమీపంలోని నదికి వెళ్ళింది. భారీ వర్షాల కారణంగా నది అకస్మాత్తుగా పొంగిపొర్లింది మరియు బలమైన ప్రవాహంలో అనసూయ కొట్టుకుపోయింది. గ్రామస్తులు తీవ్రంగా వెతుకుతుండగా ఆమె భర్త ప్రభువును ప్రార్థించాడు. అద్భుతంగా, ఆమెను ఎటువంటి హాని లేకుండా నది ఒడ్డుకు తీసుకువెళ్లారు మరియు కొద్దిసేపటి తర్వాత ఆమె స్వయంగా లేచింది. కుటుంబం మొత్తం సంతోషించి, దేవుని గొప్ప రక్షణ కోసం ఆయనను స్తుతించారు. ప్రభువు నామం మహిమపరచబడింది!

10
ఆగస్ట్
ఆదివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి సన్మత మనోహర థానె, ఓంప్రకాష్

## గుణ

### సతీష్ టి & షర్మిల ఎ

దీవాన్ బరేలాను తేలు కుట్టి, విపరీతమైన బాధతో ఉన్న పరిస్థితుల్లో విశ్వాసులు అతని కొరకు భారంతో ప్రార్థించగా ప్రభువు అతనిని ఆ బాధ నుండి స్వస్థపరిచారు. మతిస్థిమితం సరిగా లేని సీతారాం బరేలా సువార్త ప్రకటిస్తున్న సమయంలో ఆమె చుట్టూ తిరుగుతూ ఉండగా దేవుడు ఆమెను స్వస్థపరిచాడు. ఒక కొత్త గ్రామంలో సువార్త పంచుకోబడింది. అంజనా భాయ్ మరియు రాధూ భాయ్ దురాత్మబారి నుండి విముక్తి పొందారు. రాత్రిపూట దీపక్ కు అకస్మాత్తుగా శరీర నొప్పి మరియు వాపు వచ్చినప్పుడు ప్రార్థించగా ప్రభువు అతనిని స్వస్థపరిచారు.

ప్రభువును కొత్తగా అంగీకరించినవారి ఆత్మీయ ఎదుగుదల కొరకు. గ్రామాల్లో పరిచర్యను వ్యతిరేకించే మాంత్రికులు పశ్చాత్తాపపడి ప్రభువును అంగీకరించడానికి. రంజనా భాయ్ మరియు రాధా భాయ్ దురాత్మబారి నుండి విముక్తి పొందటానికి. బస్కేడి గ్రామంలో ఆరాధన కూడికను ప్రారంభించడానికి తీసుకున్న ప్రయత్నాలు విజయవంతం కావడానికి. 12 సంవత్సరాల వైవాహిక జీవితంలో బిడ్డ పుట్టలేదని ఆమెను విడిచిపెట్టిన కుడిభాయ్ భర్త ఇంటికి తిరిగి వచ్చునట్లు మరియు ఆ కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడునట్లు. మన మిషనరీ సతీష్ వెన్నుపాము సమస్య నుండి మరియు మూర్ఛవ్యాధితో పోరాడుతున్న అతని భార్య షర్మిలను దేవుడు స్వస్థపరచునట్లు

## దబ్రా

### సతికాంత పరిచ & సాగరిక ప్రధాన్

3 ప్రదేశాలలో నిర్వహించిన పిల్లల శిబిరాలలో 5 గురు యవ్వనస్తులు ప్రభువును రక్షకునిగా అంగీకరించడానికి సిద్ధపడగా ప్రభువు వారి మరింత బలపరచునట్లు. విశ్వాసులు మరియు చర్చి పెద్దలు తమ హృదయాలలో గొప్ప భారంతో సువార్త పరిచర్య చేస్తున్నారు. చర్చి పెద్దల శిక్షణ మరియు మహిళల సమావేశం ద్వారా చాలామంది లేఖనాల నుండి నేర్చుకొంటూ ఆశీర్వదించబడుతున్నారు. మా మిషనరీ దేవుని వాక్యాన్ని పంచుకున్న తర్వాత మరియు వారు ఎదుర్కొంటున్న కుటుంబ సమస్యకు సలహా ఇచ్చిన తర్వాత మధన్ మరియు లీనా కుటుంబం శాంతితో నింపబడింది మరియు వారు ఆరాధనకు వస్తున్నారు.

పితార్పర్‌లో త్వరలో ఒక చర్చి నిర్మించబడాలని. పరిచర్యలో సహాయం చేయడానికి దేవుడు నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికుడిని లేవనెత్తాలి. ప్రేమ్‌నగర్‌లో శిక్షణా కేంద్రాన్ని నిర్మించడానికి మున్సిపాలిటీ నుండి అనుమతి కొరకు. సుల్తాన్‌పూర్ చర్చి భూమిని తహసిల్దార్ కార్యాలయం మరియు మున్సిపాలిటీ నుండి రిజిస్టర్ చేసుకోగలగడం కొరకు. ఫిల్మ్ పరిచర్యకు అవసరమైన పరికరాల కోసం. విశ్వాసంలో వెనుకబడినవారు తిరిగి వచ్చునట్లు.

11
ఆగస్ట్
సోమవారం

## ధార్

### సంతు మరాండి & రాఖీ

కొన్ని కొత్త గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య ద్వారా సువార్త ప్రకటించబడింది. విశ్వాసుల కోసం నిర్వహించిన 3 రోజుల ఆధ్యాత్మిక సమావేశాల ద్వారా చాలామంది ఆశీర్వదించబడ్డారు. కాంధ్వని గ్రామంలో నివసించే బిలాలా ప్రజా సమూహం సువార్తను ఆసక్తిగా విన్నారు. చర్చి పెద్దల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమం వారి ఆధ్యాత్మిక జీవితంలో ఎదగడానికి మరియు వారి సంఘాన్ని సరైన మార్గంలో నడిపించడానికి సహాయపడింది.

బిల్కుండ గ్రామానికి చెందిన 30 ఏళ్ల యువకుడు దేవుని వాక్యాన్ని ఎంతో ఆసక్తితో స్వీకరిస్తున్నప్పుడు అతనికి క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది, దేవుడు అతన్ని పూర్తిగా స్వస్థపరచునట్లు. తమ జీవితంలో క్రీస్తును అంగీకరించడానికి సంకోచించే వారు ధైర్యంగా ముందుకు వచ్చునట్లు. చౌగన్, పర్మంత్, కతే మరియు రాహుల్ కతే మద్య వ్యసనం నుండి విడిపింపబడి చర్చికి క్రమం తప్పకుండా హాజరగునట్లు. ప్రణాళికాబద్ధమైన అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగునట్లు.

## పల్

### మహేంద్రన్ & పుష్పం

మానసిక అనారోగ్యంతో అడవిలో తిరుగుతున్న అమిత్నా కుటుంబ సభ్యుడికి దేవుడు ఇచ్చిన విడుదలను బట్టి, తద్వారా కుటుంబ సభ్యులకు సువార్త చెప్పి ప్రార్థించిన అనంతరం ఇప్పుడు కుటుంబం మొత్తం ఆరాధనకు హాజరవుటకు అంగీకరించింది. దేవుడు రైషా మరియు రతిని తేలు కుట్టడం నుండి మరియు రాంసింగ్‌ను విషపూరిత పాము కాటు నుండి రక్షించాడు. ప్రార్థన ద్వారా రూప్‌సింగ్ కామెర్లు నుండి స్వస్థత పొందాడు.

కాళీమాయిని తీవ్రమైన తుంటి నొప్పి నుండి, బోంగ్డిని పక్షవాతం నుండి, రంగరిభాయిని వాపు నుండి మరియు ముజిలాభాయిని క్షయ నుండి స్వస్థపరచుట్లు. పుత్లీమ దురాత్మబారి నుండి విడుదల కొరకు.

## అస్సాం

## గోగముఖ్ ధాఖువాకన

### డెన్సింగ్ ఆర్ & జాస్మిన్ కవిత ఆర్

ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న కొద్దిమంది. ఒక ఆరాధనా సమూహం ప్రారంభించబడింది. ఫూలేశ్వర్ ప్రార్థన ద్వారా క్యాన్సర్ నుండి కోలు కుంటున్నారు. చాలా కాలంగా అనారోగ్యంతో ఉన్న గీతాంజలి మరియు లోకిబాతంగ్ ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. లిసా మిరాక్లిన్ కోసం అనారోగం నుండి మా మిషనరీ కుమార్తె కోలుకుంటోంది.

జయపతిని క్షయ వ్యాధి నుండి, రుక్మణి కమ్మన్ వెన్నుముక సమస్య నుండి స్వస్థత కొరకు. నాడీ సంబంధిత రుగ్మత కారణంగా ఏ పని చేయలేని పుయివతి పెగును దేవుడు స్వస్థపరచాలని. విశ్వాసులందరూ ప్రభువులో ఎదగాలని మరియు తప్పుడు సిద్ధాంతాలకు దూరంగా ఉండాలని. ఈ మిషన్ ఫీల్డ్‌లోని గ్రామాలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు.

12
ఆగస్ట్
మంగళవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి జ్యోతి మేరి జాన్ స్టీఫెన్

## గోహల్పూర్

### నాథన్ కుమార్ బెబర్తా & నిరుపోమా ఖోస్లా

లోక్‌బైసుక్ గ్రామంలో కొత్త ప్రార్థనా బృందం ప్రారంభించబడింది. ఐదు ప్రదేశాలలో జరిగిన రాత్రి సమావేశాల ద్వారా సుమారు 800 మంది ప్రజలు సువార్త విన్నారు. మూడు ప్రదేశాలలో జరిగిన పిల్లల శిబిరాల ద్వారా చాలా మంది పిల్లలు లేఖనాలలోని సత్యాన్ని తెలుసుకున్నారు.

జమకురి గ్రామ చర్చి నిర్మాణం ప్రారంభమైంది. చర్చిని నిర్మిస్తే కూల్చివేస్తామని వ్యతిరేకులు బెదిరించిన పరిస్థితుల్లో భద్రత కోసం. సువార్త ప్రకటించడానికి, ప్రార్థన బృందాలు ప్రారంభించడానికి, స్థానిక కార్మికులకు మంచి సహకారం లభించడానికి మరియు చర్చి పెద్దలు సభ్యులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడానికి. అనేక కొత్త గ్రామాలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు.

# బీహార్

## తూర్పు గంగా ప్రాంతం (ఇజిఆర్)

### బాబు పుష్పరాజ్ డి & రేచెల్ జాయ్సి

రెండు గ్రామాలలోని ప్రజలు దేవుని వాక్యాన్ని వినడానికి ఆసక్తిగా ఉన్నారు. రిషిదేవ్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందారు. మన మిషనరీ షీలా పవార్ కు శస్త్రచికిత్స అనంతరం పూర్తిగా కోలుకున్నాడు. కొన్ని కొత్త గ్రామాలలో సువార్తను పంచుకునేలా ప్రభువు సహాయం చేశారు.

బోటన్ రిషిదేవ్ చేతుల్లో కురుపు పగిలి తీవ్ర నొప్పి ఉన్నందున ప్రభువు స్వస్థపరచాలని. నాగు రిషిదేవ్ మరియు రాహుల్ రిషిదేవ్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. మన విశ్వాసులు కొన్ని గ్రామాలకు ప్రణాళిక చేసిన బహిరంగ సువార్త పరిచర్య ఫలవంతంగా జరుగునట్లు. మన విశ్వాసుల గురించి చెడు వార్తలను వ్యాప్తి చేసే విద్యానంద పాశ్వాన్ పశ్చాత్తాపపడి ప్రభువును అంగీకరించాలని. నవీన్ కుమార్ తండ్రి రక్షణ కొరకు. నరాల సమస్యతో బాధపడుతూ నిలబడలేని, నడవలేని ప్రతిమ 3 సంవత్సరాల కుమార్తె స్వస్థత కొరకు. పిలేసేన్ రిషిదేవ్ మాదకద్రవ్య వ్యసనం నుండి విడుదల మరియు మూలవ్యాధి నుండి స్వస్థత కొరకు.

13
ఆగస్ట్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
శ్రీమతి జ్ఞానశేఖరి జాన్ డేవిడ్, అశోక్ నాయక్

# జార్ఖండ్

## లాల్మటియా

### అమరేంథిరన్ & గౌరమ్మ

తమ పాత జీవితాన్ని విడిచిపెట్టి కొత్త జీవితాన్ని స్వీకరించిన ముగ్గురు వ్యక్తులు. 3 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. తలలో పుండ్లు పడిన కాజోల్‌ను ప్రార్థన ద్వారా దేవుడు స్వస్థపరిచాడు. మన విశ్వాసులలో ఇద్దరు శస్త్రచికిత్స కోసం రక్తం అవసరమైనప్పుడు ప్రభువు సహాయం చేసి వారి త్వరగా కోలుకుని మరియు డిశ్చార్జ్ అవ్వడానికి సహాయం చేశాడు.

మహాబటన్, పియారం మరియు కట్కరే చర్చిలకు ప్రజలను నడిపించడానికి తగిన చర్చి పెద్దల అవసరత కొరకు. కంటి చూపు కోల్పోయిన సురేందర్ టుడు దానిని తిరిగి పొందాలని. గాయం కారణంగా పనికి వెళ్లలేని హెన్నా ముర్ము మరియు తినలేని కడుపు వాపుతో బాధపడుతున్న మీరా హెంబ్రోమ్ కోసం. వేళ్లు కుళ్ళిపోతున్న మరుంగ్రె ముర్మును దేవుడు స్వస్థపరచాలని.

## సోనిహత్

### బెన్‌పర్ ఎమ్ & మేరీజాన్సీ రాణి

ప్రార్థన సమావేశానికి 26 మంది హాజరై పరిశుద్ధంగా జీవిస్తామని నిర్ణయం తీసుకున్నారు. సోమి ముర్ము దురాత్మబారి నుండి మరియు బాబూజీ ముర్ము క్షయవ్యాధి తీవ్రత నుండి స్వస్థత పొందారు. విశ్వాసులు థానా చర్చిలో గుమిగూడి గ్రామస్తుల రక్షణ కోసం 2 రోజుల ఉపవాస ప్రార్థనలో పాల్గొన్నారు. తల్మినా ముర్ము తన ఇంట్లో దురాత్మ వలన కలిగే సమస్యలను అధిగమించడానికి మరియు శాంతిని పొందేందుకు దేవుడు సహాయం చేశాడు.

మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న నీకి కిస్కు, సల్మా బెస్రా మరియు కుడు కోలుకోవాలని. మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న రసిక్లాల్ హన్స్‌తా మరియు పుత్లాల్ సోరెన్ స్వస్థత కొరకు. సువార్తను వ్యతిరేకిస్తున్న డూమా మరాండి మరియు జగదీశ్వర్ హన్స్‌తా పశ్చాత్తాపం కోసం. ఇంట్లోకి చొరబడి దొంగతనం జరిగిన బహదూర్‌పూర్ చర్చిపెద్ద బెల్టా ఆదరణ కొరకు.

**14**

**ఆగస్ట్**

గురువారం

***పుట్టిన రోజు***

చార్లెస్ చెల్లకుమార్, ధృబరాజ్ బెబర్త,
శ్రీమతి సోఫియా డానియేల్ రాజమణి

## మాంద్రో / భగయ హాస్టల్

### హిజం కెనెడీ సింగ్ హోజం లింతోయ్‌బి

### సుధాహరన్ (రిటైర్డ్) & ఫ్లోరెన్స్

ప్రార్థన సమావేశంలో పాల్గొన్న 5 మంది తమ పాపభరితమైన జీవితాలను విడిచిపెట్టి పరిశుద్ధంగా జీవించాలని నిర్ణయించుకున్నారు. చాలామంది పిల్లలు విబిఎస్ తరగతుల్లో పాల్గొని దేవుని వాక్యాన్ని నేర్చుకున్నారు. సోల్ విన్నర్స్ శిక్షణా శిబిరం నిర్వహించబడింది మరియు విశ్వాసులు మరియు పెద్దలు ప్రయోజనం పొందారు. డేవిడ్ మరాండి తప్పిపోయిన గేదె ప్రార్థనల తర్వాత ఇంటికి తిరిగి వచ్చింది. బీహార్‌లోని బనిపూర్ మరియు ఇడ్జోలా ప్రాంతాలలో కొత్త ఆరాధన సమావేశాలు ప్రారంభించబడ్డాయి.

క్యాన్సర్‌తో మరణించిన సంజ్‌కలి కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. పక్షవాతంతో బాధపడుతున్న మారంగ్‌మారి ముర్ము మరియు తెరెసా హన్స్‌డక్ కోలుకునేటట్లు. సిమ్రా, పోర్టాలా మరియు తియారా గ్రామాలలో చర్చి నిర్మాణానికి స్థలాల కొరకు మరియు పంచాయితీలలో సజావుగా చట్టపరమైన చర్యలు పూర్తగునట్లు. విశ్వాసులు ఆత్మీయ ఎదుగుదల మరియు సాక్ష్య జీవితం కొరకు.

## సుందర్‌పహాడి

### శివశంకర్ & కాంతిదేవి

పండరియా గ్రామ చర్చి దేవుని మహిమ కోసం ప్రతిష్టించబడింది. 8 ప్రదేశాలలో అనేక మందికి సువార్త ప్రకటించగలిగాము. కుసుంబ గ్రామంలో పిడుగుపాటుకు గురై అపస్మారక స్థితిలో ఉన్న సురేష్ మాదయ్య కోలుకోవడానికి దేవుడు దయతో సహాయం చేశాడు.

తన కొడుకు మరణంతో దుఃఖిస్తున్న బహదర్ గ్రామంలోని కొత్త విశ్వాసి బర్కా టుడు కుటుంబం కోసం. తమ ప్రాంతంలో సువార్త వేగంగా వ్యాప్తి చెందడం కోసం. మలేరియాతో బాధపడుతున్న సామ్ హేమ్ త్వరగా కోలుకోవడం కోసం మరియు ఈ ప్రాంతంలో మూత్రపిండాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అనేక మంది ప్రజలు కోలుకోవడం కోసం.

## దురాత్మలు వణుకుతాయి

నోనిహాట్ గ్రామానికి చెందిన తలమియా ముర్ము, ప్రతి రాత్రి తన ఇంటిలోని వారిని కలవరపెట్టే దురాత్మచే హింసించబడ్డాడు, అది భయంకరమైన శబ్దాలు చేస్తూ అనేకులను తరిమికొట్టేది. వివిధ మార్గాలు ప్రయత్నించినప్పటికీ ఏది సహాయపడలేదు. చివరగా, అతను మన మిషనరీలను తన ఇంట్లో ప్రార్థించమని ఆహ్వానించగా వారు సువార్తను పంచుకున్నారు మరియు కుటుంబంతో కలిసి ప్రార్థించారు. ఆ రాత్రి నుండి దయ్యాల కలహాలు పూర్తిగా ఆగిపోయాయి మరియు తలమియా కుటుంబం మొత్తం వారి జీవితాలను క్రీస్తుకు అంకితం చేసింది. దేవునికి మహిమ!

**15**
**ఆగస్ట్**
శుక్రవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి హెప్సిబా ఆల్బర్ట్, శ్రీమతి ఝాన్సీ రాబిన్సన్, శ్రీమతి మగ్దలేనె గ్రేస్ ఐజక్, శ్రీమతి దులంతి రియాంగ్ నెబ సింగ్

## టెలో

### అరులానందం & వెంకటేశన్ లిసా

ఉజ్జీవ సమావేశానికి హాజరైన 33 మంది ప్రభువు కోసం కొత్త జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నారు. బీహార్‌లోని కొన్ని ప్రాంతాల్లో జరిగిన బహిరంగ సువార్త కార్యక్రమంలో సుమారు 1200 మందికి సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. 6 చర్చిలలోని విశ్వాసులు 19 గ్రామాలను సందర్శించి వారి బంధువులకు సువార్తను ప్రకటించారు. దిట్టి గ్రామ చర్చి దేవునికి మహిమకరంగా ప్రతిష్ట చేయబడింది.

సువార్త కోసం ఆసక్తి ఉన్న డిక్రోతల, వరపోంగమా, చోటాపోంగమా, పెర్డోర్, కిటైజోర్ మరియు తారాపూర్ గ్రామాలలో ప్రార్థన సమూహాలను వెంటనే స్థాపించునట్లు. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికుల కుటుంబాలు పరిచర్యలో చురుగ్గా పాల్గొనునట్లు. విశ్వాసులను గందరగోళపరిచే మరియు ఇతరులు క్రీస్తు వద్దకు రాకుండా నిరోధించే వారి కొరకు.

## ధల్భూంఘర్

### వఘేరా ప్రమోద్ కుమార్ & రౌత్ జశోదాబెన్

లార్కాబాషా గ్రామానికి చెందిన బలాయ్ సోరెన్ మరియు సురై హెంబ్రోమ్‌లకు ఏనుగు నుండి దేవుడు ఇచ్చిన రక్షణను బట్టి. విజయ్ ముర్మును కాలు వాపు నుండి మరియు నాలుగు సంవత్సరాలుగా నిరాశతో బాధపడుతున్న నరేన్ ముర్మును దేవుడు స్వస్థపరిచాడు. ప్రార్థనకు సమాధానంగా దేవుడు హాస్టల్‌కు నిబద్ధత గల వార్డెన్‌ను ఇచ్చాడు.

సామ్ మార్డిని మూర్ఛ వ్యాధి నుండి, జితెన్ హన్స్‌డా కడుపు నొప్పి నుండి, సోహా మార్డిని శ్వాస సమస్యల నుండి స్వస్థపంచునట్లు. ఈ వర్షాకాలంలో మరియు తరువాత వచ్చే కాలానుగుణ వ్యాధుల సమయంలో మన విశ్వాసులను మరియు హోం పిల్లలను దేవుడు రక్షించాలని. హాస్టల్‌కు మంచి వంటవాడిని తీసుకురావాలని.

## దేవుని పట్ల ఆసక్తి

అహ్మద్‌గఢ్ మండి ఫీల్డ్‌కు చెందిన విశ్వాసియైన విమల, వేసవి సెలవుల్లో తన పిల్లలతో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలోని తన స్వగ్రామానికి వెళ్ళింది. ఆదివారం ఆమె చర్చికి వెళ్ళడానికి సిద్ధమవుతుండగా ఆ ప్రాంతంలోని అన్ని చర్చిలు మూసివేయబడినవని తెలుసుకుని బాధపడింది. చాలా ప్రార్థన మరియు ఆత్మల కోసం భారంతో, ఆమె ఐదు కుటుంబాలతో సువార్తను పంచుకుంది మరియు ఒక చిన్న ప్రార్థన సమూహాన్ని ఏర్పాటు చేసింది. వారు ప్రతి రాత్రి ప్రార్థన కోసం గుమిగూడడం ప్రారంభించారు. ఆమె హృదయంలో ప్రభువు ఉంచిన ఆధ్యాత్మిక ఉత్సాహం మరియు భారం కోసం దేవుడిని స్తుతిద్దాం.

16
ఆగస్ట్
శనివారం

పుట్టిన రోజు
శ్రీమతి మేరి సెబాస్టిన్

# పశ్చిమ బెంగాల్

## ఇతాహార్

### అస్తబన్ ఆదిత్య కుమార్ & మణిని

7 గురు వ్యక్తులు ప్రార్థనలో పాల్గొని రక్షణ పొందుటకు సిద్ధపడ్డారు. ప్రభుకాట్ గ్రామంలో జరిగిన పెద్దల శిక్షణా శిబిరంలో 10 మంది పాల్గొని ఆధ్యాత్మికంగా ప్రయోజనం పొందారు. 7 ప్రదేశాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించడానికి దేవుడు సహాయం చేశాడు. 7 సంవత్సరాల వివాహం తర్వాత సోనాలి బాస్కి కుటుంబానికి దేవుడు ఒక అందమైన బిడ్డతో దీవించాడు. సిమోలి మార్టి మరియు చిన్మయి పాము కాటు విషం నుండి రక్షించబడ్డారు.

ప్రస్తుతం ఆరాధన జరుగుతున్న 18 గ్రామాలలో పరిచర్య వృద్ధి చెందడానికి మరియు పొరుగు గ్రామాలలో పరిచర్య విస్తరణ కొరకు. శరీరమంతా వాపుతో బాధపడుతున్న కొంకన్ కిస్కు కోలు కోవాలని, క్షయవ్యాధితో బాధపడుతున్న కబీరాజ్ సోరన్ కోలుకోవాలని, శరీరమంతా గజ్జితో బాధపడుతున్న సింజి సోరన్ మరియు గౌరవ్ కోలుకునేటట్లు.

## మలార్పూర్

### ఉపదేశ్ కుమార్ & శ్వేతా వర్మ

మల్లాపూర్‌లో మంచి ఇల్లు దొరకడానికి దేవుడు మిషనరీలకు సహాయం చేశాడు. మానసికరుగ్మతతో బాధపడుతూ చాలా మందికి ఇబ్బంది కలిగిస్తున్న జోసెఫ్ మరియు శైలేష్ కొరకై మిషనరీలు వారి ఇళ్లకు వెళ్లి వారి కోసం ప్రార్థించినప్పుడు విడుదల పొందారు. 18 గ్రామాల్లో సువార్త సమావేశాలు నిర్వహించబడ్డాయి మరియు 160 మందికి సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి.

శరీరమంతటా దద్దుర్లు మరియు దురదతో బాధపడుతున్న కార్మికుడు ఉపేష్ కుమార్ స్వస్థత కొరకు. చాందిని ప్రాంతంతో ఆరాధన సమూహాన్ని ప్రారంభించడానికి చేసే ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించాలని. మల్లాపూర్ ప్రాంతంలో అనేక కొత్త ప్రదేశాలలో సమావేశాలు ప్రారంభించబడాలని మరియు పరిచర్య వృద్ధి చెందాలని.

## విషం విరిగిపోయింది

పెయింట్ ఫీల్డ్‌లోని కామత్‌పాడ గ్రామానికి చెందిన బందూ భాయ్ అనే విశ్వాసి ఒక రోజు తన పొలంలో పనిచేస్తుండగా అకస్మాత్తుగా ఒక విషపూరిత పాము కాటు వేసింది. నొప్పి ఉన్నప్పటికీ, అతను హృదయపూర్వకంగా ప్రార్థించాడు, గాయాన్ని ఒక గుడ్డ ముక్కతో కట్టి, ఇంటికి తిరిగి నడిచాడు. అతని కుటుంబం అతనికి ప్రథమ చికిత్స అందించింది, అతనికి నూనె రాసి, ప్రార్థించింది. దేవుడు అద్భుతంగా జోక్యం చేసుకున్నాడు మరియు పాము విషం అతని శరీరంపై ఎటువంటి ప్రభావం చూపలేదు. అతను ఇప్పుడు ధైర్యంగా తన జీవితంలో దేవుడు చేసిన అద్భుతం గురించి ఇతరులకు సాక్ష్యమిస్తున్నాడు. హల్లెలూయా !

**17**
**ఆగస్ట్**
ఆదివారం

*పుట్టిన రోజు*
శ్రీమతి గ్రై తియాన్‌చింగ్ జంఖోలున్

## జంబాని

### ఎఫ్రాయిం మల్లి & ప్రసోంసిత మల్లి

మొదటిసారిగా కొన్ని గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి దేవుడు తెరిచిన ద్వారాలను బట్టి. సింగ ప్రజా సమూహం నుండి 3 కుటుంబాలు ప్రభువును అంగీకరించాయి. పరిచర్యలో సహాయం చేసే నిబద్ధత కలిగిన స్వచ్ఛంద సేవకుడు ధర్మేంద్ర సోరెన్‌ను బట్టి. నిరంతర వర్షాలలో కూడా ఏ అంతరాయం లేకుండా పరిచర్య క్రమంగా కొనసాగుతున్నందుకు.

రతన్ చంద్ర రక్షణ కొరకు. మాలతి ముర్మ, బాబీ ముర్మ, సోనా హన్స్‌డా కుటుంబం, కాలిబత్ సోరెన్, దాస సోరెన్, పావెల్‌పట్టి సోరెన్, బిజోయ్ కృష్ణ కుటుంబం, గౌరిమోని సోరెన్, పుల్మోని ముర్మ, పొన్మోని సోరెన్, జోకెమాసి కాలిపద బాస్కి రాబిన్ బాస్కి మరియు అంజలి భర్త ప్రభువును అంగీకరించాలని. తులిబత్‌కు చెందిన లీలిమా సింగ అంధురాలుగా జన్మించింది మరియు ఆమె సువార్తపై ఆసక్తి చూపుతున్నందున ప్రభువు ఆమెకు రక్షణను మరియు కంటి చూపును అందించునట్లు.

## హాల్దీబడి / గజోల్

### అనిల్ కుమార్ బిషోయ్ & ఆలిస్

వర్షాకాలంలో కూడా దేవుడు మన మిషనరీలు పరిచర్య చేయడానికి వీలు కల్పించాడు మరియు ప్రభువు అందరిని వర్షపాత పరిస్థితుల్లో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా కాపాడారు. 3 కొత్త గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి దేవుడు అవకాశాన్ని అనుగ్రహించాడు. 5 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది మరియు చాలామంది ఆనందంగా కరపత్రాలను అందుకున్నారు.

సోనాపూర్, కందపరియా, ఫతేపూర్, పెంగాల్‌పట్టి, హరిరాంపార్ మరియు పముహాలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు. రాజ్‌భాన్సీ ప్రజా సమూహంలో పునరుజ్జీవనం కోసం. ఆరాధన సేవ మరియు ప్రార్థనలకు హాజరుకాకుండా విశ్వాసులను వ్యతిరేకించే వారి పశ్చాత్తాపం కొరకు. ప్రతిమ యొక్క మూడున్నర సంవత్సరాల బిడ్డ కోలుకుని నడవగలిగేలా దేవుడు అద్భుతమైన స్వస్థతను ఇచ్చునట్లు. కాలేయం వాపు నుండి ప్రదీప్ దేప్‌శర్మను మరియు పక్షవాతం నుండి మొఘల్ సర్కార్‌ను దేవుడు స్వస్థపరచాలి. మంచం పట్టిన మిషనరీ అన్నయ్య స్వస్థత కొరకు.

## తప్పిపోయిన ఆవు దొరికింది

రిములిలోని కొంగోనా గ్రామానికి చెందిన సుగుర్మణి ముండా ఒక సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చినప్పుడు తన ఆవు కనిపించడం లేదు. అతను రాత్రంతా వెతికినా అది కనిపించలేదు. నిద్రపోయే ముందు, తన ఆవు తిరిగి రావాలని అతను మనస్ఫూర్తిగా ప్రార్థించాడు. ఆ రాత్రి అతనికి ఒక కల వచ్చింది, అందులో అతను గ్రామం అంచున ఉన్న పనస చెట్టు కింద ఆవు నిలబడి ఉండటం చూశాడు. మరుసటి రోజు ఉదయం, అతను ఆ ప్రదేశానికి వెళ్లి కలలో కనిపించిన విధంగానే తన ఆవును కనుగొన్నాడు. అతను దేవుణ్ణి ఆనందంగా స్తుతించాడు. హల్లెలూయా !

18
ఆగస్ట్
సోమవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి గీతా కెన్నెత్, శ్రీమతి మెల్బిన్ రెగిణి సుందర్, అఖిలేష్ కుమార్, శ్రీమతి మేరి నెంగ్‌నికిం ఖోన్‌సై

# ఛత్తీస్‌ఘర్

## వాడ్రాఫ్ నగర్

### బూపతి & పౌలిన్ మేరీ

మద్యపానం మరియు చెడు అలవాట్ల నుండి దేవుడు 7గురిని విడిపించారు. మిషనరీ భార్య పరిచర్య నుండి తిరిగి వస్తున్నప్పుడు ఆటో అకస్మాత్తుగా బోల్తా పడిన ఘటనలో దేవుడు ఆమె ప్రాణాలను కాపాడాడు. కొన్ని గ్రామాల్లో సువార్త ప్రకటించబడింది మరియు పిల్లల కోసం 13 ప్రదేశాలలో బైబిలు అధ్యయన తరగతులు నిర్వహించబడ్డాయి.

నికితా విశ్వాసాన్ని బట్టి ఆమెను వ్యతిరేకించే వారిలో మార్పు కొరకు. రోనీ మరియు పళంకన్‌ల ను దురాత్మబారి నుండి దేవుడు విడిపించాలి. ప్రణాళిక చేయబడిన పరిచర్య కార్యక్రమాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగడానికి మరియు ప్రతి కార్యక్రమం ఫలవంతంగా ఉండునట్లు.

## ఘర్ఘోడ

### కింగ్స్‌లే ఇసాక్ జాన్సన్ & మీనా

ఒకరోజు ఉపవాస ప్రార్థన మరియు 3 రోజుల ఉపవాస ప్రార్థన విజయవంతంగా జరిగాయి. ఆరాధన సేవలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరిగాయి. 5 ఔట్రీచ్ పరిచర్యలు మరియు 15 సత్సంగ్‌లు నిర్వహించబడ్డాయి. ఫీల్డ్‌లో ఒక రోజు పిల్లల శిబిరం నిర్వహించబడింది. తీవ్రమైన విరేచనాలతో ఆసుపత్రిలో చేరిన 3 ఏళ్ల జాబెజ్‌కు చికిత్స మరియు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. నిర్ధారణ కాని వ్యాధి నుండి దైవిక స్వస్థత పొందిన సుగుణ రతియా తరువాత క్రీస్తును అంగీకరించి ప్రభువుపై తన విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకుంది.

రతియా ప్రజా సమూహం నుండి క్రీస్తు సువార్తకు చాలామంది ప్రతిస్పందించాలని మరియు విశ్వాసులు సాక్ష్య జీవితాలను గడపాలని. కామ్నార్ తాలూకాలో సువార్తకు వ్యతిరేకంగా ఉన్న అడ్డంకులు తొలగిపోవాలని మరియు ప్రస్తుతం సువార్త అనుమతించబడని గ్రామాలలో ద్వారాలు తెరవబడాలని. రుక్మణి, బాబులాల్ మరియు అతని కుమారుడు దైవిక స్వస్థత పొంది క్రీస్తు యేసుపై రక్షణ ఉంచునట్లు. కలబాని గ్రామంలో చర్చి నిర్మించడానికి తగిన భూమిని సేకరించునట్లు. నడవలేని స్థితిలో ఉన్న కెడామా గ్రామానికి చెందిన సత్కువర్ సితార్ వైద్యం కొరకు.

## 19 ఆగస్ట్
మంగళవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి కుమారి సూసమ్మ హరమోహన్,
శ్రీమతి సుష్మిత సమరేంద్ర సింగ్

## చంపా

### వినోద్ కుమార్ సింగ్ & ప్రవతిమణి

దాదాపు 500 మంది సువార్తను విన్నారు. 8 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. తనౌడ్, నెవారి, జెబ్రా, డోంగా కోహెూరోడ్ , వెస్టారా మరియు మేవర్ కాలనీలోని 5 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మన విశ్వాసుల విశ్వాసాన్ని పెంపొందించడానికి పామ్‌గఢ్‌లో మహిళా శిబిరం మరియు ఫ్యామిలీ రిట్రీట్ నిర్వహించబడింది. అక్లతారా గ్రామానికి చెందిన అవ్రూన్ రక్త క్యాన్సర్ నుండి స్వస్థత కోసం.

గత 6 సంవత్సరాలుగా ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న మదల్షాకు స్వస్థత కొరకు. తీవ్రమైన శరీర నొప్పి నుండి కాంచన్‌కు, మూత్రపిండాల వ్యాధి నుండి జాగృతికి స్వస్థత చేకూరాలని. పరిచర్య విస్తరణ కోసం సివ్రి నారాయణ్‌లో కొత్త ఉపకేంద్రం ప్రారంభించబడాలని. బెంగళూరులో వృత్తి విద్యను అభ్యసిస్తున్న మిషనరీ పిల్లలు మంచి ఉద్యోగం పొందగలుగునట్లు.

## హోతి

### దినేష్ కుమార్ & నీతు

80 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. గియారి యరీ గ్రామంలోని చర్చిలో కొత్త కుటుంబాలు చేరాయి. కర్తాలాలో 3 రోజుల ఉపవాస ప్రార్థన జరిగింది. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవగా మా ప్రాంతంలో వేసవి కాలంలో ప్రభువు వరి పంటను మంచిగా పండించాడు. మా మూడు విశ్వాస కుటుంబాలు ప్రధానమంత్రి ఆవాస్ పథకం ద్వారా ప్రయోజనం పొందాయి. రత్య ప్రజా సమూహం నుండి ఒక కొత్త కుటుంబం చర్చికి రావడం ప్రారంభించింది.

సార్తి గ్రామానికి చెందిన కొత్తగా పరిచయమైన జంపాలి భర్త క్రీస్తును విశ్వసించాలని. జగేష్ మరియు అతని సోదరుడు ప్రదీప్ క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. పాస్టర్లుగా సేవ చేయడానికి రెండు కుటుంబాల అవసరత కొరకు. సమర్కానాలోని చర్చికి వస్తున్న రెండు కొత్త కుటుంబాలు వారి విశ్వాసంలో ఎదగాలని. జోగ్డా గ్రామానికి చెందిన దర్శన్ సింగ్ రత్య మరియు గిరాలీ గ్రామానికి చెందిన పరాస్ రట్టి ప్రభువైన యేసుక్రీస్తుపై విశ్వాసముంచునట్లు.

**20**
**ఆగస్ట్**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*

పి. డానియేల్ ఇశ్రాయేల్, ఇమ్మానుయేల్ ముర్ము, శ్రీమతి నీరూబెన్ సోమభై

## పతల్గావ్

### పడ్వి సోమ్లియా మన్సుభాయ్ & మహల షీలాబెన్

ఒకరోజు విశ్వాసుల సమావేశంలో 18 మంది పరిశుద్ధంగా జీవించడానికి సిద్ధపడ్డారు. తట్కొ గ్రామంలో కొత్త ప్రార్థన సమావేశం ప్రారంభించబడింది. ప్రార్థనకు సమావేశం నిర్వహించడానికి ఖాజూర్ గామానికి చెందిన నర్వేన్ భాటియా తన ఇంటిని ఇచ్చాడు. చామరకర మరియు తిండుపావ్ర గ్రామాలలో భజన సమావేశాల ద్వారా సువార్త చాలా మందికి పంచుకోబడింది.

హర్జిత్ సింగ్ క్యాన్సర్ నుండి కోలుకోవాలని, చకల్సాయి, రతియా మరియు జైప్రకాష్ పక్షవాతం నుండి స్వస్థత కొరకు. సుకారం మరియు దుక్కాల దురాత్మబారి నుండి విముక్తి కోసం. చేతులు, కాళ్ళలో వాపు మరియు అధిక రక్తపోటుతో బాధపడుతున్న రాయ్‌ప్రోల్ కోలుకోవడం కోసం. విశ్వాసులు ఆదివారం ఆరాధనలో క్రమం తప్పకుండా పాల్గొనునట్లు.

## ఒడిస్సా

## అంగుల్

### శంకర్ & జెలిన్

మా విశ్వాసి అనంతో టుడు కుమారులు ఇద్దరూ సేవకు సమర్పించుకుని బైబిల్ కళాశాలకు ట్రైనింగ్‌కై వెళ్లారు. దునుసాయన్‌కు దురాత్మబారి నుండి విముక్తి కలిగినందుకు. మా విశ్వాసుల పిల్లల వివాహాలు దేవుని మహిమ కోసం జరిగాయి. కొన్ని గ్రామాలలోని ప్రజలు సువార్తను ఆసక్తిగా విన్నారు.

జైతమాతపూర్ చర్చి ప్రతిష్ఠాపన శాంతియుతంగా జరగాలని. హో ప్రజా సమూహంలో బాల్య వివాహాల ఆచారం రద్దు కావాలని. సువార్తను వారి స్వంత ప్రజలకు తీసుకెళ్లడానికి విశ్వాసులలో ఎక్కువ మంది నాయకులు ఎదగాలని. సువార్తతో మరిన్ని కొత్త గ్రామాలకు చేరుకోవాలని మరియు ప్రజలు సువార్తకు సానుకూలంగా స్పందించాలని.

**21**
**ఆగస్ట్**
గురువారం

*పుట్టిన రోజు*
శ్రీమతి ఎమి అనంతి ఏలియా

## దెంకనల్

### అశోక్ నాయక్ & సురభి బీరో

మంచం పట్టిన సీమతెరయ్య ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు. బీర్సింగ్ దురాత్మ ప్రభావం వల్ల పూర్తి నడవలేకపోయిన పరిస్థితుల్లో ప్రార్థనల ద్వారా ఇప్పుడు నడవగలుగుతున్నాడు.దురాత్మ ప్రభావం వల్ల మానసికంగా బాగాలేని దునుసైమియాను దేవుడు విడిపించాడు. చర్చి పెద్దల శిక్షణ మంచిగా జరిగింది.

నూతన విశ్వాసులు ప్రభువులో ఎదుగునట్లు. రహమా, సెరాంహాసాహి మరియు రంగిపాల్ క్రీస్తు ప్రేమతో తాకబడాలని. మన విశ్వాసులను బెదిరించే గోండియా గ్రామస్తుల కొరకు. సంతూరి మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందాలని.

# గుజరాత్

## సెలంబ

### యువనేష్ & ఝాన్సీ రాణి

కుకెర్ముండా గ్రామంలో ప్రజలు మన మిషనరీల పై దాడి చేయుడానికి ప్రయత్నించినప్పుడు దేవుడు వారికి ఇచ్చిన రక్షణను బట్టి. గర్భఫలం కోసం ప్రార్థించిన శ్రమలికి ఆడపిల్ల పుట్టింది. ఈశ్వర్‌భాయ్ కిడ్నీలోని రాళ్ల నుండి స్వస్థత కలిగింది.

సువార్త పట్ల ఆసక్తి చూపే సోన్వాల్ గ్రామంలో త్వరలో ఒక ఆరాధన సమూహం ప్రారంభం కావాలని. ఈ వర్షాకాలంలో తగినంత వర్షం పడాలని. ప్రణాళిక చేయబడిన అన్ని శిక్షణా కార్యక్రమాలు బాగా జరగాలని. కుకర్ముండా, రాయ్‌ఘాట్ మరియు పుల్వాడి గ్రామాలలో వ్యతిరేకత తగ్గాలని మరియు ఈ గ్రామాలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు.

## ఖేర్గాం

### కుమరన్ & జెలిన్ జయ ప్రత

సెలవుల్లో హాస్టల్‌ను పునరుద్ధరించడానికి ఆయన మాకు సహాయం చేశాడు. ఈ సంవత్సరం 30 మంది కొత్త పిల్లలు చదువుకోవడానికి హాస్టల్‌లో చేరే అవకాశం లభించింది. ముంబై నుండి వచ్చిన బృందం మా పిల్లలకు లౌకిక మరియు ఆత్మీయ బలపరచాలి. 12వ తరగతి పూర్తి చేసిన వారు కళాశాలల్లో చేరగలిగారు.

కొత్తగా హాస్టల్‌లో చేరిన పిల్లలు అలవాటుపడటానికి మరియు సంతోషంగా ఉండటానికి. హాస్టల్‌కు మంచి వంటవాడిని మరియు నిబద్ధత కలిగిన వార్డెన్‌ను పొందడానికి. గజ్జి, జ్వరం మరియు ఇతర అనారోగ్యాల వంటి కాలానుగుణ ఇన్ఫెక్షన్ల నుండి పిల్లలు సురక్షితంగా ఉండటానికి. ఈ హాస్టల్‌లోని పిల్లలందరూ ఆధ్యాత్మికంగా మరియు పూర్తి జ్ఞానం మరియు జ్ఞానంతో ఎదగడానికి.

22
ఆగస్టు
శుక్రవారం

## కప్రద

### బిదుష్ కుమార్ & ప్రీతిబాల

పాట్లీ మరియు సవర్పాడ గ్రామంలో డ్రామా ద్వారా సువార్త ప్రకటించబడింది. వాడి గ్రామంలో 27 మంది విశ్వాసుల గుంపులోకి చేర్చబడ్డారు. సాతాను దాడి కారణంగా తనను తాను గాయపరచుకునే మధుల్నా గ్రామానికి చెందిన రాధుభాయ్ అద్భుతమైన విముక్తి పొందాడు. చెట్టు కొమ్మ తలపై పడి శస్త్రచికిత్స చేయించుకున్న సింబర్‌వాహల్ గ్రామానికి చెందిన త్రియంబక్‌భాయ్ మంచిగా కోలుకున్నాడు. డిక్సాల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ పాము కాటుకు గురైనప్పుడు ప్రభువు అతిని కాపాడారు. కసత్వాద్మల్ గ్రామానికి చెందిన మోతీరాం తాను అమర్చుతున్న ఆస్బెస్టాస్ షీట్ అతనిపై పడినప్పుడు అద్భుతంగా రక్షించబడ్డాడు. నాచంఖడక్‌కు చెందిన రితేష్ గుండెపోటుకు గురైనప్పుడు దేవుని దయతో కోలుకున్నాడు.

ఇహ్దార్ చర్చికి చెందిన ఎలీషాబెన్ శ్వాసకోశ సమస్యల నుండి, ఘోటాన్ గ్రామానికి చెందిన గోయాబెన్ నాడీ సమస్య నుండి, మిధుల్నా గ్రామానికి చెందిన సీతారాం మరియు భోవర్పాడ గ్రామానికి చెందిన గంగాభాయ్ పక్షవాతం నుండి స్వస్థత పొందాలని. వికలాంగుడైన మోతీరాం మంచి భవిష్యత్తు కొరకు. 7 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత పిల్లలు లేకుండా ఉన్న విహిరి పాడ గ్రామానికి చెందిన పింకిబెన్ పిల్లలతో దీవించబడాలని. వడోలి గ్రామానికి చెందిన లక్ష్మభాయ్ తన ఏకైక కొడుకును ప్రమాదంలో కోల్పోయిన దుఃఖం నుండి బయటపడటానికి దైవిక ఓదార్పు కొరకు. రాబోయే రెండు ప్రదేశాలలో జరగనున్న యువజన సమావేశం కోసం.

## చోరంబ / కడోద్

### పుష్పరాజ్ ఆర్ & జోతి నిర్మల

కరేలి గ్రామంలో సువార్త ప్రకటించబడగా 106 మంది విన్నారు. పల్సోడ్ గ్రామంలో జరిగిన విబిఎస్‌కు అవిశ్వాసులతో సహా 62 మంది పిల్లలు హాజరయ్యారు. బర్సాడి గ్రామానికి చెందిన సోనాబెన్ సువార్తకు ప్రతిస్పందిస్తూ ఆమె కోసం ప్రార్థించమని మమ్మల్ని ఆహ్వానించారు. పల్సోడ్ గ్రామంలో స్థిరపడిన వలస కార్మికులు బర్సాడిలోని చర్చి సేవకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న 10వ తరగతి విద్యార్థిని అర్బాన్ బాగా కోలుకుని మళ్ళీ పాఠశాలకు హాజరవుతోంది. ఉమ్రాఖ్ మరియు బార్డోలి గ్రామాల్లో రాత్రి సమావేశాలు నిర్వహిస్తున్నారు.

యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా అంగీకరించిన లాల్‌మోహర్, ఫుల్కుమారి, సుధీర్ కుమార్ మరియు ప్రదీప్ కుమార్ చర్చి సేవలకు క్రమం తప్పకుండా హాజరవుతూ వారి విశ్వాసంలో ఎదుగునట్లు. బార్డోలి చర్చికి హాజరయ్యే నలుగురు వలస కార్మికులు క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించునట్లు. కరేలి గ్రామానికి చెందిన కేశవ్ దురాత్మ నుండి విముక్తి పొందాలని. జాత్‌పూర్ గ్రామానికి చెందిన మెహుల్‌భాయ్ తన పొరుగువారు తన ఇంట్లో ఆరాధన సేవకు హాజరు కావడానికి ఇష్టపడేలా మద్యపాన బానిసత్వాన్ని విడిచిపెట్టునట్లు. గిజార్‌బెన్ మెడ శస్త్రచికిత్స నుండి త్వరగా కోలుకోవాలని. 9వ తరగతి విద్యార్థిని సస్మితా కుమారి దురాత్మ నుండి విముక్తి పొందాలని.

**23**
**ఆగస్ట్**
**శనివారం**

***పుట్టిన రోజు***

రామముని జె.బి.వి. ప్రసాద్, వెంకటేష్ వడ్డర్, అషిష్ కుమార్, శ్రీమతి సుభాసిని ముర్ము స్టీఫెన్

## అహ్వా

### విఘ్నేశ్వరన్ ఎన్ & ఏంజెలిన్ ఎం

క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్న 6 గురు వ్యక్తులు. సువార్త చాలా మందికి ప్రకటించబడింది. సుంథా గ్రామానికి చెందిన కుంవంతిస్ యొక్క శరీరంలోని కణితిని విజయవంతంగా తొలగించినందుకు. చాలా సంవత్సరాల నిరీక్షణ తర్వాత బిడ్డకు జన్మనిచ్చిన సోమ్లే మరియు రోజీ. లహన్ ధాబ్స్ గ్రామానికి చెందిన సంతోష్ అపెండిసైటిస్‌ను ఆపరేషన్ మంచిగా జరిగినందుకు. తీవ్రమైన తుఫాను మరియు వర్షంలో చిక్కుకున్న రమిలా బెన్ తన గ్రామానికి సురక్షితంగా చేరుకుంది. గత 6 నెలల ుగా నడవలేని స్థితిలో ఉన్న వాడ్‌పోడా గ్రామానికి చెందిన రాము ఇప్పుడు ప్రార్థనల ద్వారా నడవగల ుగుతున్నాడు.

కోషియా గ్రామంలోని కొత్త విశ్వాసులు కలు మరియు లత సాతాను బంధనాల నుండి విముక్తిని అనుభవించడానికి. చిక్కినగోడ్డ గ్రామానికి చెందిన మోతిరాం మరియు శాంతిలాల్ వారి వ్యాధుల నుండి స్వస్థత పొందటానికి. వడియావన్ గ్రామానికి చెందిన 4 ఏళ్ల జోస్నా పుట్టినప్పటి నుండి నడవలేకపోతున్నందున సరైన వైద్యం కొరకు. తక్లిపాడ గ్రామానికి చెందిన గర్భవతియైన దీపిక 5వ నెలలో శిశువుకు జన్మనిచ్చింది. శిశువు యొక్క కాపుదల మరియు భద్రత కొరకు. సవిత కడుపులో కణితితో బాధపడుతుండగా, డేనియల్ తక్కువ రక్తం ఉన్న పరస్థితి నుండి స్వస్థత పొందాలి. కఠినమైన పోలీసుల జోక్యం కారణంగా అహ్వా ఫీల్డ్‌లో మేము పెద్ద ఎత్తున సమావేశాల ను నిర్వహించలేకపోతున్నాము, వారు తరచుగా ఏదైనా క్రైస్తవ కార్యకలాపాల కోసం మిషనరీ ఇంటిని తనిఖీ చేయడానికి కూడా వస్తున్నందున ఈ పరిస్థితిలో మార్పు కొరకు.

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

ముదభరి గ్రామంలో జరిగిన బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమంలో మన ప్రభువైన యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన 20 మంది వ్యక్తులు. మా సిడిసి పిల్లల కోసం మూడు రోజుల ఆధ్యాత్మిక సమావేశం నిర్వహించబడగా 160 మంది పిల్లలు పాల్గొని దేవుని వాక్యంతో ఆశీర్వదించబడ్డారు. తారస్వా మరియు కంజిపాని గ్రామాలలో నిర్వహించిన రెండు ఔట్రీచ్ విబిఎస్ కార్యక్రమాలలో చాలామంది అవిశ్వాసుల పిల్లలు పాల్గొని దేవుని వాక్యాన్ని విన్నారు. జమానియా చర్చిలో రెండు రోజుల సువార్తికుల శిక్షణ, యువత శిక్షణ మరియు సండే స్కూల్ టీచర్స్ శిక్షణ నిర్వహించబడ్డాయి. దురాత్మ ప్రభావం నుండి సునీతా బెన్ పూర్తి విమోచన పొందారు.

ఉల్కా గ్రామానికి చెందిన జికాబెన్ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, మందుల ద్వారా నయం కాకపోవడంతో, ప్రార్థనల ద్వారా స్వస్థత పొందునట్లు. నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న మకుదంబ గ్రామానికి చెందిన మంజుబాయికి దైవిక స్వస్థత లభించాలని. గత 3 సంవత్సరా లుగా సాతాను శక్తుల హింసకు గురైన సింకి గ్రామానికి చెందిన అశ్విన్‌భాయ్ విడుదల కొరకు. వివిధ గ్రామాల్లో జరగనున్న విశ్వాసుల బహిరంగ ఒప్పుకోలు కోసం.

24
ఆగస్ట్
ఆదివారం

## మోస్ట

### పాల్‌రాజ్ ఆర్ & కోయిల్ పుష్పం

మూడు చోట్ల జరిగిన విబిఎస్ తరగతుల్లో చాలా మంది పిల్లలు పాల్గొని ప్రయోజనం పొందారు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా చాలా బలహీనంగా ఉన్న జైదీప్ ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు. అటవీ రోడ్డులో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైనప్పుడు దేవుడు మహేన్‌భాయ్‌ను కాపాడాడు. చాలా కాలంగా జ్వరంతో బాధపడుతున్న యోహాన్ మరియు దిలీప్ స్వస్థత పొందారు.

కొత్తగా ఆరాధనకు హాజరౌతున్న కల్పన మెడలోని కణితి తొలగిపోవునట్లు. ప్రమాదం కారణంగా పక్షవాతానికి గురైన జయంతిబాయ్ చేయి స్వస్థత కొరకు. దినేష్ బాయి కుటుంబంలో భార్యాభర్తల మధ్య గొడవ సమసిపోయి శాంతి నెలకొనాలని. కొత్త గ్రామం సోలియాలో మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ బాయ్ కోలుకోవాలని. విశ్వాసి జెట్టియాబాయ్ కుటుంబంపై దురాత్మ ప్రభావం తొలగిపోవునట్లు.

## బోడేలి / దభోయ్

### యేసు బాబు & ఉషా

కుందన్‌పూర్ గ్రామంలో ఒక మహిళా ప్రార్థనా బృందం ప్రారంభించబడింది. మిషన్ ఫీల్డ్‌లో చిన్న పిల్లల కోసం నిర్వహించిన శిబిరానికి చాలా మంది హాజరై బైబిల్ చదవడం మరియు ప్రార్థన చేయడం గురించి తెలుసుకున్నారు. శరీరమంతా బలహీనతతో మహిళా సమావేశానికి వచ్చిన హన్స్‌తా ప్రార్థన తర్వాత మంచి ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వెళ్ళింది. వెరాకి మరియు కుందన్ గ్రామాలలో చర్చి పెద్దలకు శిక్షణ మరియు ప్రార్థన సమావేశాలు జరిగాయి.

కార్వాన్ గ్రామంలో జరిగిన రాత్రి ప్రార్థన సమావేశంలో ప్రేక్షకులుగా హాజరైన అనేక మంది గ్రామస్తుల హృదయాలను దేవుని వాక్యం తాకింది. ఒక విశ్వాసి తన గర్భాశయాన్ని తొలగించడం వల్ల ఆమె అలసట మరియు శారీరక బలహీనత నుండి కోలుకోవడానికి. దుష్టశక్తుల దాడికి గురై వివిధ చికిత్సలు తీసుకొని ఫలించని ముక్కిబెన్ మన ప్రార్థన సమావేశాలకు వచ్చింది. ప్రభువు ఆమెను స్వస్థత పరచునట్లు. ఈ వర్షాకాలంలో క్షేత్రస్థాయిలో పని ప్రారంభించే మన విశ్వాసుల కోసం, వారికి మంచి పంటలు రావాలని.

**25**
**ఆగస్ట్**
సోమవారం

## ఉమెర్గాం

### అసిర్ మోసెస్ & అమృత గోల్డా

అనేక కొత్త నిబంధనలు మరియు సువార్త కరపత్రాలను పంపిణీ చేయడంలో ప్రభువు దయతో సహాయం చేశాడు. నాలుగు గ్రామాలలో జరిగిన విబిఎస్ తరగతుల్లో ఇతర విశ్వాసాలకు చెందిన చాలామంది పిల్లలు పాల్గొని క్రీస్తు నీతిని మరియు బోధనలను నేర్చుకున్నారు. లలితా బెన్ ప్రార్థన ద్వారా థైరాయిడ్ గ్రంథి వాపు నుండి స్వస్థత పొందింది. 13 మంది క్రీస్తును అనుసరించునట్లు మరియు ఆయన కోసం తమ జీవితాలను గడపాలని నిర్ణయించుకున్నారు.

రాంటా హాస్టల్‌లో 6వ తరగతి చదువుతున్న ఎలేష్ వినోద్ మానసిక అనారోగ్యం నుండి విముక్తి పొందాలని. ప్రమాదంలో గాయపడిన దీపక్ భాయ్ కోసం. గౌతం-వందన దంపతులకు దేవుడు పిల్లలను అనుగ్రహించాలని. హాస్టల్‌లో చదువుతున్న విశ్వాసుల పిల్లలు ఆధ్యాత్మిక మరియు ప్రాపంచిక జ్ఞానంలో రాణించాలని. హాస్టల్‌లో కేర్‌టేకర్ మరియు వంట చేసేవారి కోసం.

# దాద్రా నగర్

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి

పక్షవాతం కారణంగా నడవలేని శైలేష్ ప్రార్థన ద్వారా నడవగలుగుతున్నాడు. నిరంతర ప్రార్థనల ద్వారా ఎలిషా క్షయ వ్యాధి నుండి కోలుకుంటోంది. చాలామంది చర్చి పెద్దలు వారికి నిర్వహించిన శిక్షణ ద్వారా ఆశీర్వదించబడ్డారు. పాము కాటు నుండి కల్పేష్, విశాల్, హర్జీ మరియు విజయ్ లకు దేవుడు ఇచ్చిన స్వస్థతను బట్టి.

భవానీ, మీరా మరియు కుల్గి పక్షవాతం నుండి కోలుకోవాలని. కాళ్ళ వాపు కారణంగా నడవలేని హన్స్‌డా కొరకు. విశాల్ మరియు కాక్డియా దంపతులకు పిల్లలు పుట్టాలని. మూత్రపిండాలు పనిచేయని కల్పేష్ కొరకు.

## ఖాన్వేల్

### అరుల్ అసీర్ &సుగుణ ఎల్

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి, తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించిన వారిని బట్టి. వాసోనా గ్రామంలో పాల్గొన్న 250 మంది యువకులు ప్రభువు కోసం అంకితభావంతో జీవించడానికి సిద్ధపడ్డారు. తన కార్యాలయంలో పామును ఎదుర్కొన్న వనితా బెన్‌కు రక్షణను బట్టి. తలవలి గ్రామానికి చెందిన గర్భవతియైన రవినా బెన్ ఉమ్మనీరు తక్కువగా ఉన్న పరిస్థితి నుండి ప్రార్థనల ద్వారా ఇప్పుడు మంచిగా ఉంది.

12 సంవత్సరాల కాలం తర్వాత మరియు ఉమ్మనీరు తక్కువగా ఉన్న పరిస్థితి నుండి రక్షించబడిన సరితా బెన్ సరక్షిత ప్రసవం కొరకు. గత 5 సంవత్సరాలుగా మానసిక రుగ్మతతో బాధపడుతున్న సికడ గ్రామానికి చెందిన శివ్‌భాయ్ స్వస్థత పొందాలని. గత 12 సంవత్సరాలుగా తన వివాహ జీవితంలో సంతానం లేకపోవడం వల్ల నిరాశతో బాధపడుతున్న మోగ్దాం గ్రామానికి చెందిన రసిలా బెన్ కొరకు. పర్జాయ్ గ్రామానికి చెందిన జామ్ని బెన్ నిరాశ నుండి స్వస్థత పొందాలని, ఉమర్వాని గ్రామానికి చెందిన నీలేష్ మూత్రపిండాల్లో రాళ్ల నుండి మరియు అతని కుమారుడు చర్మ వ్యాధి నుండి స్వస్థత కొరకు.

**26**
**ఆగస్ట్**
మంగళవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి సిందు కోరా ఎడ్విన్

# మహారాష్ట్ర

## సుర్గాణ

### మయిల్సామి టి & యేసుమణి

బబ్లాన్‌కు చెందిన తుకారాం చౌదరి ప్రార్థన సమావేశానికి హాజరై విశ్వాసంతో ప్రార్థించినప్పుడు శ్వాసకోశ సమస్య నుండి కోల కున్నందుకు. బోర్పాడా చర్చి దేవుని మహిమ కోసం ప్రతిష్ట చేయబడింది. జాయ్ విహార్ గ్రామంలోని మహిళా విశ్వాసుల ప్రయత్నాల ద్వారా ప్రారంభించబడిన ప్రార్థన కూడిక. రాణిరి పాడ గ్రామంలో సువార్తకు తెరువబడిన ద్వారాల ను బట్టి.

బిలుర్పడ , రోహిత్పడ మరియు కుమ్రిపడ గ్రామంలో ప్రార్థనా బృందాలను ప్రారంభించడానికి తీసుకున్న ప్రయత్నాలు విజయవంతం కావడానికి. రోహిత్విహిర్ గ్రామంలో పరిచర్యను వ్యతిరేకించే వారు పశ్చాత్తాపం కొరకు. కోక్రి మరియు కోటుల గ్రామాల నుండి వచ్చిన కొత్త విశ్వాసులు ప్రభువులో ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఈ వర్షాకాలంలో జరిగే సమావేశాలు మరియు శిక్షణలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగడానికి.

## చోప్డా

### వసావ రమేష్‌భాయ్ & సునీతాబెన్

ఒక సంవత్సరం నుండి మెడలో కణితితో బాధపడుతున్న దులాపెన్ ప్రార్థనకు వచ్చి హృదయపూర్వకంగా ప్రార్థించినప్పుడు స్వస్థత పొందింది. 8 ప్రదేశాలలో జరిగిన విబిఎస్‌లలో 265 మంది పిల్లలు పాల్గొని లేఖన పాఠాలు నేర్చుకున్నారు. వ్యతిరేకత కొద్దిగా తగ్గినందున చోప్డా గ్రామంలో ప్రార్థన సమావేశం మళ్ళీ ప్రారంభించబడింది. ఈ సంవత్సరం 15 మంది కొత్త పిల్లలు హాస్టల్‌లో చేర్చబడ్డారు.

ఈ సంవత్సరం హాస్టల్‌కు వచ్చిన కొత్త పిల్లలు చదువుపై దృష్టి పెడుతూ, ఇతర విద్యార్థులతో కలిసి మెలగాలని. హాస్టల్‌కు మంచి, అంకితభావం కలిగిన సంరక్షకులు ఉండాలని. హాస్టల్ వంటవాడి భార్య సురక్షితంగా హాస్టల్‌కు తిరిగి రావాలని.

## పాములు మీకు హాని కలిగించవు

రిములి ఫీల్డ్‌లో మన విశ్వాసి కార్తీక్ భార్య అడవి నుండి కట్టెలు సేకరించింది. ఆమె కొడుకు వంటగదిలో కట్టెలు పేర్చడంలో సహాయం చేశాడు, కట్టె లోపల ఒక పాము దాగి ఉందని అతనికి తెలియదు. తరువాత కార్తీక్ వంట కోసం కట్టెలు తీసుకురావడానికి వెళ్ళినప్పుడు అతను పామును కనుగొన్నాడు. ఎవరికీ హాని జరగనందుకు కృతజ్ఞతతో, ఆ కుటుంబం దేవుని దైవిక రక్షణ కోసం ఆయనను స్తుతించింది. హల్లెలూయా!

27
ఆగస్ట్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

***Happy Birthday***

శ్రీమతి షీలా విక్టర్

## పెయింట్

### అలెక్స్ ప్రభు & ప్రియా హెత్జీ

ప్రార్థనకు హాజరైన తర్వాత ఇద్దరు వ్యక్తులు పరిశుద్ధంగా జీవిస్తామని నిర్ణయం తీసుకున్నారు. అపవాది నుండి పెరిగిన ఇబ్బందుల కారణంగా రాత్రివ్రూట నిద్రపోలేని నింగురి ప్రార్థన సమావేశం నిర్వహించిన తర్వాత తన కష్టాల నుండి విముక్తి పొంది బాగా నిద్రపోతున్నాడు. మూత్రపిండాలు వాపు మరియు మూత్ర విసర్జన చేయలేక బాధపడుతున్న ప్రకాష్, ఇప్పుడు వాపు తగ్గింది మరియు ప్రార్థన తర్వాత సాధారణంగా మూత్ర విసర్జన చేస్తున్నాడు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న కల్పేష్ కోలుకుంటున్నాడు.

ప్రస్తుతం కోర్టులో విచారణలో ఉన్న దేవ్‌డోంగ్రా మరియు పోర్పడ గ్రామ చర్చిల కోసం మరియు ఆరాధనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వారిలో మార్పు కొరకు. విశ్వాసిగా మారినందున దాడి చేయబడిన శాంతారాం తన శరీరమంతా నొప్పితో బాధపడుతున్నందున త్వరగా కోలుకునేట్లు. అతనిపై దాడి చేసినవారు పశ్చాత్తాపపడి దేవుణ్ణి తెలుసుకోవాలని. గత 10 సంవత్సరాలుగా పిల్లల కోసం ప్రార్థిస్తున్న అల్కా-వికాష్‌ను దేవుడు ఆశీర్వదించాలని. అకస్మాత్తుగా వినికిడి శక్తి కోల్పోయిన 7వ తరగతి విద్యార్థిని సరికా తన వినికిడిని తిరిగి పొందాలని.

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

8 మంది తమ పాత పాపపు జీవితాలను త్యజించి పరిశుద్ధంగా జీవించడానికి సిద్ధపడ్డారు. పఘుబల్లా గ్రామంలో కొత్త ప్రార్థనా బృందాన్ని ప్రారంభించడానికి ప్రభువు కృపను అనుగ్రహించాడు. పుట్టబోయే బిడ్డ గర్భంలోనే మరణించిన తర్వాత, జలాబి బెన్ చాలా రోజులుగా తెలియకుండానే ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ప్రభువు ఆమెను రక్షించాడు మరియు విశ్వాసులు ప్రార్థించిన తర్వాత ఆ బిడ్డ దానంతట అదే బయటకు వచ్చింది. జీసస్ ఫిల్మ్ టెలివిజన్‌లో ప్రదర్శించారు మరియు 250 మందికి పైగా దీనిని వీక్షించారు.

సక్కు మరియు బుడక్‌విహార్ గ్రామాలకు చెందిన ముఖేష్ మరియు దీపక్ మానసిక అనారోగ్యం నుండి విముక్తి పొందాలని. కుట్టి మరియు జగన్‌బాయి శ్వాస సమస్యల నుండి కోలుకోవాలని. పికా మరియు రతన్‌బాయి కంటి చూపు పునరుద్ధరించబడాలని. దుష మరియు వాసి దీర్ఘకాలిక మైగ్రేన్ నుండి విముక్తి పొందాలని మరియు రాబోయే వర్షాకాలంలో పెద్దలు, బోధకులు మరియు స్థానిక సువార్తికుల శిక్షణ విజయవంతం కావాలని.

**28**
**ఆగస్ట్**
గురువారం

***పుట్టిన రోజు***

జె. ఎడ్వర్డ్ జెబసింగ్, శ్రీమతి వసావె సునీత వెచ్యా

## తలసరి

### గెడ్డం శ్రీనివాస్ రావు &రాజ్యలక్ష్మి

మహిళల కోసం జరిగిన ప్రత్యేక సమావేశానికి 125 మంది హాజరై దేవుని ఆశీర్వాదం పొందారు. పాము కాటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేరిన 8వ తరగతి చదువుతున్న అనిత అనే బాలిక ప్రార్థన ద్వారా రక్షించబడింది. నక్సోరి మరియు గోషాబాద్ గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాలు ప్రారంభించబడ్డాయి. చర్చి పెద్దలు మరియు స్థానిక కార్యకర్తలకు ఆధ్యాత్మిక అభివృద్ధి శిక్షణా శిబిరం విజయవంతంగా జరిగింది.

ప్రాంతీయ స్థాయిలో జరగబోయే మేళా కోసం. గ్రామ చర్చిలు సమర్థవంతంగా నిర్వహించబడాలని, బరాత్ మరియు టెక్కనే గ్రామాలలో ఆరాధన బృందాలు ప్రారంభించబడాలని. కుంట దిలీప్ మరియు కుకుడు దిలీప్ కుటుంబాలను దేవుడు పిల్లలతో ఆశీర్వదించాలని. రాబోయే వర్షాకాలం కోసం ప్రణాళిక చేయబడిన శిక్షణా శిబిరాలు మంచిగా జరగాలని మరియు దేవుడు మంచి వర్షాలను కురిపించునట్లు.

## ధడ్గావ్

### ఎబినేజర్ శామ్యూల్ &జోష్నా జయరాణి

ప్రార్థన సమావేశంలో పాల్గొన్న 8మంది క్రీస్తును అనుసరించి పరిశుద్ధంగా జీవించాలని నిర్ణయించుకున్నారు. తిరిస్మల్ ప్రాంతంలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడటానికి దేవుడు సహాయం చేశాడు. 15 ఏళ్ల డికుబాయి అనే బాలిక పొలంలో పనిచేస్తూ తెలియకుండానే నేలపై ఉన్న పామును ఎత్తుకున్నప్పుడు ఆ పాము ఆమెకు హాని చేయకుండా రక్షించబడింది. సునీత గర్భాశయ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడానికి ప్రభువు దయతో సహాయం చేశారు.

తిరిస్మాల్ , సెల్పారా, కటారా, ఉమ్డి మరియు బన్నారి గ్రామస్తులు క్రీస్తును విశ్వసించినప్పటికీ, సమాజ భయం కారణంగా ఆరాధనకు రావడానికి వెనుకాడుతున్నందున వారి భయాలు తొలగిపోవునట్లు. మాట్లాడలేకపోతున్న 45 ఏళ్ల కంజుబాయి స్వస్థత కొరకు. తీవ్రమైన విరేచనాల కారణంగా ఆసుపత్రిలో చేరిన కోసాడియాబెన్ స్వస్థత కొరకు.

**29**
**ఆగస్ట్**
శుక్రవారం

## మందన

### గొడిసెల ప్రవీణ్ &ఇదిగినాల మౌనిక

కరీనా అనే 12 ఏళ్ల బాలిక అవయవాలు నిష్క్రియంగా మారడంతో, ఆమెను అనేక మంది ఇంద్రజాలికుల వద్దకు తీసుకెళ్ళినా ప్రయోజనం లేకపోవడంతో విశ్వాసులు మరియు మిషనరీలు ప్రార్థించినప్పుడు ఆమె స్వస్థత పొందింది. కౌల్ బాహి శ్వాసకోశ సమస్య నుండి కోలుకున్నాడు. ధనసింగ్ చనిపోయిన బిడ్డ జన్మించిన తర్వాత అతను ప్రభువును అంగీకరించాడు మరియు ఇప్పుడు అతని కుటుంబం ఒక మగబిడ్డతో ఆశీర్వదించబడింది.

కలంబా చర్చి నిర్మాణం పూర్తి కావాలి. పూజ అనారోగ్యం నుండి స్వస్థత కోసం 7 లక్షలకు పైగా ఖర్చు చేసిన బాను భాయ్ కోసం. నోటి క్యాన్సర్ నుండి రూనాభాయ్ మరియు రక్తంతో మల విసర్జన చేసే రుషి స్వస్థత కొరకు. తల్లిని కోల్పోయిన సుక్లాల్‌ను దేవుడు ఓదార్చాలి.

## కర్ణాటక

## హలియాల్ / ఖానాపూర్

### తంగ్లాల్ జౌ & నెమ్జావా

తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకొని క్రీస్తు యేసును అంగీకరించిన జిన్నప్ప, టాంగియావా, స్వర్ణ, హనుమంతప్ప మరియు నాగేష్. 3 సంవత్సరాల వయసున్న సమంత అనుకోకుండా పొద్దుతిరుగుడు విత్తనాలను మ్రింగి ఊపిరాడక ఆసుపత్రి తీసుకువెళ్ళినప్పుడు వైద్య ప్రక్రియ ద్వారా ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. సురక్షితమైన ప్రసవం పొందిన ఎవాంజెలిన్. ఉద్యోగం కోసం లంచం చెల్లించకూడదనే నిబద్ధతలో పట్టుదలతో ఉండి అంగన్‌వాడీ కార్యకర్తగా ఉద్యోగం పొందిన సౌభాగ్య కృతజ్ఞతగా ఆమె తన మొదటి నెల జీతాన్ని ప్రభువు పనికి ఇచ్చింది. చట్టపరమైన కేసును విజయవంతంగా ఎదుర్కొన్న కొత్తగా పరిచయమైన ప్రశాంత్ . 10 మంది ఆరాధనకు హాజరయ్యే మద్నల్లిలోని కొత్త ఆరాధన కేంద్రం ఏర్పాటు చేయబడింది.

బలహీనమైన కండరాల వ్యవస్థతో బాధపడుతున్న 5 ఏళ్ల రూత్ స్వస్థత పొందడానికి మరియు ఆమె కుటుంబం మన ప్రభువైన యేసుక్రీస్తు జ్ఞానంలోకి రావడానికి. శోబా గత 4 నెలల పనికి జీతం పొందడానికి. స్థానిక అధికారం నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రం జారీ చేయబడిన తర్వాత నంద్‌గాడ్‌లో చర్చి నిర్మాణం కోసం. లక్ష్మి, ప్రేమ, మంజుల మరియు రీమాకు సంతానం కలగాలని. వారి భయాలన్నింటినీ అధిగమించడానికి వారి విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలును కలిగి ఉండటానికి సిద్ధంగా ఉన్నవారికి. మద్నల్లిలోని ఆరాధన కేంద్రం సంఖ్యలో పెరగడానికి మరియు వారు క్రీస్తు యేసుపై రక్షణాత్మక విశ్వాసం వైపు నడిపించబడటానికి.

**30**
**ఆగస్ట్**
శనివారం

## మలూర్

### కిషాంత లిమ్మా & ప్రమీలా సింగ్

అలంబాడి చర్చి యొక్క 23వ చర్చి వార్షికోత్సవం ప్రభువుకు కృతజ్ఞతతో జరుపుకున్నారు మరియు చాలా మంది పాల్గొన్నారు. ఒకరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. జీప్ టీమ్ పరిచర్య ఎటువంటి అడ్డంకులు లేకుండా జరిగింది మరి యు సువార్త ప్రకటించబడింది. మనం కలిసే వ్యక్తులు కొత్త నిబంధనలు మరియు బైబిళ్లను బాగా అంగీకరించడం కోసం. ప్రియా మంచి జీవిత భాగస్వామిని కనుగొనగలిగింది.

మొదటిసారి సువార్త విన్నవారు క్రీస్తుయేసునందు విశ్వాసానికి నడిపించబడాలని. సత్యాన్ని వెతుకుతున్నవారు తమ కుటుంబ సభ్యుల నుండి ఎటువంటి వ్యతిరేకత లేకుండా బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోగలుగునట్లు. అలంబాడి చర్చికి సంబంధించిన భూమి సమస్య పరిష్కారం కావాలని. మిషనరీ సోదరుడు నగేష్ తగిన జీవిత భాగస్వామిని కనుగొనునట్లు. మన విశ్వాసులు తాము చిక్కుకున్న అప్పు నుండి విముక్తి పొందాలని.

## షిగ్గావ్

### నరేంద్ర కుమార్ &కాజల్

330 మంది సువార్త ప్రకటించబడగా ఇద్దరు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. ఆసక్తి ఉన్నవారికి 48 కొత్త నిబంధనలు మరియు 8 బైబిళ్లు ఇవ్వబడ్డాయి. షిగాగోన్ ఫీల్డ్‌కు చెందిన మా విశ్వాసి ఆకాష్ ప్రస్తుతం మిషనరీ శిక్షణ పొందుతున్నందుకు. దేవుని దయతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రైస్తవ పద్ధతిలో జరిగిన మిషనరీ వివాహాంను బట్టి.

షిగ్గావ్ ఫీల్డ్‌లో జరిగిన హత్యకు, ఇక్కడ నివసించే ప్రజల హృదయాల్లో భయాన్ని కలిగించినందుకు. పక్షవాతంతో బాధపడుతున్న సురేష్ మరియు శరీరంలో కణితితో బాధపడుతున్న అర్పిత స్వస్థత కొరకు. మూర్ఛతో బాధపడుతున్న కొత్త విశ్వాసియైన యేసువంత్ దైవిక స్వస్థతను పొందుకునేటట్లు. ఎన్ఎస్ఎం ప్రాజెక్ట్ కింద ఉన్న పిల్లలకు, వారికి అందించబడిన అన్ని సౌకర్యాల నుండి ప్రయోజనం పొందుతూ, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. సమాధుల కొరకై తగిన భూమిని అధికారుల నుండి పొందగల్గునట్లు.

31
ఆగస్ట్
ఆదివారం

*పుట్టిన రోజు*

పి.జి. క్రిస్టోఫర్, జి. బాలాజి యేసుదాసన్, రంజన్ ఖసల

# ఆంధ్రప్రదేశ్

## పలమనేరు

### కుప్పుస్వామి & శైల

కొలమానసనపల్లిలో నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో చాలామంది పాల్గొని దేశం కోసం ప్రార్థించారు. 3 గురు వ్యక్తులు తమ పాత జీవితాన్ని త్యజించారు. వెంకటలక్ష్మకు గొంతు క్యాన్సర్‌కు చేసిన శస్త్రచికిత్స తర్వాత దేవుడు కోల ుకుని మాట్లాడేలా చేశాడు. ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు నిర్వహించే జూమ్ ప్రార్థనకు చాలామంది హాజరవుతున్నారు.

ప్రభుత్వ పరీక్ష రాసిన కాంచన, మాళవిక, సరస్వతి, లత మరియు శిరువాణి మంచి ఫలితాలు రావాలని. క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన రూత్ నారాయణమ్మ స్వస్థత కోసం. శారీరక అనారోగ్యం, కుటుంబ మరియు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వితంతువు దీపమ్మ కొరకు. భార్యను కోల్పోయిన మన కొత్త విశ్వాసి సుబ్రమణిని దేవుడు ఓదార్చునట్లు. తలపల్లి చర్చి కాంపౌండ్ వాల్ పునరుద్ధరణ పనులు త్వరలో ప్రారంభం కావాలని ప్రార్థించండి.

# తమిళనాడు

## మేచేరి

### ధర్మరాజ్ &మరియా సెల్వి

దురైసామి ఔట్రీచ్ పరిచర్యలో ఉత్సాహంగా సహాయం చేస్తున్నాడు. 2 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. గత నెలలో చేసిన పరిచర్యలో దేవుని కృప మరియు మిషనరీలను రక్షించింది.

నల్లగౌండనూర్‌కు చెందిన వెంకటేష్ తలకు కొన్ని రోజుల క్రితం శస్త్రచికిత్స జరిగినందుకు సంపూర్ణ స్వస్థత కొరకు. భర్తను కోల్పోయిన మహేశ్వరి ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి జీవిస్తున్నందున మంచి ఉద్యోగం కొరకు. డిప్రెషన్ నుండి శ్రీరంజని కోలుకోవాలని. పడిపోయి నడవలేని గణేషన్ కొరకు. తమరై సెల్వన్‌కు సరైన జీవిత భాగస్వామి కొరకు. సెల్వరాజ్, సెల్వనాయగం , తంబిదురై మరియు నల్లతంబిలకు మద్య వ్యసనం నుండి విముక్తి కలగాలని ప్రార్థించండి.

408
మిషనరీ
ఆల్బం



# సహో ఏ. రామకృష్ణ & అంజలి కుటుంబం

సహో. ఏ. రామకృష్ణ ఏలియా గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరులో 1982 ఏప్రిల్ 5వ తారీఖున శ్రీ వెంకటేశ్వరరావు- శ్రీమతి రంగమ్మ దంపతులకు జన్మించారు. వీరి తండ్రి గారి అకాలమరణంతో వీరి తల్లిగారు పునః వివాహం చేసుకోవడంతో, వీరు తమ తాతగారి ఇంట పెరగవలసి వచ్చింది. వీరి అమ్మమ్మ గారికి కలిగిన అస్వస్థత కారణంగా 1995 నాటి నుండి వీరు పాస్టర్ ఐ జయరాజు గారి ప్రార్థనలకు హాజరవుతూ ఉండేవారు. క్రైస్తవేతర కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగినప్పటికీ, వీరు యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించి 1996 జనవరి 24 తారీఖున బాప్తీస్మం తీసుకుని ఏలియా గా పేరు మార్చుకున్నారు. పాస్టర్ జయరాజు గారు వీరిని బైబిల్ జ్ఞానంలో పెంచి పెద్ద చేశారు. మాస్టర్స్ డిగ్రీ, బిఇడి పూర్తి చేసిన వీరు ఉపాధ్యాయ వృత్తి స్వీకరిద్దామనుకున్నారు, అయితే దేవుని నుండి పరిచర్యకైన పిలుపును పొందారు. రామకృష్ణ గారు ఎంతోమంది హతసాక్షుల గాథలను వింటూ పెరుగుతూ వచ్చారు, క్రీస్తు కొరకు అంతటి బాధని అనుభవిస్తూ వారు ఏవిధంగా చనిపోయారు అనే విస్మయం ఆయన మదిలో ఎన్నడూ నిలిచి ఉండేది. 2010 సంవత్సరంలో ఏలూరు నందు ఐఈఎం రాష్ట్ర మిషను సదస్సుకు రామకృష్ణ గారు వెళ్లడం జరిగింది. అక్కడ యెషయా 41: 9,10 వచనాల్లో "నేను నిన్ను ఎన్నుకున్నాను" అనే వచనం ద్వారా దేవుడు ఆయనతో మాట్లాడగా, ఆయన తన జీవితాన్ని దైవ పరిచర్యకై సమర్పించుకున్నారు. ప్రభువు నందు నిద్రించిన శ్రీమతి సమాధానమ్మగారు, శ్రీ కె ఇశ్రాయేలు గార్లు వీరికి ఎఫ్ఎంపిబిని పరిచయం చేసి ఆ పరిచర్యలోకి నడిపించారు. రామకృష్ణ గారు 2010 జూన్ 17వ తారీఖున ఎఫ్ఎంపిబిలో చేరి 2010 ఆగస్టు వరకు ఎఫ్ఎంపిబి ఆడిట్ కార్యాలయంలో పరిచర్య చేశారు. ఆ తరువాత 2010-11 ల మధ్య ఒక సంవత్సరం పాటు ఎన్ఐఎం నందు మిషనరీ శిక్షణ తీసుకున్నారు. శిక్షణానంతరం జార్ఖండ్ రాష్ట్ర, హన్స్‌దిహ మిషను ఫీల్డ్‌లో ఉండే ప్రజాసమూహం మధ్య పరిచర్యకై పంపబడ్డారు. ఆ తరువాత 2012 ఆగస్టు 2వ తారీఖున వీరు కుమారి అంజలి బంటుమిల్లి గారిని వివాహం చేసుకోవడం జరిగింది.

సహోదరి అంజలి బంటుమిల్లి గారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశ్చిమగోదావరి జిల్లా గుడిపాడు గ్రామంలో నివసించే శ్రీ రంగారావు- శ్రీమతి కమల అనే రోమన్ క్యాథలిక్ దంపతులకు 1985 మే 30 వ తారీఖున జన్మించారు. వీరికి ఒక సహోదరి, ఒక సహోదరుడు కూడా ఉన్నారు. నామకార్థ క్రైస్తవురాలైన అంజలి, ఎంసీఏ డిగ్రీని పూర్తిచేసుకుని హైదరాబాదులో ప్రాజెక్టు పని చేస్తూ ఉన్నప్పుడు, అక్కడ ఆమె ఒక ప్రొటెస్టెంట్ చర్చికి హాజరవుతూ ఉండేవారు. అక్కడ యోహాను 3:16 వచనం ద్వారా దేవుడు ఆమెను స్పృశించగా ఆమె తన జీవితాన్ని దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. హైదరాబాదులో ఆమె తన స్నేహితురాలి ఇంటి వద్ద ఎఫ్ఎంపిబి మాసపత్రికను చూసి దాని ద్వారా ఎఫ్ఎంపిబి పరిచర్య పట్ల ఆకర్షితురాలై, గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజా సమూహాల మధ్య పరిచర్య చేయాలనే దైవిక పిలుపు పొందారు.

2012లో జరిగిన వీరి వివాహానంతరం శ్రీమతి అంజలి గారు ఎఫ్ఎంపిబిలో చేరి ఒక సంవత్సర మిషనరీ శిక్షణ తీసుకున్నారు. ఆ సమయంలో రామకృష్ణ గారు ఎన్ఐఎం సిబ్బందిగా ఒక సంవత్సరం పరిచర్య చేశారు. దంపతులుగా వీరిని 2013 సంవత్సరంలో పశ్చిమ బెంగాల్‌లోని సంసి మిషను ఫీల్డ్‌లో పరిచర్యకై పంపడం జరిగింది. వీరు 6 నెలల పాటు అక్కడి ప్రజాసమూహం మధ్య పరిచర్య చేశారు. 2014 జనవరి నుండి 2020 వరకు, వీరు ఇటాహార్ మిషన్ ఫీల్డ్ పథనిర్దేశక మిషనరీలుగా పరిచర్య చేశారు. 2020 ఏప్రిల్ నుండి పపువాహత్ ఫీల్డ్‌లో పరిచర్య చేస్తూ ఉన్నారు. 2024 డిసెంబర్ 11వ తారీఖున ఎన్ఈఎల్‌సి దుంకా డయోసిస్ వారు రామకృష్ణ గారిని దైవ పరిచర్య నిమిత్తం ప్రతిష్ఠించడం జరిగింది.

దేవుడు, రామకృష్ణ-అంజలీలను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2013 ఆగస్టు 10వ తారీఖున జన్మించిన వీరి కుమారుడు జీవన్ ప్రిన్స్ ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నాడు. 2016 జనవరి 22వ తారీకున జన్మించిన వీరి కుమార్తె జీవన ఆరాధ్య ప్రస్తుతం 4వ తరగతి చదువుతోంది. ఈ బిడ్డలు ఇద్దరూ సంతోష విద్యాలయాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఎంతో విశ్వాస్యతతో దైవ పరిచర్య చేస్తున్న ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు.

**409**
**మిషనరీ ఆల్బం**




# సహో ముత్తు కుమార్ & నేత్రావతి కుటుంబం

ముత్తు కుమార్ తమిళనాడు రాష్ట్ర తిరునల్వేలి జిల్లా రాధాపురం తాలూకాలోని అళగనేరి గ్రామంలో లేటు శ్రీ మాసానం -శ్రీమతి ఇసక్కియమ్మాళ్ దంపతులకు 1985 మే 18 వ తారీఖున జన్మించారు. త్రాగుబోతువైన వీరి తండ్రి గారి కారణంగా, చిన్ననాటి నుండే వీరు తన జీవితంలో శాంతి సమాధానం కోల్పోయి, మానసిక ఇబ్బందులకు గురయ్యారు. అయితే తన తోటి విద్యార్థుల ప్రభావంతో ఆయన రక్షణ అనుభవాన్ని, క్రీస్తులో సంతోషాన్ని అనుభవించారు. 2003 సంవత్సరంలో స్థానిక సంఘంలో బాప్తిస్మం పొందిన ఆయన ఎంతో చురుగ్గా సువార్తీకరణ -చిన్నారుల మధ్య పరిచర్యను చేసేవారు. యువ్వనస్థుల కూడికల్లో పాల్గొనేటప్పుడు ఆయన నశించిపోతున్న ఆత్మల పట్ల భారాన్ని పొందారు. సహో ఆర్ స్టాన్లీ గారు రచించిన "మిషనరీ విజన్" అనే పుస్తకాన్ని చదువుతూ ఉన్నప్పుడు, ఉత్తర భారతదేశంలోని అనేక జిల్లాలు, తాలూకాలు, గ్రామాల్లో కనీసం ఒక్క చర్చి కూడా లేదనే విషయాన్ని ఆయన తెలుసుకున్నారు. ఈ దర్శనంతో ఆయన స్నేహితుల సువార్తిక ప్రార్థన బృందం (ఎఫ్ఎంబిబి) లో చేరారు. 2006 సెప్టెంబర్ 19వ తారీఖున తన మిషనరీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన, జమ్మూ కాశ్మీర్‌లోని నౌషేరా మిషన్ ఫీల్డ్‌లో తన పరిచర్యను ప్రారంభించారు.

సహోదరి నేత్రావతి గారు క్రిష్ణగిరి జిల్లా శూలగిరి తాలూకాలోని కళింగవరం గ్రామ వాస్తవ్యులైన శ్రీ నరసింహన్- శ్రీమతి పంకజ దంపతులకు 1987 జూన్ 10వ తారీఖున జన్మించారు. ఈమెకు ఒక చెల్లి కూడా ఉంది. రెండు సంవత్సరాల వయసు ఉన్నప్పుడే ఈమె తన తండ్రిని కోల్పోయింది, దాన్ని వారు కుటుంబ శాపంగా భావిస్తూ ఉండేవారు. ఈ కుటుంబ శాపం నుండి విడుదల కొరకు ఈ కుటుంబ సభ్యులు అనేక దేవాలయాలను సందర్శిస్తూ ఉండేవారు. అయినా వారికి ఎటువంటి శాంతి-సమాధానం దొరకలేదు. ఎఫ్ఎంపిబి మిషనరీ అడ్విన్ గారి పరిచర్యలో ఈ కుటుంబం యేసుక్రీస్తు గురించి, నిజమైన రక్షణ గురించి తెలుసుకొని 1995లో బాప్తీస్మాలు పొందారు. ఈ కుటుంబంతో పాటు అక్కడ ఉన్న అనేక కుటుంబాల కోసం ఎఫ్ఎంపిబి వారు వీరి గ్రామంలో ఒక చర్చిని నిర్మించి, ఆరాధనలను ప్రారంభించారు. ఈమె ఇదయాన్గుడిలోని ఎఫ్ఎంపిబి హాస్టల్లో ఉంటూ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. అక్కడ చదువుతూ ఉన్నప్పుడు ఎఫ్-ఎంపిబి వారి సువార్త రథం పరిచర్య ద్వారా ఉత్తర భారత దేశ మిషను పరిచర్య గురించిన భారాన్ని పొంది, 2007 సంవత్సరంలో ఎఫ్ఎంపిబిలో చేరారు. ఈమె మహారాష్ట్రలోని ఎట్టపల్లి చిల్డ్రన్ హాస్టల్లో తన పరిచర్యను ప్రారంభించారు.

దైవ ప్రణాళిక ప్రకారం, 2010 మే 24 వ తారీఖున ముత్తుకుమార్ - నేత్రావతి గార్లు వివాహబంధంలో జత చేయబడ్డారు. అప్పటి నుండి వీరు ఎంతో విశ్వాస్యతతో దైవ పరిచర్య చేస్తూ 2011-13 ల మధ్య ఉత్తరప్రదేశ్‌లోని పోఖ్‌రాయన్ ఫీల్డ్‌లోనూ, 2013-15ల మధ్య పశ్చిమ బెంగాల్‌లోని సుందర్బన్ ప్రాంతంలోనూ, 2017 నుండి ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర- అంబికాపూర్ బైయాతాన్ సీతాపూర్లోలో నివసిస్తున్న గోండు, ఓరవాన్, కోర్వా ప్రజా సమూహాల మధ్య పరిచర్య చేస్తున్నారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2011 మార్చి 17వ తారీఖున జన్మించిన ఎస్తేర్ ప్రిస్కిల్లా 10వ తరగతి చదువుతోంది. 2013 ఆగస్టు 6వ తారీఖున జన్మించిన అగాబస్ మేషక్ 8వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ సంతోష విద్యాలయాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ దంపతుల ఫలభరిత పరిచర్య కోసం, వీరి చిన్నారుల విద్యాభ్యాసం కోసం ఈ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు.




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***